ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH

# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

**శుక్రవారము, ఆగస్టు 28, 2009**

**13 వ శా. స. II స. వాల్యూం -- V నంబరు -- 1**

**శక సంవత్సరము – 1931, భాద్రపదం – 6**

**FRIDAY, THE 28th AUGUST, 2009**

13 L.A. II S. VOL-- V No. - 1

*6 - Bhadra, 1931 - S.E.*

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – **500 004.**

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి |
| ఉప సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | ః | శ్రీ ఎస్. రాజ సదారాం |
| ప్రత్యేక కార్యదర్శి | ః | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ డి.శివరావు |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ ఎ. రామిరెడ్డి |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయిలక్ష్మి<br>శ్రీ జి. వెంకట కృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీమతి టి. సుశీల |

------------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

( పదమూడవ శాసనసభ : )

(రెండవ సమావేశము : ఇరవై ఐదవరోజు)

శుక్రవారము, ఆగస్టు **28, 2009**

సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

# విషయ సూచిక


1. సభా కార్యక్రమము

   (వాయిదా తీర్మానముల గురించి)

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(అనుబంధము-1)

3. సభా సమక్షము నందు ఉంచబడిన పత్రములు

4. కమిటీల నివేదికలు సమర్పణ

5. స్వల్ప వ్యవధి ప్రశ్న

6. అర్జీల సమర్పణ

7. **2009-2010** సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్)- పై

   గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై (**17**వ రోజు ఓటింగ్)

| | | | | |
|---|---|---|---|---|
| అభ్యర్థన నెం. | XX | (20) | – | కార్మిక, ఉపాధి కల్పన |
| అభ్యర్థన నెం. | XXVI | (26) | – | మత సంబంధ ధర్మాదాయాల నిర్వహణ |
| అభ్యర్థన నెం. | XXIX | (29) | – | అడవులు,శాస్త్ర సాంకేతిక విజ్ఞానం పర్యావరణం |
| అభ్యర్థన నెం. | XXXVI | (36) | – | పరిశ్రమలు, వాణిజ్యం |
| అభ్యర్థన నెం. | X XXVII | (37) | – | పర్యాటన, కళలు, సంస్కృతి |
| అభ్యర్థన నెం. | XXXIX | (39) | – | ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కమ్యూనికేషన్లు |
| అభ్యర్థన నెం. | XL | (40) | – | ప్రభుత్వరంగ సంస్థలు |

(ప్రతిపాదించబడినవి)(అనుబంధము-**2**)

**7.**ప్రభుత్వ బిల్లు

   **2009,** ఆంధ్రప్రదేశ్ సొసైటీల రిజిస్ట్రేషన్ (సవరణ) బిల్లు

   (ప్రతిపాదించబడినది)

**8. 344** నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

   విషయం: కొవ్వూరు నియోజక వర్గ శాసన సభ్యునిపై కేసులను గురించి


----------

(తెలుగుదేశం పార్టీకి చెందిన శాసనసభ్యులు ప్లకార్డులను పట్టుకొని నిన్న అర్థాంతరంగా సభను వాయిదా వేయడం అన్యాయం అని నినాదాలు చేశారు.)

(అంతరాయం)

శ్రీ గాలి ముదుకృష్ణమనాయుడు(నగరి) : ★★ •అరుస్తున్నారు.(కాంగ్రేస్ పార్టీ సభ్యులను ఉద్ధేశించి) అరవండి. అరవండి.. (మైక్ లేకుండా మాట్లాడారు)

(అంతరాయం)

MR. SPEAKER :Please sit down.

(తెలుగుదేశం పార్టీకి చెందిన శాసనసభ్యులు తమ తమ స్థానాల్లో కూర్చొన్నారు.)

MR.SPEAKER : పది గంటలకు క్వశ్చన్ అవర్ పూర్తి చేసుకొన్నాక we will take it up.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం):అధ్యక్షా, మొన్న మనం శాసన సభ జరిగే విధానంపైన, శాసనసభలో జరుగుతున్న సంఘటనలపైన చర్చించుకొన్నాము. అందరం మాట్లాడాం. అక్బరుద్దీన్ ఓవైసీ గారు ఇక్కడ జరిగే సంఘటనలపై నేను తుపాకీ పట్టుకొని నక్సలైట్స్ దగ్గరకు వెళ్లిపోవాలనిపిస్తోందని అన్నారు.

మిస్టర్ స్పీకర్ : You should not take it as an example. Later, he felt sorry for the same and together we have discussed as to what has happened. Out of excitement he says something…ఆయన పేరు కోట్ చేస్తే ఎట్లా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :అధ్యక్షా, మిమ్మల్ని గురించి కాదు. నేను కూడా చెప్పాను. 'మిమ్మల్ని కూడా అనుక్షణం హుమిలియేట్ చేస్తున్నారని' చెప్పాను. 'బాబుతో ఆడుకొంటున్నాను' అని నిన్న ముఖ్యమంత్రి గారు అన్నారు. అంటే అసెంబ్లీ ఒక ఆటస్థలంగా, క్రీడ మాదిరిగా ముఖ్యమంత్రి గార్కి తెయారైపోయింది. మా జీవితాలతో ఆడుకొనే పరిస్థితికి వచ్చారు.

MR. SPEAKER: Please take your seats. After question Hour మీరు పేపర్స్‌లో ఏమి స్టేట్‌మెంట్స్ ఇచ్చుకొంటారో ప్రభుత్వము, అపోజిషన్ పార్టీ మీరు ఇచ్చుకోండి. బయట చేసుకోండి. We will go into the Question hour.

---

• Expunged as ordered by the Chair

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : ఇదే సభలో మొన్ననే ముఖ్యమంత్రి గారు చెప్పారు. మీరు కూడా విన్నారు. ఇది ఒక నెంబర్ గేమ్ అని అన్నారు. మీరు కూడా విన్నారు. 'ప్రజాస్వామ్యం ఒక నెంబర్ గేమ్' 'అసెంబ్లీ ఒక ఆటస్థలం, ఆయన మమ్మల్ని ఆడుకొంటాడు.

(అంతరాయం)

వినండి. వినండి. నిన్న డెప్యూటీ స్పీకర్ గారు అధ్యక్షస్థానంలో ఉన్నప్పుడు, ఆయన కనీసం ఏమాత్రం సభా మర్యాదలను పాటించకుండా, సభని అడ్జర్న్ చేసి వెళ్లిపోతారు. మీరు ప్రిసైడింగ్ ఆఫీసర్‌గా....

MR.SPEAKER: We will finish question Hour by 10 'o clock. ఒక అరగంట సమయం కావాలంటే మీరు తీసుకోండి. వీలైతే, ఉ.10.30 గంటల నుండి తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంధించిన అంశాన్ని చర్చకు తీసుకొందామని మనం డిసైడ్ చేశాము. We will try to finish the Question Hour at 10.00 AM.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, సభ ప్రారంభమైన వెంటనే, తమరు మామూలుగా అడ్జర్న్‌మెంట్ మోషన్స్ గురించి మెన్షన్ చేయడం, తరువాత బిజినెస్ తీసుకోవడం జరుగుతూ ఉంటుంది. కానీ, ప్రతిపక్షనాయకులైనంత మాత్రాన, వారికి ఎక్స్‌ట్రా ప్రివిలెజ్ ఉన్న మాదిరిగా, అడ్జర్న్‌మెంట్ మోషన్ కూడా లేకుండానే బయటేదో ముఖ్యమంత్రి గారు మాట్లాడారు, ఆటలు ఆడుకొంటున్నారు, అంటే, ఇక్కడేమి ఉంది. శాసనసభ అని అన్నారా? శాసనసభాపతిని హీనంగా కించపరుస్తూ మాట్లాడే పార్టీ మీది. మీరా మాట్లాడేది?

(అంతరాయం)

MR.SPEAKER : We will leave it here.

డా. నాగం జనార్ధనరెడ్డి (నాగర్ కర్నూలు): ఆయనకు ★★ పట్టిందా? (మైక్ లేకుండా మాట్లాడారు.)

శ్రీ డి. నరేంద్రకుమార్(పొన్నూరు) : ★★ పట్టి మాట్లాడుతున్నారు. (మైక్ లేకుండా మాట్లాడారు.)

(అంతరాయం)

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER: First, let me read out the notices given for various Adjournment Motions.

1) An adjournment Motion given notice of by Smt. Sobha Nagi Reddy Garu and others regarding “Need to arrest the increasing number of atrocities on Women in the State.”

2) An Adjournment Motion given notice of by Sri Etala Rajender Garu and others regarding “Measures to be taken to safeguard the interests of Toddy Tappers in the State.”
3) An Adjournment Motion given notice of by Sri G Kishan Reddy Garu regarding “Problems faced by the outsourcing and Contract Employees and implementation of PRC.”

All the above notices have been disallowed.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### మలక్‌పేట్, మున్సిపల్ కాలనీలో పార్కు భూమి కబ్జా

ప్రశ్న నెం.231(29)

**శ్రీ పి. శంకర్ రావు(సికింద్రాబాద్-కంటోన్మెంట్)** – గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన,పట్టణాభి వృద్ధి శాఖ మంత్రి గారు ఈ కింది సమాచారం తెలియజేస్తారా:

అ) హైదరాబాదు, మలక్‌పేట మునిసిపలు కాలనీలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వెనుక వున్న కోట్లాది రూపాయల విలువ గల ప్రధాన పార్కు స్థలాన్ని పరిరక్షించేందుకు 16-2-2008 తేదీన ప్రభుత్వం సభకు హామీ యిచ్చిన విషయం వాస్తవమేనా?

ఆ) సంబంధిత అధికారులు భూ ఆక్రమణదారులతో కుమ్మక్కై కోర్టులో పిటీషను దాఖలు చేయని విషయం వాస్తవమేనా?

ఇ) సదరు భూమి గ్రేటర్ మునిసిపల్ కార్పొరేషను (జిహెచ్‌ఎంసి)కి చెందదని మునిసిపలు అధికారులు ఆ తరువాత కోర్టులో డిక్లరేషను యిచ్చిన విషయం వాస్తవమేనా?

ఈ) మునిసిపలు అధికారులు యిచ్చిన డిక్లరేషను ఆధారంగా భూ ఆక్రమణదారులకు అనుకూలంగా గౌరవ కోర్టు తీర్పు ఇచ్చిన విషయం కూడా వాస్తవమేనా?

ఉ) అయితే,ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**మునిసిపలు పరిపాలన,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ( శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి):**

అ) అవునండీ.

సదరు ఆంటస్థలం చుట్టూ ప్రహరీగోడను గ్రేటర్ హైదరాబాదు మునిసిపలు కార్పొరేషను ఇదివరకే నిర్మించింది. మలక్‌పేట, మునిసిపలు కాలనీలో సామాజిక ప్రయోజనం కోసం 2 గదులను కూడా నిర్మించింది. ఇది గ్రేటర్ హైదరాబాదు మునిసిపలు కార్పొరేషను స్వాధీనంలో ఉన్నది.

ఆ) లేదండీ.

సంబంధిత అధికారులు భూ ఆక్రమణదారులెవరితోను కుమ్మక్కు అవలేదు. గ్రేటరు హైదరాబాదు మునిసిపలు కార్పొరేషను,16.ను, తేదీన ఐ.ఏ.నెం .4428/2007 లో ఓ.ఎ స్.నెం.394/2007లో కౌంటరు అఫడివిట్‌ను దాఖలు చేసింది. ఈ కేసును హైదరాబాదులోని గౌరవ 11 వఅడిషినల్ చీఫ్ జడ్జి, సిటి సివిల్ కోర్టుం విచారణ కోసం పోస్టుచేయడం అయింది.

ఇ) లేదండీ.

ఈ) లేదండీ

ఉ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పి.శంకర్ రావు : అధ్యక్షా,ఇది చాలా వచారించాల్సిన విషయం. వాస్తవాలను వక్రీకరించి ప్రతి దానికి లేదు, లేదు అని సమాధానం చెప్పడం విచారకర మైన విషయం.
ఉ.8.40

ఈ సమస్య విషయంలో అధికారులు డీటెయిల్డు ఇన్ఫర్మేషన్ మంత్రి గారికి యివ్వనట్టుంది. దాని యొక్క చరిత్రదాని గురించి మీ ద్వారా మంత్రి గారికి తెలియజేస్తున్నాను. 1956 సంవత్సరంలో మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్ నిజాం వద్ద సర్వే నెంబరు 38 లో 13 ఎకరాల భూమిని కొనుగోలు చేసి ఇళ్లు కట్టించి ఎలాట్ చేయడం జరిగింది. అక్కడే ప్రస్తుతం బన్సీలాల్ మునిసిపల్ కాలనీ ఏర్పడింది. ఇక్కడున్న 13 ఎకరాల భూమిలో సుమారు 2 వేల 500 గజాల విస్తీర్ణంలో గతంలో పాడుపడిన బావి వుండేది. దీనిని ఎమ్. సి.హెచ్. స్వాధీనం చేసుకుని దాదాపు లారీల మట్టిని పోసి భూమిని లెవెల్ చేసిన మాట వాస్తవమా కాదా? ఇందుకు సంబంధించిన ప్రభుత్వ రికార్డులో prescribed in the column 20 of the town records that the land belongs to the Hyderabad Municipality.. అని రాసి వున్నది వాస్తవమా కాదా? ఈ క్రమంలో కొందరు ప్రైవేటు వ్యక్తులు ఈ స్థలాన్ని నిజాము తమకు ఇనాముగా యివ్వడం జరిగిందని నకిలీ పత్రాలను సృష్టించి దానిని మరో ప్రైవేటు వ్యక్తికి విక్రయించిన మాట వాస్తమా కాదా? ఈ విషయానికి సంబంధించి నేను 23-3-2003 నాడు అసెంబ్లీలో షార్ట్ క్వశ్చన్ కూడా వేయడం జరి గింది. ప్రశ్న నెం . 7628 ఎ నోటీసు కూడా యివ్వడం జరిగింది. దానికి ప్రభుత్వం సదరు భూమి ఎంసిహెచ్‌కి సంబంధించిందని 5 ఏళ్ల క్రితం వ్రాత పూర్వక సమాధానం కూడా యివ్వడం జరిగింది. ఈ క్రమంలో ఆ ప్రైవేటు వ్యక్తులు కోర్టుకు కూడా వెళ్లడం జరిగింది. అయితే, అప్పుడు ఎంసి అధికారులు మాత్రం కోర్టులో కౌంటర్ ఫైలు దాఖలు చేయలేదు. పోయిన సంవత్సరం కౌంటరుదాఖలు చేయడం జరిగిందని మంత్రి గారు సమాధానం చెప్పారు.

నేను 23-3-2003 నాడు అసెంబ్లీలో షార్ట్ క్వశ్చన్ నెం . 7628 ఎ రెయిజ్ చేసిన దానికి అప్పటి మంత్రివర్యులు ఆ ల్యాండు మునిసిపల్ ల్యాండని చెప్పడం కూడా జరిగింది. Why the Government waited for the last 6 years. దానికి సమాధానం చెప్పవలసిన అవసరం వుంది. అండ్ వాటీజ్ ది ప్రెజెంట్ స్టేటస్? వీళ్లు ఎల్‌ఓసి యివ్వడం మూలంగా ఆ ల్యాండు గ్రాబర్సుకు అవకాశం కలిగింది. కోర్టుకు పోయి వారు స్టేటస్కో తీసుకు వచ్చుకోవడానికి స్టే అనే పదాలు కోర్టులో చాలా కామన్. ఈ విధంగా ప్రైవేటు వారికి లబ్ధి జరిగే విధంగా , హైదరాబాదులో ఎన్నో పార్కులు, వక్ఫ్ బోర్డు ల్యాండు, హౌసింగ్ బోర్డు ల్యాండు,ఎండోమెంట్ ల్యాండ్సు చాలా కబ్జా అవుతున్నాయి. తర్వాత జూబ్లీ హిల్సు సొసైటీలో కూడా పార్కు వద లివేసి మిగిలిన భూమిని అమ్మేసిన సంఘటనను మీకు గుర్తుకు తెస్తున్నాను.

గ్రేటర్ హైదరాబాదులో యిలాంటి సంఘటనలకు సంబంధించి ఎన్ని కేసులు ప్రభుత్వం దృష్టికి వచ్చాయి? ఎన్ని కేసులు కోర్టులో వేశారు? ఎన్ని కేసులు పరిష్కారం చేయబడ్డాయి? ఈ విషయాలను తెలియ జేయవలసిందిగా నేను ప్రత్యేకంగా మంత్రి గారిని అడుగుతున్నాను. తర్వాత ఈ విషయంలో చాదర్ ఘాట్ పోలీసు స్టేషన్‌లో మునిసిపల్ వారు కేసు పెట్టడం జరిగింది. ప్రహరీ గోడ, రెండు రూములు మునిసిపల్ ఖర్చుతో కట్టడం

జరిగింది. ఇవన్నీ జరిగినప్పటికీ ఎల్ఓసి యివ్వవలసిన అవసరం ఎందుకు వచ్చింది? ఈ విషయంలోప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి? మంత్రి గారు యిచ్చిన సమాధానం సంతృప్తి కరంగా లేదు.

అదేకాకుండా ,సుమారు 17 కోట్ల రూపాయలకు సంబంధించిన ఆస్తి యిది. దీని మీద ఎంక్వయిరీ చేయించాలి. ఈ విధంగా మీరు ఈఓపెన్ కేసును వదిలేస్తే, యికపై సిటీలో గవర్నమెంటు ల్యాండు ఒక్క గజం కూడా దొరకదు. కాబట్టి మంత్రి గారికి ఈ విషయంపై తప్పు సమాధానం పంపించిన అధికారులపై తక్షణం చట్టపరంగా చర్యలు తీసుకోవాలి. లేదంటే అయాం ప్రిపేర్డ్ ఫర్ ఎనీ కైండ్ ఆఫ్ .....

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విధంగా 1956 సంవత్సరంలో మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్ వాళ్లు 12 ఎకరాల 70 కుంటల స్థలాన్ని హిజ్ ఎక్సలెన్సీ హైనెస్ నిజాం దగ్గర నుంచీ కొనుగోలు చేయడం జరిగింది. ఆ కొనుగోలు చేసిన సందర్భంలో 2 వేల 126 చదరపు గజాల స్థలం ఒక బావి, ఆ బావికి వెళ్లే మార్గం మాత్రం ఆ డాక్యుమెంటులో పొందుపరచకుండా చేయడం జరిగింది. ఈ స్థలాన్ని కొనుగోలు చేసి హైర్ పర్చేజ్ స్కీంలో మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదు వారు ఇళ్లు కట్టి యివ్వడం జరిగింది. మొత్తం మీద ఒక కాలనీగా ఏర్పడినదానిలో మధ్యలో వున్న బావి, ఈ బావికి వెళ్లేటువంటి మార్గం రెండూ కూడా మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదు వారి అధీనంలోనే ఆ నాటి నుంచి వుందన్న విషయం వాస్తవం .

అయితే, 1987 లో నైజాం ఎస్టేటులో పని చేస్తున్న ఎంప్లాయీస్ ముగ్గురు సాగ్రికేటెడ్ డాక్యు మెంట్సును సృష్టించుకుని ఈ భూమి మాది దీనిని మాకు దఖలు పరచాలని క్లైమ్ చేయడం జరిగింది. ఆ విధంగా వారు ఎమ్సిహెచ్ కమీషనర్ దగ్గర ఒక ఫిర్యాదును యిచ్చారు. దానిపైన అక్కడ ఆ కాలనీలో నివశించే వారందరూ కూడా యిది ఆ వ్యక్తులకు సంబంధించింది కాదు, కాలనీ ప్రాపర్టీ అని , వారంతా ఎమ్సిహెచ్ కమీష నరుకు నివేదిక యివ్వడం జరిగింది. తర్వాత కమీషనర్ వారికి యిచ్చిన ఎస్సెస్మెంట్ నెంబర్సును కూడా.. ప్రొసీడింగ్స్ వైడ్ లెటర్ నెం 1270/4031/టిపి/59/88 లో క్యాన్సిల్ చేయడం కూడా జరిగింది. ఈ విధంగా క్యాన్సిల్ చేసిన తర్వాత వారు ముగ్గురూ 1996 లో హైకోర్టును ఆశ్రయించారు. అయితే, హైకోర్టు టౌన్ సర్వే రికార్డ్సు అన్నీ కూడా రికార్డు మాడిఫై చేయడం సరైందికాదు, జిల్లా కలెక్టరు చూడవలసిందేనని , హైదరాబాదు జిల్లా కలెక్టరుకు ఈ కేసును యివ్వడం జరిగింది.

తర్వాత హైదరాబాదు కలెక్టరు గారు కూడా ఈ కేసును విచారించిన తర్వాత గౌరవ సభ్యులు చెప్పిన ఈ టౌన్ సర్వే రికార్డ్సు కాలం నెంబర్ 20 లో 1956 నుంచీ కూడా ఇది హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ స్వాధీనంలోనే వున్న భూమి అని,ఈ రోజు దీనిని మార్చవలసిన అవసరం లేదని , అవతలి వారు పెట్టుకున్న అప్లికేషను కరెక్టు కాదని రిజెక్టు చేయడం జరిగింది. ఆ నాటి నుంచి ఈ నాటి వరకూ కూడా యిది మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదు వారి అధీనంలోనే వుంది. ఇప్పుడు గ్రేటర్ మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరా బాదులో వుంది. దీనికి సంబంధించి కాంపౌండ్ వాల్ కట్టడం, దానికి మెష్, ఫెన్సింగ్ వేయడం, గేటు పెట్టడం , అందులో ఒక కమ్యూనిటీ హాలు నిర్మాణం చేయడం , చిన్న పిల్లల యొక్క ప్లే మెటీరియల్సును కూడా యిచ్చి దానిని ప్లే గ్రౌండు కింద వాడడం జరుగుతున్నది. నా దగ్గర సంబంధించిన ఫొటోలు వున్నాయి. ఈవాళ ఉద యమే మా అధికారులు దానిని విజిట్ చేసిన సర్టిఫికేట్ వుంది. కావాలంటే తమ ద్వారా గౌరవ సభ్యులకు పంపించడానికి ఎలాంటి అభ్యంతరం లేదు.

డా. పి. శంకర్ రావు : సార్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ సర్కిల్ నెంబర్ 1 మునిసిపల్ కార్పొరేషన్ హైదరాబాదు వారు 16.04.2003 లో చాదర్ ఘాట్ పోలీసు స్టేషనులో కంప్లెంటు యివ్వడం జరిగింది. మరి ప్రభుత్వం ఎందుకు వెయిట్ చేశారు? దీని మీద ఎందుకు చర్యలు తీసుకోలేదు? 6ఏళ్లు గడచిన తర్వాత యిప్పుడు ఎందుకు తీసుకుంటున్నారు? తర్వాత ఈ ఎన్ఓసీ ఎవరు యిచ్చారు? ఎన్ఓసీ ఆధారంగా కోర్టు వారు జివి ఎస్టేట్ వారికి ఇన్‌జన్‌క్షన్ ఆర్డరు యిచ్చారు అధ్యక్షా. కాబట్టి ఈ విషయలో థరోగా ఎంక్వయిరీ చేయించాలి. వారి మీద తగు చర్యలు తీసుకోకపోతే రాబోయే కాలంలో అందరూ యిదే పని చేస్తారు. సిటీలో ఒక్క పార్కు కూడా మిగలదు. అదే విధంగా గవర్నమెంటు ల్యాండును కూడా ప్రొటెక్టు చేయడం కష్టమవుతుంది.

ఉ. 8.50

జూబ్లీహిల్స్ సొసైటీలో కూడా సొసైటివారు 40% ల్యాండ్‌ను ఓపెన్‌గా వదిలేశారు. దీని విషయంలో కూడా ............

మిస్టర్ స్పీకర్: ఇది స్పెసిఫిక్ క్వశ్చన్.

డా. పి. శంకరరావు: ఆరేళ్లు ఏమి చేశారు? 2003లో కంప్లైంట్ ఇచ్చినప్పుడు ఏమి చర్యలు తీసుకున్నారు? ఆరేళ్లపాటు ఎందుకు వెయిట్ చేయవలసి వచ్చింది? 2008లో కోర్టుకు ఎందుకు వెళ్లవలసి వచ్చింది? ఎన్.ఓ.సి. ఎవరు ఇచ్చారు? ఇది రూ.17 కోట్లు విలువచేసే ప్రాపర్టీ. కరప్షన్‌ను రూటౌట్ చేయాలని ముఖ్యమంత్రిగారు, ప్రధానమంత్రిగారు ఈ మధ్యనే పిలుపునిచ్చారు. ఈవిధంగా పెద్దయెత్తున హైదరాబాద్‌లో జరిగినదానికి, అధికారులు వత్తాసు పలికిన దానిని ఆధారంగా తీసుకుని కోర్టు ఇంటెరిమ్ ఇన్‌జంక్షన్ ఆర్డర్ ఇచ్చింది. అప్పుడు ఉన్న కమిషనర్ సుజాతారావుగారు ఇది గవర్నమెంట్ ల్యాండ్, దీనిని ప్రొటెక్ట్ చేయాలని ఇచ్చిన ఆర్డర్ కూడా ఉన్నది. దాని విషయంలో thorough enquiry చేయించాలి, సంబంధిత అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలి.

SRI AHMED BIN ABDULLAH BALALA(Malakpet): The land in question belong to my Constituency. I would like the Hon'ble Minister to personally look into the matter. Now-a-days, the value of the land has come down. The entire city has been grabbed by mosquitoes.

جناب احمد بن عبداللہ بلعلہ: اسپیکر صاحب! آج شہر حیدرآباد میں اتنے زیادہ مچھر ہو گئے ہیں کہ جس کی کوئی حد نہیں ہے۔ میں منسٹر صاحب سے گذارش کروں گا کہ وہ اس سلسلہ میں غور کریں اور متعلقہ عہدہ داروں کو اس کی دوا ڈالنے کے لئے احکام جاری کریں۔ شکریہ۔

I request the Hon'ble Minister to look into this, instead of taking action against land-grabbers.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పినదాంట్లో నేను వారిని తప్పు పట్టటంలేదు. ఈవిధంగా కేసు హైకోర్టుకు వెళ్లటం జరిగింది, హైకోర్ట్‌వారు జిల్లా కలెక్టర్‌కు రిమైండ్ చేయటం జరిగింది, జిల్లా కలెక్టర్ దీనిపైన ఆదేశాలు ఇచ్చి ఈ ప్రాపర్టీ ఎమ్.సి.హెచ్. ప్రాపర్టీ అని డిసైడ్ చేయటం జరిగిందని చెప్పాను. ఇది జరుగుతున్నప్పుడే కాకుండా 1956 నుండి ఈ ప్రాపర్టీ ఎమ్.సి.హెచ్. పరిథిలోనే ఉన్నది. దీనిని అన్ని విధాల ప్రొటెక్ట్ చేయటం జరిగింది. ఇప్పుడు కూడా దీనిని ప్లేగ్రౌండ్‌క్రింద ఉదయనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ మునిసిపల్ కాలనీవారు మలక్‌పేటలో దీనిని వాడుకుంటున్నారు. కాంపౌండ్ వాల్ కూడా కట్టారు. అన్యాక్రాంతం కాలేదు, కావటానికి వీలులేదు. కోర్టుకు ఎందుకు వెళ్లారు, ఇప్పుడు ఎందుకు వెళ్లవలసి వచ్చిందని అంటున్నారు. కోర్టుకు ప్రభుత్వం వెళ్లలేదు. కోర్టుకు ప్రైవేటు వ్యక్తులు వెళ్లారు. ఇది మా ప్రాపర్టీ, మాకు ఇవ్వండని ప్రైవేటు వ్యక్తులు కోర్టులో కేసు వేశారు. దానిపై జి.హెచ్.ఎమ్.సి. వారు కౌంటర్ అఫిడవిట్ దాఖలుచేయవలసి వచ్చింది, దాఖలుచేశాము. హైకోర్ట్‌లో అది ప్రభుత్వపక్షమైనది. ఇప్పుడు సిటి సివిల్ కోర్టుకు వెళ్లారు. ప్రైవేటు వ్యక్తులు కోర్టుకు వెళ్లటాన్ని నేనెక్కడ ఆపగలను? ప్రభుత్వ పరంగా ఈ ప్రాపర్టీని రక్షించటానికి ఏవిధమైన చర్యలు తీసుకోవాలో ఆవిధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నాము. జూబ్లీహిల్స్ కోఆపరేటివ్ సొసైటీలో జరిగిన దానినిగురించి చెప్పారు. జూబ్లీహిల్స్ కోఆపరేటివ్ సొసైటీకి సంబంధించి రిజర్వ్‌డ్ స్థలాలైన ప్లేగ్రౌండ్స్, పార్క్‌లలో అన్యాక్రాం తం జరగలేదనే సమాచారం నాకు ఉన్నది. ఒకవేళ గౌరవసభ్యులవద్ద మరేదైనా సమాచారం ఉన్నట్లయితే నాకు పంపిస్తే తప్పకుండా thorough enquiry చేయించి అక్రమాలు జరగకుండా చర్యలు తీసుకోవటానికి ప్రభుత్వానికి ఎటువంటి ఇబ్బంది లేదు.

శ్రీ డి. సుధీర్‌రెడ్డి(లాల్‌బహదూర్ నగర్): మునిసిపల్ కాలని పార్క్ గతంలో పాత మలక్‌పేట నియోజకవర్గ పరిథిలో ఉండేది. ఇప్పుడు నేను రిప్రజెంట్ చేస్తున్న ప్రక్క కాన్‌స్టిట్యుయెన్సీ అది. గతంలో నేను అక్బర్‌బాగ్ డివిజన్‌నుండి రెండుసార్లు కార్పొరేటర్‌గా పనిచేశాను. మంత్రివర్యులు చెప్పినట్లు ఈ పార్క్ మునిసిపల్ స్వాధీనంలో ఉన్నది. 1978 నుండి 1990 వరకు అనేకమంది ఈ పార్క్‌ను, ప్లేగ్రౌండ్ ప్రక్కనే ఉన్న కమ్యూనిటి హాల్‌ను కబ్జాచేద్దామనే ప్రయత్నం చేస్తే కాంగ్రెస్‌వాదులందరం ఆనాడు వారిని ఎదిరించి మునిసిపల్ కార్పొరేషన్ ఇంప్లీడ్ కావాలని అనేక రిప్రజెంటేషన్స్ ఇవ్వటం జరిగింది. దానివలనే ఈ రోజు కమ్యూనిటి హాల్ సేఫ్‌గార్డ్ అయినది. కమ్యూనిటి హాల్‌కు వెళ్లే దారిలో కొంతమంది టెంపుల్ కట్టటం జరిగింది. ఈ రోజు స్పష్టంగా అది ప్రజలందరికీ ఉపయోగపడుతోంది. అందరూ దానిని వాడుకుంటున్నారు. అది ఎటువంటి పరిస్థితుల్లో కబ్జా కూడా కాలేదు, ఓపెన్ స్పేస్ ఉన్నది. రెండవ విషయం ఏమంటే ప్రైవేటు ఆటస్థలాల విషయంలో ప్రైవేటు వ్యక్తులు కబ్జాకు పాల్పడుతున్నట్లయితే మున్సిపల్ కార్పొరేషన్

ఇంప్లీడ్ అయిన సందర్భాలు చాలా తక్కువగా ఉంటున్నాయి. వాటిపైన నిర్లక్ష్యం వహిస్తున్నారు. మంత్రివర్యులద్వారా మునిసిపల్ అధికారులకు నేను సజెస్ట్ చేసేదేమంటే మునిసిపల్ స్థలాలు ఎక్కడైనా కబ్జాకు గురైతే వెంటనే ఇంప్లీడ్ కావాలని కోరుకుంటున్నాను.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి: అధ్యక్షా, జి.హెచ్.ఎమ్.సి. పరిధిలో ఉన్నటువంటి పార్కులు, ఆట స్థలాలను రక్షించటమనేది ప్రధానమైన బాధ్యతగా చేపట్టాము.

డా. ఎన్. జయప్రకాష్ నారాయణ్ (కూకట్‌పల్లి): అధ్యక్షా, ఇది చాలా తీవ్రమైన విషయం. ఎందుచేతనంటే ఇది కేవలం ఒక్క ఊరిలో భూ సంస్కరణలలో జరిగిన అక్రమాలకు సంబంధించిన విషయం మాత్రమే కాదు. ప్రభుత్వం 96 పైగా ఎస్.ఇ.జడ్.లను ఏర్పాటుచేయాలని సంకల్పించినది. సంపాదన సృష్టి కావాలంటే కొన్నిచోట్ల తప్పనిసరైతే వ్యవసాయ భూమిని కూడా పరిశ్రమలకు వినియోగించాలి. ఒకచోట రూ.20 కోట్లకు పైచిలుకు భూమిని ఎక్వైర్ చేసినప్పుడు దాదాపు నూటికి తొంభై కోట్లు దోచుకున్నట్లుగా స్పష్టమైన ఆధారాలు లభిస్తున్నాయి. అర్హత ఉన్నవారికి డబ్బులు చెందకపోయినట్లయితే ప్రభుత్వ యంత్రాంగం మీద పూర్తిగా విశ్వాసం కోల్పోయి రాష్ట్రంలో ఇకముందు పరిశ్రమలకు భూమి సేకరించలేరు. జిందాల్ సౌత్ వెస్ట్ (జి.ఎస్.డబ్ల్యు) అనే కంపెని ఎస్.కోట మండలంలో 28-06లో జారీచేయబడిన 1908 జి.ఓ. ప్రకారం 866 ఎకరాల డి.పట్టా భూమిని, 181 ఎకరాఉ 98 సెకంట్ల గవర్నమెంట్ ల్యాండ్, ఎన్‌క్రోచ్‌డ్ ల్యాండ్‌ను వారికి దఖలుపరస్తూ ఆదేశాలు ఇచ్చారు. 320 మంది పట్టాలు ఇచ్చినట్లుగా చెప్పారు. పట్టాలు ఇచ్చినప్పుడు పబ్లిక్ ఎంక్వైరీచేసి పట్టాలు ఉన్నవారందరికీ డబ్బులు అందే ఏర్పాట్లు చేయాలి. కాని తీవ్రమైన ఫిర్యాదులు రావటంతో, ఎన్నిసార్లు అధికారులకు చెప్పినప్పటికీ స్పందించకపోవటంతో లోక్‌సత్తా రిటైర్డ్ అధికారులతో, రెవెన్యూలో అనుభవం ఉన్న అధికారులతో అమ్మపాలెం, ముకుందాపురం, అడ్డతీగ, చిలకలగడ్డ గ్రామాలలోను జీడిపల్లి, చినకండేపల్లి, కృష్ణంపాలెం, ఎమ్.డి.వార, మూషిజపల్లి గ్రామాలలో పబ్లిక్ హియరింగ్ జరపటం జరిగింది. ప్రభుత్వ యంత్రాంగంనుండి సమాచారం కూడా ఇవ్వలేదు. ఆర్.టి.ఐ. ప్రకారం అడిగినప్పటికి కూడా చాలా అసమగ్రంగా సమాచారం ఇచ్చారు. మా విచారణలో ఏమి తేలిందంటే, మనకు ఉన్న కొంత సమాచారం మేరకు 12 నిర్దిష్టమైన కేసులలో 35 లక్షల 10 వేల రూపాయల డబ్బంతా తినేసినట్లుగా, అర్హులకు అందనట్లుగా స్పష్టంగా తేలింది. దాని తరువాత ఆర్.డి.ఓ. తన రిపోర్ట్‌లో ఖరారుచేశారు. ఇటీవల 01-07-09 నాడు వారు ఖరారుచేశారు. కనీసం 10 మంది జెన్యూన్ పట్టాదారులకు ఒక్క రూపాయి కూడా అందలేదని ఆయా గ్రామాల్లో జరిపిన పబ్లిక్ విచారణలో తేలింది.

**ఉ. 9.00**

లెక్కల ప్రకారం డబ్బిచ్చేశామని చెబుతున్నారు. చాలామందికి కాంపెన్సేషన్ ఇచ్చినప్పటికీ అందులో పట్టాదారులకు ఇవ్వకుండా మధ్యవర్తులకు, రాజకీయ పలుకుబడి కలిగిన వాళ్లకివ్వటంతో వాళ్లంతా ఆ డబ్బు తినేశారు. ల్యాండ్ అక్విజిషన్‌కు సంబంధించిన కేసుల్లో డబ్బులివ్వాలంటే చాలా నిబంధనలుంటాయి. పరిశీలించాల్సిన, నమోదు చేయాల్సిన రిజిష్టర్లు, ఫారాలు చాలా ఉంటాయి. అలాంటి వాటిలో అసైన్‌మెంట్ కండీషన్స్ రిజిష్టర్ ఒకటి వుంటుంది. "ఏ" రిజిష్టర్ ఒకటి ఉంటుంది. ఆర్ఓఆర్ రిజిష్టర్, అడంగల్, వి.ఎ.3, డి-మెమో లాంటి రిజిష్టర్లుంటాయి. వాటిల్లో అన్ని వివరాలు నమోదు చేయాల్సివుంటుంది. ఎన్‌క్రోచ్‌మెంట్ రిజిష్టర్లలో వి.ఎ.ఒ, ఎమ్ఆర్ఒల సంతకాలుండాలి. అలాంటివేవీ లేనట్టు మా పరిశీలనలో తేలింది. అలాగే 59 మందికి పట్టాలున్నా కూడా లేనట్లుగా తేలింది. ఐదుగురు ఎస్సీలకు 2002లో పట్టాలిచ్చినప్పట్నుంచి 2007లో జిందాల్ కంపెనీకి భూములిచ్చేదాకా, మధ్యలో ఈ భూములను వేరే వాళ్లు ఆక్రమించుకున్నప్పటికీ, మళ్లీ రెవిన్యూ అధికారులు వాళ్లకిప్పించినా వాళ్లకు కాంపెన్సేషన్ ఇవ్వలేదు. ఎక్కడ చూసినా ఈ ల్యాండ్ రికార్డ్స్ యొక్క నిర్వహణ చాలా దారుణంగా ఉంది. నా దగ్గర చాలా వివరాలున్నాయి చెప్పడానికి. కాని సమయం మించిపోతుంది కాబట్టి చెప్పలేకపోతున్నాను. కాని ఒక్క కేసు గురించి మీ దృష్టికితేసుకొస్తాను. కోన సీతమ్మ అనే ఆవిడకు నాలుగెకరాల రెండు సెంట్లు పట్టా భూమి ఉంటే ఆవిడకు కేవలం రెండెకరాల ఒక సెంటుకు మాత్రమే పరిహారం ఇచ్చి ఒంటి పోరమ్మ అనే రాజకీయ పలుకుబడి ఉన్నావిడకు ఇచ్చేస్తే ఆవిడ జాయింట్ కలెక్టర్‌కు అప్పీల్ చేసుకున్న మీదట జాయింట్ కలెక్టర్ గారు ఫీల్డ్ ఇన్‌స్పెక్షన్ చేసి ఇది అన్యాయమని, కోన సీతమ్మకే పరిహార మొత్తాన్ని ఇచ్చేయాలని అక్రమంగా చెల్లింపులు తీసుకున్నావిడ నుంచి ఆర్ ఆర్ యాక్ట్ క్రింద వెంటనే రికవరి చేయాలని ఆదేశించారు. ఆ ఉత్తర్వుకు వ్యతిరేకంగా ఒంటి పోరమ్మ హైకోర్టుకు వెళ్లటం జరిగింది. హైకోర్టు వారు రెవిన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీని ఈ విషయాన్ని పరిశీలించి తగు నిర్ణయం తీసుకోవాలని ఆదేశించటం జరిగింది. ఈ కోన సీతమ్మ అనే అవిడ తనకు జరిగిన అన్యాయానికి గుండె పగిలి జూన్ నెలలో చనిపోయింది. అందువల్ల ఇప్పుడు నేను మంత్రి గారిని కోరేదేమంటే దయచేసి ప్రతి గ్రామంలో కేసువారీగా మీరు ఎంక్వయిరీ చేయించి ఎవరెవరికి ఎంతెంత డబ్బు చెల్లించారన్న విషయాలను బయట పెట్టించాలి. పబ్లిక్ ఆడిట్, సోషల్ ఆడిట్ జరిపించి అర్హులైన ప్రతి ఒక్కరికీ చెల్లింపులు జరిపించేలా చర్యలు తీసుకోవాలి. ఈ విషయంలో అవినీతికి, అక్రమాలకు పాల్పడిన వారందరినీ కఠినంగా శిక్షించాలి. కేవలం సస్పెండ్ చేయటమన్నది కాకుండా వాళ్లను సర్వీస్‌నుండి తొలగించడం లాంటి కఠిన శిక్షను విధించి, వారి నుండి డబ్బు రికవరీ చేయాలన్న కఠిన నిర్ణయం తీసుకుంటే భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కావు. ఇంకా ఇలాంటి సందర్భాలలో తీసుకోవలసిన చర్యలు చాలా వున్నాయి. ఆర్ ఆర్ కార్డులివ్వాలి, ఉద్యోగాలివ్వాలి........

మిస్టర్ స్పీకర్: ప్యాకేజ్ అంతా ఇంప్లిమెంట్ చేయాలంటారు........

డా.ఎన్.జయప్రకాష్ నారాయణ్: ఇంకొక 80 ఎకరాలను కావాలని జిందాల్ కంపెనీ వాళ్లు అడుగుతున్నారు. ఇప్పటికే ఈ భూముల వ్యవహారంలో రు. 20 కోట్ల మేరకు అవినీతి జరిగింది. అలాంటి అవినీతి, అక్రమాలను అరికట్టకపోతే రాష్ట్రంలో ఎక్కడ కూడా ఏ రైతూ ఇలాంటి వాటికి తమ భూములను పొరపాటున కూడా ఇవ్వటానికి ముందుకు రారు. కాబట్టి నేను మంత్రి గారిని కోరేదేమంటే ఇప్పటికే జరిగిన వాటికి సంబంధించి బాధ్యులైన వారి మీద చర్య తీసుకోండి.

శ్రీమతి కె.లలిత కుమారి(శృంగవరపుకోట): అధ్యక్షా, నా నియోజకవర్గమైన శృంగవరపుకోటలో జిందాల్ కంపెనీ తమ పరిశ్రమ కోసం 2007లో భూసేకరణ ప్రక్రియ ప్రారంభించడం జరిగింది. భూసేకరణ విషయంలో అక్రమాలు జరిగిన విషయం వాస్తవం. ముఖ్యంగా అక్కడున్న పేద రైతులందరికీ వ్యవసాయమే

జీవనాధారం. గౌరవ సభ్యులు జయప్రకాష్‌నారాయణ్ గారు చెప్పినట్లు వారికి ప్రభుత్వం వారు రైతుల నుండి మొత్తం 869.70 ఎకరాలు సేకరించి జీవో నెంబర్ 892 ద్వారా ఇవ్వటం జరిగింది. అందులో ఎక్స్ సర్వీస్‌మెన్‌కు సంబంధించి 32.74 ఎకరాలు, 834.66 ఎకరాలు మిగతా రైతుల నుండి సేకరించి ఇవ్వటం జరిగింది. అందులో 365 మంది రైతులకు పరిహారం చెల్లించటం జరిగింది. ఇంకా 56 మంది రైతులకు చెల్లించాల్సి వుంది. 365 మంది రైతులకు ఎకరానికి మూడు లక్షల రూపాయల చొప్పున పరిహారం చెల్లించింది. ఆ మొత్తం వారి జీవనాధారానికి ఏమాత్రం సరిపోదు కాబట్టి ఆ మొత్తాన్ని పెంచవలసిందిగా కోరుతున్నాను. గౌరవసభ్యులు జయప్రకాష్ నారాయణగారు చెప్పినట్లు కోన సీతమ్మ అనే ఆమె నుంచి నాలుగెకరాల పన్నెండు సెంట్ల భూమి తీసుకొంటే ఆమెకు పరిహారంగా తక్కువ మొత్తాన్ని చెల్లించడం వల్ల ఆమె ఎమ్మార్వో ఆఫీసు ముందు తొంభై రోజులపాటు ధర్నా చేసింది. ఆ విషయం కోర్టులో ఉన్నందున ఆమెకు న్యాయం జరగడంలో ఆలస్యమడంతో ఆమె న్యాయ పోరాటం చేస్తూనే రెండు నెలల క్రితం చనిపోయింది.

శ్రీ పి. అశోక్ గజపతిరాజు (విజయనగరం)ః అధ్యక్షా, తాటిపూడి రిజర్వాయర్ కింద నిర్వాసితులైన రైతులందరికీ డీ-ఫారం పట్టా మరియు ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం జరిగింది. ఇప్పుడు జిందాల్ కంపెనీకి సంబంధించిన నిర్వాసితులకు ఆ కంపెనీ వారు ప్రభుత్వానికి ఎంత మొత్తం చెల్లించారో, ఆ మొత్తాన్ని దురదృష్టవంతులైన నిర్వాసిత రైతులకు చెల్లించలేదు. ఇది కరెక్ట్ కాదు. కాబట్టి వారికి సరైన నష్టపరిహారం ఇప్పించే చర్యలు చేపట్టాలి.

(తెదేపా సభ్యులు శ్రీ ఎ.రేవంత్‌రెడ్డి మాట్లాడే అవకాశం ఇవ్వాలని కోరసాగారు)

మిస్టర్ స్పీకర్ ః ఇది విజయనగరం జిల్లాలో జిందాల్ కంపెనీకి సంబంధించిన విషయం. మనం ప్రశ్నోత్తరాల సమయాన్ని తొమ్మిదిన్నర, తొమ్మిది గంటల నలభై అయిదు నిమిషాలకు పూర్తి చేయాలనుకున్నాం. కాబట్టి దయచేసి సహకరించండి.

శ్రీ ధర్మాన ప్రసాదరావు ః అధ్యక్షా, జిందాల్ కంపెనీకి ప్రభుత్వ భూములతోబాటు అసైన్డ్ భూములను కూడా అప్పగించాం. ప్రభుత్వ భూములిచ్చినపుడు వాటిని ప్రస్తుతం అనుభవిస్తున్నవారుంటే వారికి కొంత మొత్తాన్ని ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. అసైన్‌మెంట్ భూములు అనుభవిస్తున్నవారికి కూడా ప్రైవేట్ భూమి హక్కుదారులకు ఇచ్చిన విధంగా పరిహారం ఇవ్వాలనే పద్ధతిలోనే ఆ భూములను సేకరించడం జరిగింది. నష్టపరిహారం చెల్లింపు విషయంలో అనర్హులకు ఇచ్చినట్లు, అవకతవకలు జరిగినట్లు అప్పటి శాసనసభ్యులు రవిబాబుగారు మరియు జయప్రకాష్ నారాయణగారు జిల్లా అధికారుల దృష్టికి తీసుకరావడంతో దానిపై కింది రెవిన్యూ డివిజన్ స్థాయి అధికారులు దర్యాప్తు జరిపి జయప్రకాష్ నారాయణగారు చెప్పినట్లు అనర్హులకు రూ.35.10 లక్షలు చెల్లించినట్లుగా ప్రాథమికంగా తేలినట్లు జిల్లా కలెక్టరు నివేదిక అందింది. ఈ విషయంలో ప్రభుత్వం ఎవరినో రక్షించాలనో, లేక ఎవరినైనా ఉపేక్షించాలనో ప్రయత్నించడంలేదని ముందుగా మీద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను. తుది నివేదిక వచ్చిన తరువాత బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అనర్హులకు చెల్లింపుల విషయంలో ప్రాసిక్యూషన్ లాంచ్ చేసి ల్యాండ్ రికవరీ పెట్టించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. ఒంటి చిన్నమ్మి కేసుకు సంబంధించి ఆమెకు ఎప్పుడో పట్టా ఇచ్చినట్లు రికార్డులలో ఎంట్రీ ఉంది. తరువాత 2003లో భూపంపిణీ కార్యక్రమంలో ఆమెకు పట్టా ఇచ్చినట్లు పేర్కొనడం జరిగింది. దానివలన ఆమెకు చెల్లింపులు జరిగినట్లు తెలిసింది. తరువాత ఈ విషయం జాయింట్ కలెక్టర్ కోర్టుకు రావడంతో దానిని

హైకోర్టుకు నివేదించడం జరిగింది. దానిపై హైకోర్టు రెవిన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి ఈ విషయాన్ని పరిశీలించి న్యాయప్రకారం అర్హులైన వారికి పరిహారం ఇచ్చేలా చర్య తీసుకోమని ఆదేశించడం జరిగింది. కాబట్టి క్వాసీ–జ్యుడిషియల్ అథారిటీ ఈ విషయంలో పరిశీలించి తగు నిర్ణయం తీసుకొని అర్హులైనవారికి ఆ భూమి సేకరించినందుకు పరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

ఉ.9.10

ఇలాంటి డిస్‌ప్లేస్డ్ పర్సన్స్‌కు, నష్టపోయిన వారికి ఒక ప్యాకేజీని ప్రభుత్వం ఇప్పటికే ఎనౌన్స్ చేసింది. ఈ ప్యాకేజీ ప్రకారం అర్హులైన వారందరికీ, ఇండస్ట్రీ ఇంకా ఉత్పత్తి ప్రారంభించలేదనుకుంటూ, ప్రారంభించిన తర్వాత అందులో అవకాశాలు కల్పించడానికి ప్రభుత్వం కూడా శ్రద్ధ తీసుకుంటుంది. ఇండస్ట్రీ ఏదైతే హామీ ఇచ్చిందో ఆ హామీని ఇండస్ట్రీ నిలబెట్టుకోవడానికి ప్రభుత్వం గట్టిగా కృషి చేస్తుందని మనవి చేస్తున్నాను. కొన్ని కేసుల్లో ఇంకా ఎంక్వైరీ జరుగుతోంది. ఆ ఎంక్వైరీలో తెలిసిన విషయాలన్నింటి మీదా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుంది. దీంట్లో ప్రభుత్వం ఉపేక్షించే ప్రశ్నే లేదు. ఎవరినీ రక్షించవలసిన అవసరం లేదు. భారీ ఎత్తున ఎక్విజిషన్ చేస్తున్నప్పుడు ఎక్కడైనా ఇలాంటి పొరపాట్లు జరిగితే ఉపేక్షించనవసరం లేదు. వారు చెప్పిన దాంతో నేను అంగీకరిస్తున్నాను. చర్యలు తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

డాక్టర్ యన్. జయప్రకాశ్ నారాయణ్: అధ్యక్షా, భారీ ఎత్తున సేకరిస్తున్నపుడు ఎక్కడైనా పొరపాట్లు జరగడం కాదు, ఇక్కడ జరిగిందంతా పొరపాటే. అక్టోబర్, 2008 లో ముఖ్యమంత్రిగారికి నేనే స్వయంగా రాశాను, వివరాలతో ఉత్తరం రాశాను, ఇప్పటికి పది నెలలు దాటిపోయింది. మళ్లీ జనవరి, 2009 లో నేనే ముఖ్యమంత్రిగారికి స్వయంగా రాశాను . ఇన్ని వివరాలతో ఇచ్చినా కూడా ఎందుకని అక్కడి యంత్రాంగం గానీ, ప్రభుత్వం గానీ ఇంతకాలం ఉపేక్షించింది? గ్రామ గ్రామాన పబ్లిక్ హియరింగ్ జరుపుతారా? మళ్లీ ఎంక్వైరీ చేస్తాం, మా అధికారులు, నాయకులు కుమ్మక్కవుతారనడం, ఇవన్నీ లాభం లేదు, మీరు గ్రామ గ్రామాన పబ్లిక్ హియరింగ్ జరుపుతారా? ప్రతి ఒక్కరికీ వివరాలన్నింటితో రికార్డులు బహిరంగం చేస్తారా? ఎవ రెవరి భూములు ఎంతెంత వున్నట్లు మీ రికార్డుల్లో వుంది, దానికి ఆధారాలేమిటి? ఎంత డబ్బు, ఎవరికి ఇచ్చిన ట్లుగా చెల్లింపుల వివరాలు బహిరంగం చేస్తారా? నిర్దిష్టంగా ప్రశ్నలు అడుగుతున్నాను, జవాబు చెప్పండి. ఊరకే ఎంక్వైరీ చేయిస్తాం, చూస్తామంటే లాభం లేదు .

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి (కొడంగల్): అధ్యక్షా, ఈ జిందాల్ కంపెనీతో ఎపియండిసి యంఓయు చేసుకు న్నప్పటికీ, ఎపియండిసి....

మిస్టర్ స్పీకర్ : Revanth Reddy garu, this is only about compensation to the farmers for the land acquired. అంతవరకే confine అవండి.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి : సార్, కాంపెన్జేషన్ అన్నది ఎందుకు వచ్చింది? వీళ్లు వెళ్లి జిందాల్ కంపెనీతో యంఓయు చేసుకున్న తర్వాతే కదా ఈ ల్యాండ్ ఎక్విజిషన్ అన్నది వచ్చింది ! ఇక్కడ చట్టాలు ఏమి చెబుతు న్నాయంటే ఎపియండిసి కి సెంట్రల్ గవర్నమెంటు నుంచి ఎలోకేషన్ రిజర్వ్ కాకుండానే ఎపియండిసి వెళ్లి జిందాల్‌తో యంఓయు చేసింది గనుకనే ఈరోజు ల్యాండ్ ఎక్విజిషన్ గానీ, ల్యాండ్ ఎక్విజిషన్‌కు సంబంధించిన ఇర్రెగ్యులారిటీస్‌గానీ జరిగాయి. జీ.ఓ. నెం . 222 తేదీ 13.8.2008 యంఓయు కోసం తీశారు. It clearly says that...... అసలు సెంట్రల్ గవర్నమెంటు నుంచి గానీ, సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ నుంచి గానీ

క్లియరెన్స్ లేదు. పోస్ట్ డేటెడ్ చెక్స్‌లాగా యంఓయు ను చేసుకున్నారు. ఈ యంఓయు చేసుకోవడం వల్ల ల్యాండ్ ఎక్విజిషన్ జరిగింది.

మిస్టర్ స్పీకర్ : రేవంత్‌రెడ్డిగారూ, రైతులకు నష్టపరిహారం చెల్లించడంలో అన్యాయం జరిగిందనే విషయం వరకే we should confine. MOU and all that will take a lot of time. We cannot go into that here .

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి : రైతులకు కాంపెన్జేషన్ అనే ఇష్యూ ఎందుకు అరైజ్ అయింది? వీళ్లు యంఓయు చేసుకోవడం వల్లే కదా సార్ !

మిస్టర్ స్పీకర్ : మీ ఎమ్మెల్యేగారు, జయప్రకాశ్ నారాయణ గారి ప్రశ్న ఏమంటే, అర్హత గల రైతులకు నష్టపరిహారం చేరలేదని . అది చేర్చడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుందని అడుగుతున్నారు?

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి : అధ్యక్షా, సెంట్రల్ గవర్నమెంటు పర్మిషన్ గానీ, వారి prior approval గానీ లేకుండా వీళ్లు యంఓయు చేసుకోవడం గానీ, అగ్రిమెంటు చేసుకోవడం తప్పు .

MR. SPEAKER : That relates to Minister for Mines. Minister for Revenue cannot answer to that.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి : సార్, వీళ్లు యంఓయు చేసుకోవడం వల్లే ల్యాండ్ ఎక్విజిషన్ జరిగింది. ఈ ల్యాండ్ ఎక్విజిషన్‌కు సంబంధించి అవకతవకలు జరిగాయి. ఈ జీ.ఓ. లో వీళ్లు క్లియర్‌గా మెన్షన్ చేశారు. నేను చదివి వినిపిస్తాను.

మిస్టర్ స్పీకర్ : Reventh Reddy garu, again that pertains to Minister for Mines. We are now on revenue matter. Farmers compensation కు సంబంధించి మాట్లాడండి.

SRI A. REVANTH REDDY : This issue relates to Revenue Minister and Minister for Mines as well. లీజుకు ఇస్తేనే కదా సార్ తవ్వకాలు జరగడం గానీ, ల్యాండ్ ఎక్విజిషన్ జరగడమన్నది గానీ చోటు చేసుకునేది. ఈ లీజే ఇర్రెగ్యులర్ అయినప్పుడు దీని ద్వారా జరిగే పరిణామాలన్నీ కూడా తప్పే కదా సార్ ! అసలు ఈ ల్యాండ్ ఎక్విజిషన్ ఎందుకు వచ్చింది? వీళ్లు లీజు ఇవ్వడం వల్ల, యంఓయు చేసుకోవడం వల్ల ఈ సమస్య వచ్చింది.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, దీంట్లో ప్రాథమికంగా కొన్ని ఇర్రెగ్యులారిటీస్, అక్రమంగా చెల్లింపులు జరిగినట్లుగా ఎస్టాబ్లిష్ అవుతోంది. దీని మీద ప్రభుత్వం సీరియస్‌గా యాక్షన్ తీసుకుంటుంది. దీంట్లో ఎవ్వరికీ ఎలాంటి అనుమానం అవసరం లేదు. రెండు, మూడు అదనపు విషయాలు జయప్రకాశ్ నారాయణగారు అడిగారు. పబ్లిక్ హియరింగ్ జరుపుతారా? అని అడిగారు. పబ్లిక్ హియరింగ్ వల్ల ప్రయోజనం ఏమీ ఉండదని నేను అంటున్నాను. ఇలాంటి వాటిల్లో రికార్డ్సు వైపే పోవలసి వుంటుంది. పబ్లిక్ హియరింగులో వచ్చే ఇన్ఫర్మేషన్‌ను బేస్ చేసుకుని చేయలేం మనం . రికార్డుల ఆధారంగా పూర్తిగా న్యాయం చేసే పని ప్రభుత్వం చేస్తుంది. అర్హత లేకుండా ఎవరైతే డబ్బులు పుచ్చుకున్నారో, వారి మీద prosecution launch చేయడం జరు

గుతుంది.  Revenue Recovery Act క్రింద రికవరీ చేసే ప్రయత్నం చేస్తాం . అధికారులు ఎవరైతే బాధ్యత వహించవలసి ఉంటుందో వారందరికీ మీదా చర్యలు తీసుకుంటాం .  ఇంతకంటె ప్రభుత్వపరంగా ఇక ఏమి హామీ ఇవ్వగలను? ఇంకేమీ అవసరం లేదు.

డాక్టర్ యన్. జయప్రకాశ్ నారాయణ : అధ్యక్షా, నేను మంత్రిగారి చిత్తశుద్ధిని శంకించడం లేదు. Land records fabricate చేశారని నేను సభలో ప్రత్యక్షంగా ఆరోపిస్తున్నాను. కాని మంత్రిగారు రికార్డులను చూసి న్యాయం చేస్తామంటున్నారు.  ఐదేళ్లపాటు ల్యాండు రికార్డులను, అడంగల్స్‌ను ఫ్యాబ్రికేట్ చేశారు. నేను నిర్ధిష్టమైన ఆరోపణలు చేస్తున్నాను. ఉదాహరణకు యం .డి. వర గ్రామంలో ఒక రిటైర్డ్ విఏఓ తో, పాత డేటుతో బలవంతంగా సంతకాలు పెట్టించారు.  ఆ సంతకాలను బట్టి చేస్తామంటున్నారు మీరు. నేను నిర్ధిష్ట మైన ఆరోపణలు చేస్తున్నాను ఫస్లీ 1407 కి.  అలాగే ఫీల్డ్ సర్వే ఎక్కడా కూడా అసైనీస్ కు లేకుండా చేశారు. రికార్డులన్నీ తప్పుల తడికెలు, లోపభూయిష్టం కాబట్టి  మీరు విధిగా సోషల్ ఆడిట్ జరిపించండి, మీరెందుకు భయపడుతున్నారు? నిజంగా ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే , దాన్ని దాచేయాలనే కోరిక లేకపోతే ఎందుకు భయపడుతున్నారు?  ఏం, గ్రామాలలో ఎందుకు పెట్టరు?  మేము పబ్లిక్ ఎంక్వైరీ చేస్తే వచ్చింది గానీ మీరు చేయడం వల్ల రాలేదే .  వివరాలు ప్రజల ముందు పెట్టడానికి భయమా?  మాకు సమాచారం ఇవ్వలేకపో యారు.  లోపభూయిష్టమైన రికార్డులు, తప్పుల తడికెలు, మోసం . ఈ రికార్డులను బట్టి చేస్తామంటే మీకు రాష్ట్రంలో మరొక చోట భూసేకరణ సాధ్యం కాదు.  రాష్ట్రంలో భూసేకరణ చేస్తే అది సంపద సృష్టి నిలబడాలనే. ఈరోజు నాలాంటి వారిని కూడా ఇది దారుణం, మోసం, అక్రమం అని వ్యతిరేకించే పరిస్థితి తీసుకొస్తారు. కావాలని ప్రమాదం కొని తెచ్చుకోకండని హెచ్చరిస్తున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : ఎవరైతే అర్హత లేకుండా డబ్బులు పుచ్చుకున్నారో వారి జాబితా ప్రకటించ మని అడిగారు.  అది ప్రకటించడానికి అభ్యంతరం లేదు, ప్రకటిస్తాం .  ఎవరెవరికి ఇప్పటి వరకు ఎంత మొత్తం అందింది అనే వివరాలు ఇవ్వాలన్నారు.  పేమెంట్స్ త్రూ బ్యాంక్స్ కాబట్టి ఎవిడెన్స్ వుంది కాబట్టి స్పష్టంగా ప్రకటిస్తాం . రెవెన్యూనే గాకుండా ఎసిబి కు కూడా కేసు ఎంట్రస్ట్ చేయడం జరిగింది.  ఎసిబి వాళ్లు కూడా డీటెయిల్డ్‌గా ఎంక్వైరీ చేస్తున్నారు.  రికార్డులను తారుమారు చేశారన్న విషయాలను కూడా మా దృష్టికి తీసుకొచ్చారు.  డెప్త్‌లోకి వెళ్లి వీటిని కూడా పరిశీలించి, ఒర్జినల్ రికార్డులతో కంపేర్ చేసుకుని final conclusion కు arrive అవమని ఆదేశించడం జరుతుంది, అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ల్యాండ్ కాంపెన్జేషన్ విషయంలో అక్కడ మామూలుగా నైతే ఎకరం రూ. 15లక్షలు, 20 లక్షలుంది. మీరు రూ. 5 లక్షలు ఇస్తున్నారు.  అందులో కూడా మోసాలు జరి గాయి.  ఎవరైతే అర్హులున్నారో వారికి ఇవ్వకుండా రెవెన్యూ రికార్డులను ట్యాంపర్ చేశారని కూడా చెప్పారు. దానిపై కూడా చర్యలు తీసుకోండి. ఏదైతే మీరు జీ.ఓ. అమలు చేశారో, ఏదైతే అతనికి లీజుకు ఇచ్చారో అది కూడా తప్పు .  మీరు అర్థం చేసుకోవలసిందేమంటే, మేజర్ మినరల్స్ అన్నీ కూడా Government of India porperty.  Government of India permission ఇవ్వకుండా వాటిని ఎవ్వరికి ఇవ్వడానికి వీలులేదు.  మేము మిమ్మలను కోరేదేమంటే దీని మీద ఎంక్వైరీ చేయించండి.  మైనింగ్ డిపార్టుమెంటు ఇచ్చి లీజు ఇల్లీగల్. అదే ఇల్లీగల్ అయినప్పుడు, ఆ ఇల్లీగల్ దానిపై మీరు ల్యాండ్ ఎక్విజిషన్ చేయడం జరిగింది, అది కూడా తప్పు .  అందులో కూడా మళ్లీ అవకతవకలు .  అందుకే సమగ్రంగా ఎంక్వైరీ చేయించి యాక్షన్ తీసుకుంటారా?

గవర్నమెంటు చట్టాన్ని ఉల్లంఘించడం కరెక్ట్ కాదు. చట్ట పరిధిలో పని చేయాలి. ఎక్కడ చట్ట ఉల్లంఘన జరిగినా అది సరిజేయవలసిన అవసరం వుంది. అది చేస్తారా? లేదా అని అడుగుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : ఇలాంటి పేమెంట్స్ చేసినప్పుడు గవర్నమెంటు ఒక ఆర్డర్ ఇస్తుంది. గవర్నమెంట్ ల్యాండ్ ఆక్యుపేషన్ వుంటే ఎలా ఇవ్వాలి, అసైన్ ల్యాండ్స్ వుంటే ఎలా ఇవ్వాలి, లేదు ల్యాండ్ ఎక్విజిషన్ యాక్ట్ ఇన్‌వోక్ చేస్తే ఎలా ఇవ్వాలన్నది ప్రతిదీ చట్టపరంగా, ఆర్డర్స్ ప్రకారం జరుగుతాయి. క్రింది అధికారులు ఎవరైనా అర్థం చేసుకోక తప్పు చేసినా, లేదా అర్థం చేసుకుని ఇంటెన్షనల్‌గా తప్పు చేసినా ప్రభుత్వం చర్య తీసుకుంటుంది. ప్రభుత్వం తప్పు చేయమని చెప్పదు. అసలు మైనింగ్ లీజు ఇవ్వడం తదితర వాటి గురించి ప్రశ్నిస్తున్నారు. ఆవిధంగా అడగడం ఈ ప్రశ్న ద్వారా కాదు. వేరే ఫార్మ్‌లో మీరు ఎలా చేయండి, దానికి సంబంధిత మంత్రిగారు జవాబు చెబుతారు.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు : ఇప్పుడే మా ఎమ్మెల్యేగారు చాలా స్పష్టంగా చెప్పారు. మైనింగ్ డిపార్టుమెంటు ఇచ్చిన జీ.ఓ. నే ఇల్లీగల్. మీదృష్టికి తీసుకొస్తున్నాం. మీరు చట్టపరిధిలో పని చేసే గవర్నమెంటు. మైనింగ్ డిపార్టుమెంటు జారీ చేసిన ఇల్లీగల్ జీ.ఓ. విషయం మేము మీదృష్టికి తీసుకొచ్చినపుడు, దాన్ని వెరిఫై చేయవలసిన బాధ్యత మీమీద వుంది. మీరు వ్యక్తులు కాదు, గవర్నమెంటు . మీకు, మైనింగ్ డిపార్టుమెంటుకు collective responsibility వుంది. గవర్నమెంటు అంటే అందరికీ సమిష్టి బాధ్యత ఉంటుంది. అందుకే నేను మిమ్ములను, ముఖ్యమంత్రిగారిని recorded గా అడుగుతున్నాను.

ఉ.9.20

మీరు ఇల్లీగల్‌గా వచ్చిన జిఓని వెరిఫై చేస్తారా? గవర్నమెంట్‌కు వ్రాస్తారా? లేదా మీరిద్దరు కూర్చుని మాట్లాడతారా? దానికి సంబంధించి ల్యాండ్ అక్విజిషన్ చేసి, పేద రైతుల ల్యాండ్‌ను తీసుకున్నారు. అటువంటి దానిలో అవకతవకలు జరగడం చాలా దారుణం . మూడు నాలుగు ప్రాసెస్‌లున్నాయి. రు.20 లక్షలు చేసే ల్యాండ్‌కు రు.5 లక్షలు ఇస్తున్నారు. అందులో అవకతవకలు జరిగాయి. ఇల్లీగల్ జిఓను ఎలా అమలు చేస్తారు? ఇది కూడా ఆలోచించాలి.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: మీరు చెబితే ఇల్లీగల్ అయిపోయినట్లేనా? ఇది ఇల్లీగల్ కాదని తెలుసుకోవాలి. శాసనసభ ద్వారా వేరే పద్ధతిలో సంబంధిత మంత్రిగారికి ఒక ప్రశ్న రూపంలో రండి. ఇల్లీగల్ అని మీరు చెప్పడానికి ప్రయత్నం చేయవద్దు. ఇల్లీగల్ అయితే ప్రభుత్వం యాక్షన్ తీసుకుంటుంది. అల్టిమేట్‌గా ఈ రాష్ట్రంలో ఒక ఇండస్ట్రియల్ యాక్టివిటీ తేవాలన్న సంకల్పంతో ప్రభుత్వం పని చేస్తుంది. దానిని ఆపే కార్యక్రమం ప్రభుత్వం చేయదు కదా. మీకటువంటి ఆలోచన ఉంటే మేము ఏమి చేయలేము. ఇండస్ట్రియల్ యాక్టివిటీ చేయడానికి ప్రభుత్వ పరంగా ప్రయత్నం జరగవలసి ఉంటుంది. ప్రభుత్వాధికారులు తప్పు చేస్తే వారిని మందలించడం, సీరియస్ అఫెన్స్ అయితే చర్య తీసుకోవడం, ఇంకా ఎక్కువ అయితే ప్రాసిక్యూట్ చేసి జైలులో పెట్టించడం జరుగుతుంది. జయప్రకాష్ నారాయణ్‌గారు ఈ ప్రశ్న అడిగారు. వారు అడిగిన వాటికి ప్రభుత్వం అంగీకరించింది. సంబంధిత అధికారులపై చర్య తీసుకుంటాము. రికవరీ చేస్తాము. డబ్బులు ఎవరు తీసుకున్నారో వారి పేర్లు బహిర్గతం చేస్తాము. రికార్డులో లోపాలు ఉండి కూడా సృష్టించారంటే ఎసిబికి ఎంట్రెస్ట్ చేస్తాము. What more they want?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, వారి దృష్టికి తెచ్చి మీ దగ్గరకు పంపిస్తాను. మంత్రిగారు మీరిచ్చిన జి.ఒ. అమలు చేసింది ఇది. (సభకు చూపించారు.) ఆ జి.ఒ.లో 7వ పాయింట్ "The Bauxite Supply Agreement shall be entered into with the stipulation that it shall be implemented after permission of the Government of India is obtained by the Government or M/s. Andhra Pradesh Mining Corporation Limited under Section 2(1) of Forest Conservation Act, 1980 and also environmental clearance of the Bauxite Mining Project as per the directions of the High Court of Andhra Pradesh in Writ Petition No. 1571 dated 20.06.2008." గవర్నమెంట్ ఆఫ్ ఇండియా క్లియరెన్స్ రావాలి. తరువాతనే ఆపరేషనలైజ్ అవుతుంది. ఇంతవరకు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా క్లియరెన్స్ రాకుండా దానిని ఎలా అమలు చేస్తారు? దాని పైన యాక్షన్ తీసుకోండి. అప్పటి వరకు రైతులు వ్యవసాయం చేసుకుంటారు. ఫ్యూచర్ కోసం ఇవ్వడం కరెక్ట్ కాదు. ఇది మైనింగ్ ప్రాపర్టీ కాదు. మైనింగ్‌కు ఇవ్వడానికి అధికారం లేదు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా క్లియరెన్స్ ఇచ్చిన తరువాత ఈ జిఒను అమలు చేయాలి. ముందే చేయడం మంచి పద్ధతి కాదు. నేను పంపిస్తాను యాక్షన్ తీసుకోండి.

SRI DHARMANA PRASADARAO: The question pertains to compensation paid to the ryots. ఇదిక్కడి క్వశ్చన్. ఏ ఇండస్ట్రీకి ఎలియనేషన్ ఇచ్చినా కండిషన్ ఎలా ఉంటుందంటే అది ఆ పర్పస్‌కు ఉపయోగించకపోతే, ప్రభుత్వం దానిని రెస్యూమ్ చేస్తుంది. దానికి సంబంధించిన భూమిలో ఇండస్ట్రీ రాకపోయినా, ఆ ప్యారామీటర్స్ రాకపోయినా, ఇన్వెస్ట్‌మెంట్ లేకపోయినా ఇతరత్రా హార్డిల్స్ వచ్చినా ఇతరత్రా రాకపోతే ప్రభుత్వానికి ఆ భూమి ఉంటుంది. అయినా ఇది ప్రభుత్వ భూమి, ప్రయివేటు భూమి కాదు. అసైండ్ ల్యాండ్ కొంత ఉంది. ఈ చర్య వల్ల ప్రభుత్వం అడ్వాన్స్‌గా ఉంది. సంబంధిత మంత్రి పేరు. డీటెయిల్సులోకి వెళ్లను. ప్రశ్న వేస్తే ఆ మంత్రిగారు సమాధానం చెబుతారు. మీరు వేరే రూపంలో రండి.

## మార్కెటు కమిటీల నిధులతో గ్రామీణ రోడ్ల అభివృద్ధి

ప్రశ్న నెం.233(489)

Sarvasri Bojjala Gopala Krishna Reddy(Srikalahasti), M. Venkateswara Rao(Nizamabad-rural), K. Hariswar Reddy(Pargi), Pocharam Srinivasa Reddy(Banswada), K. Meenakshi Naidu(Adoni), B. Durga Prasada Rao(Gudur) - Will the Minister for Marketing and Warehousing be pleased to state?

a) the number of Agricultural Market Yards established in the State;
b) the income of these Market Committees during the last 5 years;
c) whether it has been brought to notice of Government that the existence of a regulationviz., 20% of themarket committees income is to be spent for development of village roads is being implemented; and
d) if so, the details of amount spent for last 5 years.

MINISTER FOR MARKETING (SRI DAMODAR RAJANARASIMHA):

a) There are 891 notified Agricultural Market Yards under 317 Agricultural Marketing Committees.
b) 2004-05 - Rs. 20358.26 lakhs
2005-06 - Rs. 20282.68 lakhs

| | | |
|---|---|---|
| 2006-07 | - | Rs. 24740.33 lakhs |
| 2007-08 | - | Rs. 30097.06 lakhs |
| 2008-09 | - | Rs. 34808.70 lakhs |

C) No, Sir. There is no such provision in the Act. However, in G.O.Ms.No.311 F&A (Maktg.I) Deptt., dt. 27.2.1992 orders were issued earmarking 20% of the Agriculture Market Committee Funds for construction of Approach Roads and/or link roads.

d) An amount of Rs. 106 lakhs was spent for 7 works.

శ్రీ బి.గోపాలకృష్ణా రెడ్డిః అధ్యక్షా, 891 మార్కెట్ కమిటీలున్నాయని అన్నారు. వాటిలో ఎన్ని ఫంక్షన్ అవుతున్నాయి? రు.1300కోట్లు ఐదు సంవత్సరాలలో ట్యాక్స్ క్రింద వసూలు చేశామన్నారు. మీరు చెప్పిన జి.ఓ.ఎమ్.ఎస్.నెం .311లో 20 శాతం అప్రోచ్ రోడ్లకు, లింక్ రోడ్లకు కేటాయించాలన్నారు. ఈ ప్రశ్నకు సమాధానంగా రు.106 లక్షలన్నారు. రు.1300కోట్లకు 20 శాతం అంటే రు.260 కోట్లు రావాలి, రు.106లక్షలు ఎలా అవుతుంది? ఈ ఫండ్సు ఎవరు వసూలు చేశారు? 2004-08కు డబుల్ అయింది. రు.200కోట్ల నుండి రు.400 కోట్లు అయింది. ఎన్ఆర్ఐజిఎస్ ఉపాధిహామీ పథకం క్రింద వ్యవసాయానికి సంబంధించిన డొంకరోడ్లు, వ్యవసాయం చేసే వాళ్ల ఎక్విప్‌మెంట్సు పోవాలన్నా, ఎరువులు పోవాలన్నా ఆ మండలానికి సంబంధించిన రోడ్లకు రు.50లక్షలు ఇచ్చారు. అవి సరిపోవడం లేదు. ఇంకొక రు.50 లక్షలు ఇస్తేనే ఆ రోడ్లు బాగుపడతాయి. ఆ కార్యక్రమం చేర్చుతారా? మిగతా మార్కెట్ కమిటీలన్నీ రైతులకు ఉపయోగపడేలా చేయడం కోసం టైమ్‌బౌండ్ ప్రోగ్రామ్ ఏమైనా చేస్తారా? అక్కడ పనిచేసే వారి శాలరీస్‌కు ఎంత పోతుంది? రు.1300కోట్లలో ఎంత మిగులు వచ్చింది? ఆ మిగిలిన దానిని మార్కెటింగ్ ఫండ్‌లో పెట్టారా? గవర్నమెంట్‌లో పెట్టారా? నిర్దిష్టమైన ప్రణాళికతో ఖర్చు పెట్టే ప్రయత్నం చేస్తారా?

శ్రీ జె. వెంకటరమణ ( కైకలూరు ): అధ్యక్షా, కైకలూరు నియోజక వర్గంలో మార్కెట్ యార్డ్సు నుండి రు.5 కోట్లు ఆదాయం వస్తుంది. అక్కడ రోడ్లన్నీ అధ్వాన్నంగా ఉన్నాయి. మా ఏరియాలో వ్యవసాయోత్పత్తులు ఎక్కువగా ఉన్నాయి. డెల్టా ఏరియా కావడం వల్ల రోడ్లన్నీ బురద ఎక్కువగా ఉన్నాయి. ఒక బస్తా బయటకు తేవడానికి రు.10ల నుండి రు.15ల వరకు ఖర్చు అవుతుంది. ప్రతి సంవత్సరం మార్కెట్ కమిటీ నిధుల నుండి 20 శాతం వరకు గత ఆరు సంవత్సరాల క్రింద డొంక రోడ్లకోసం కేటాయించే వాళ్లము. ఇప్పుడు అటువంటి కేటాయింపులు జరగడం లేదు. అందువల్ల రైతులు పండించిన ధాన్యాన్ని బయటకు తీసుకురావాలంటే చాలా ఇబ్బంది అవుతుంది. ఎరువుల బస్తాలు తేవాలంటే కూడా చాలా కష్టం అవుతుంది. ఎన్ఆర్ఐజిఎస్ క్రింద రోడ్లు వేయడానికి ఆ 20 శాతం నిధులను ఉపయోగిస్తే బాగుంటుంది.

( గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

ఎన్ఆర్ఐజిఎస్ నుండి గ్రావెల్‌కు, మెటల్‌కు, లేబర్ కంపోజిషన్‌కు ఇవ్వవచ్చు. కాబట్టి మార్కెట్ యార్డ్ నిధుల నుండి ఈ విధంగా కేటాయించాలని కోరుతున్నాను. ఆరు సంవత్సరాల నుండి ఇప్పటి వరకు మార్కెట్ యార్డ్సు నిధుల నుండి ఒక్క పైసా నిధులు కూడా కేటాయించలేదు. మా నియోజక వర్గం నుండి రు.5 కోట్లు నిధులు వసూలు చేస్తున్నారు. కాని అక్కడి రైతులకు మాత్రం ఏమి చేయడం లేదు. ముఖ్యమంత్రిగారు ఆలోచించి 20 శాతం నిధులను రోడ్లకు కేటాయిస్తే బాగుంటుంది. రైతుల నుండి వసూలు చేసే సొమ్ము ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టడం లేదు. అటువంటి దుస్థితి ఏర్పడింది. రైతులు పండించిన దానిని బయటకు తీసుకురావడానికి బస్తాకు సుమారు ఒక శాతం వసూలు చేస్తున్నాము.

ఈరోజు రైతుల దగ్గర నుంచి వసూలు చేసిన సొమ్ము రైతుల కొరకు ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేని దుస్థితి ఏర్పడింది కనుక రైతులు పండించిన ధాన్యాన్ని బయటికి తీసుకురావడానికి పుంతా లింక్ రోడ్డుకు బస్తాకు సుమారు ఒక శాతం వసూలు చేస్తుంటే ఈరోజు పదిహేను శాతం పైననే రైతులు కష్టపడి పైకి తీసుకురావలసిన పరిస్థితి ఏర్పడుతున్నది కనుక దయచేసి పుంతా లింకు రోడ్లకు NREGS కు మార్కెట్ యార్డు నిధుల నుంచి టై - అప్ ఇస్తే గనుక రైతులందరు పుంతా లింక్ రోడ్లను అభివృద్ధి చేసుకుంటారని తెలియజేస్తున్నాను. దయచేసి మంత్రిగారు ఆ విధంగా పర్మీషన్ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఈటెల రాజేందర్(హుజూరాబాద్)ః - అధ్యక్షా, గౌరవ మంత్రి గారిని సూటిగా మూడు ప్రశ్నలు అడగదల్చుకున్నాను. ఒకటి ఏ ప్రాంతంలో అయితే మార్కెట్లు ఉంటాయో ఆ ప్రాంతంలో వచ్చిన మార్కెట్ ఆదాయాన్ని ఆ ప్రాంత రైతాంగానికి ఉపయోగపడే పద్ధతిలో ఇరవై శాతం రోడ్ల కొరకు ఖర్చు పెట్టాలి. కాని మార్కెట్ నిధులనంతటిని పావలా వడ్డీ క్రింద డైవర్టు చేస్తున్న మాట వాస్తవమేనా ?

రెండవది అక్కడ సి.సి.ఐ వాళ్లు ప్రత్తిని కొనుగోలు చేస్తున్నారు. మార్కెట్లో ఖాళీ బస్తాకు రూ.14 /- వాపసు ఇచ్చే సంప్రదాయం రూల్స్‌లో ఉన్నది. ఎక్కడ కూడా సి.సి.ఐ వాళ్లు పద్నాలుగు రూపాయలను రైతాంగానికి తిరిగి వాపసు ఇవ్వడం లేదు.

మూడవది రైతాంగానికి వారానికో, పది రోజులకో డబ్బులు చెల్లించే పద్ధతి ఉండేది. అది నమ్మకాలు, చిట్టీల మీద ఆధారపడి ఇస్తారు. కాని ఆ మార్కెట్లలో రైతాంగానికి డబ్బులు ఇచ్చే సమయంలో కొంత మొత్తాన్ని మినహాయించుకుని ఇస్తున్న విషయం వాస్తవమేనా ?

శ్రీమతి డి. పద్మ జ్యోతి(తిరువూరు)ః - క్రిష్ణా జిల్లా తిరువూరు మండలంలో రెండు మార్కెట్ యార్డులున్నాయి. ఇక్కడ వరి ఎక్కువగా పండుతుంది. వరి పంటను నిల్వ చేసుకోవడానికి రెండు గోడౌన్‌లను ఇప్పించవలసిందిగా తమరి ద్వారా మంత్రి గారిని నేను కోరుకుంటున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డిః - అధ్యక్షా, గౌరవ మంత్రి గారి సమాధానంలో 106 లక్షల రూపాయలు ఖర్చు చేసి కేవలం ఏడు పనులను మాత్రమే చేపట్టడం జరిగిందని చెప్పారు. వాస్తవంగా మార్కెట్ కమిటీ నిధులను లింక్ రోడ్లకు గ్రామీణ రోడ్లకు కేటాయించాల్సింది పోయి కేవలం ఏడు పనులకు మాత్రమే కేటాయించామని చెప్పారు. కేవలం ఏడు పనులనే చేపడితే ఆ ఏడు పనుల వివరాలేమిటి ? ఫర్దర్‌గా 20 శాతం డబ్బును జి.ఓ.ఎమ్.ఎస్.నం .311 ప్రకారంగా మార్కెట్ కమిటీ వారు ఈ నిధులను ఖర్చు చేయలేదో అలాంటి వారిపైన ఏమైనా చర్యలు తీసుకుంటారా అనే దానిపై మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

అదే విధంగా గోడౌన్‌ల విషయంలో రాష్ట్రంలో సివిల్ సప్లైస్ కార్పోరేషన్ గాని, ఎఫ్.సి.ఐ గాని ఎప్పుడైనా ధాన్యం కొనుగోలు చేయాలనుకున్నప్పుడు గోడౌనులు లేక వారు బజార్లలో వేస్తున్నారు కనుక ఈ నిధుల ద్వారా ఏమైనా కొత్త గోడౌనులు ఏర్పాటు చేసే ఆలోచన ఉన్నదా అని తమరి ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ డి. ఉమా మహేశ్వర రావు(మైలవరం)ః - అధ్యక్షా, 1305 కోట్ల రూపాయలలో అయిదు సంవత్సరాలలో రూ.260 కోట్లు అంటే ఇరవై శాతం రోడ్ల కొరకు ఖర్చు పెట్టాల్సి ఉండగా కేవలం కోటి యాభై లక్షలు రూపాయలు మాత్రమే ఖర్చు పెట్టారు. రైతు బజార్ల వ్యవస్థను అభివృద్ధి చేయడానికి ఎంత ఖర్చు పెట్టారు ? మా ప్రభుత్వం గతంలో మార్కెట్ యార్డులలో మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం, సుబాబుల్ రైతులకు రివాల్వింగ్ ఫండ్‌ను ప్రతి మార్కెట్ యార్డుకు కోటి రూపాయలను ఇచ్చేది. ఇప్పుడు ఈ సుబాబుల్ రైతులను ఆదుకోవడానికి మార్కెట్ యార్డులలో రివాల్వింగ్ ఫండ్ ఏ విధంగా ఇస్తున్నారో చెప్పాల్సిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ బి. దుర్గా ప్రసాద రావుః - అధ్యక్షా, మా గూడురు నియోజకవర్గం నిమ్మ పంటకు ప్రసిద్ధి చెందినదే కాకుండా అది పెద్ద మార్కెట్ కూడా, అక్కడ రెండు మార్కెటింగ్ కమిటీలున్నాయి అవి ఒకటి తీర ప్రాంతంలో ఉన్న వాకాడు మార్కెటింగ్ కమిటీ , రెండవది గూడూరు మార్కెటింగ్ కమిటీ. ప్రధానంగా నిమ్మ పంట ఎక్కువగా రూరల్ ఏరియాలలో పండుతుంది. కాని పంట మార్కెట్‌కు చేరాలంటే సరైన రోడ్లు లేవు. అయితే, మా అవసరమైన ప్రాంతాన్ని వదిలేసి వేరే చోట్ల ప్రభుత్వం రోడ్లకు సంబంధించి డబ్బును ఖర్చు పెడుతున్నది. కాబట్టి మేం అడిగేది ఏమిటంటే ఏ మార్కెట్లలో అయితే ఈ ఫల సాయం వస్తుందో, ఆ ఏరియాలలో ప్రత్యేకించి రోడ్లు వేయడానికి ఏమైనా చర్యలు తీసుకుంటారా ?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః - గౌరవ సభ్యులకు నా మనవి ఏమిటంటే దయచేసి ఒక ప్రశ్న మాత్రమే అడగండి. Please don't go into additional questions.

శ్రీ బి. దుర్గా ప్రసాద రావుః -తీర ప్రాంతంలో ఉండే సవక తోటలు(సరుగుడు) ఎన్ని ఉన్నాయి, అక్కడి నుంచి కూడా సవక వస్తుంటుంది. వాటికి కూడా లింక్ రోడ్లు వేయాలి. అక్కడ లింక్ రోడ్లు వేయడానికి ఏమైనా అవకాశం ఉన్నదా? ఎందుకంటే రెండు మార్కెటింగ్ కమిటీల ద్వారా ఎక్కువ ఆదాయం వచ్చే జిల్లా కోవూరు తర్వాత మా నెల్లూరు జిల్లా మాత్రమే కాబట్టి ఆ విధంగా చర్యలు తీసుకుంటారా అని మంత్రి గారిని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ జె. రంగారెడ్డి(మిర్యాలగూడ)ః- అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో (సి) ప్రశ్నకు సమాధానం లేదండీ. చట్టంలో అట్టి నిబంధన ఏదీ లేదన్నారు. మళ్లీ క్రింద లైనులో 20 శాతం వరకు అప్రోచ్ రోడ్లను మరియు లింక్ రోడ్లను అభివృద్ధి పర్చడానికి ఇస్తున్నామన్నారు. అది కన్‌ఫ్యూజన్‌గా ఉన్నది కనుక మంత్రిగారు క్లారిఫై చేయాలి.

ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటున్నారు కనుక మార్కెట్ యార్డులలో వందల కోట్ల రూపాయల ఆదాయం వస్తున్నందున దయచేసి 20 శాతం తప్పనిసరిగా రైతుల వ్యవసాయాలకు, రైతుల పొలాలకు వెళ్లే రోడ్ల కొరకు కేటాయించాలని కోరుతున్నాను.

శ్రీ సి. దామోదర రాజనరసింహః- అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు గోపాల కృష్ణారెడ్డి గారు AMC, CMC కి సంబంధించిన బ్యాలెన్స్ ఎంతున్నదని అడిగారు. రెండవది NREGS కు యాభై శాతం డబ్బులు కేటాయించి దాని ద్వారా మీరు లింక్ రోడ్లను ఏర్పాటు చేసే నిర్మాణ కార్యక్రమం చేపడతారా అని అడిగారు. ఇంకొకటి వీటి జీత భత్యాలకు ఎంత ఖర్చు పెడుతున్నారని అడిగారు.

అదే విధంగా వెంకట రమణ గారు వారికి కూడా లింక్ రోడ్లు కావాలని అడిగారు. అదే విధంగా పోచారం శ్రీనివాసరెడ్డి గారు ఏడు పనులకు సంబంధించిన వివరాల గురించి అడిగారు. అదే విధంగా ఇరవై శాతం రెగ్యులేషన్ అనే దానిపైన వివరణ ఇవ్వాలని అడిగారు. సుబాబుల్‌కు సంబంధించి ఉమామహేశ్వర రావు గారు రివాల్వింగ్ ఫండ్‌ను ఇస్తున్నారా అని అడిగారు.

మనకు 317 AMC లు ఉన్నాయి. ఇందులో ఫంక్షనింగ్ మార్కెట్లు 202, రెగ్యులర్ మార్కెట్లు 137, సీజనల్ మార్కెట్లు 145. AMC Treasury balance Rs. 400 crores. CMF కు సంబంధించి రూ.45 కోట్లు. ప్రతి ప్రభుత్వానికి తన ప్రయారిటీస్ అనేవి ఉంటాయి. ఈ ప్రభుత్వ ప్రయారిటీ ఏమిటంటే వ్యవసాయం, సాగునీరు, రైతుల సంక్షేమం అన్నవి ప్రధానాంశాలు. వాటిని దృష్టిలో పెట్టుకొని లింక్ రోడ్లకు ప్రాధాన్యతను తగ్గిస్తూ, AMC, CMF కి సంబంధించిన డబ్బును రైతులకు సంబంధించి ఇంట్రస్టు రిబేట్ కాని, విత్తనాల రిబేట్ కాని, ఇన్‌సిడెంటల్ చార్జెస్ కాని గత అయిదు సంవత్సరాలలో 131 కోట్ల రూపాయలను వెచ్చించడం జరిగిందని తెలియజేస్తున్నాను, వాటి వివరాలుః-

| | |
|---|---|
| Incidental charges in the year 2005 | 4.75 crores |
| Market interventions for onions | 2.00 crores |
| Market interventions for chillies | 34.30 crores |
| Towards incidental charges in 2009 | 20.00 crores |
| Towards payment of interest | 12.00 crores |
| Towards payment of incidental charges | 9.78 crores |
| | -------------------- |
| Total | 83.71 crores |
| | -------------------- |

అట్లాగే ఆప్కాబ్‌కు సంబంధించి 48 కోట్ల రూపాయలు కేటాయిస్తున్నాము అంటే లింక్ రోడ్లకు ప్రాధాన్యతను తగ్గిస్తూ రైతులకు నేరుగా వాళ్లకు వాళ్లను రక్షించుకునే విధంగా ఈ చర్యలు తీసుకోవడం జరిగిందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

సుబాబుల్‌కు సంబంధించి నిన్ననే పరిశ్రమల శాఖ మంత్రి గారితో ఒక సమావేశం జరిగింది. సుబాబుల్ గురించి వచ్చే రెండు సంవత్సరాలలో ధరను పెంచాలనేది ఒక అంశం. 2006 సంవత్సరంలో రివాల్వింగ్ ఫండ్ మళ్లీ డిస్ కంటిన్యూ చేయడం జరిగింది. మళ్లీ దీని గురించి అడిగారు. దీనికి సంబంధించి పది రోజుల టర్నోవర్‌కు అనుగుణంగా వాళ్లు ఎంతైతే బ్యాంకు గ్యారంటీ ఇస్తారో సమానంగా ప్రభుత్వం కూడా రివాల్వింగ్ ఫండ్‌ను ఇవ్వడం జరుగుతుందని నిన్న జరిగిన సమావేశంలో నిర్ణయించామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఇకపోతే గౌరవ సభ్యులు రంగారెడ్డి గారు ఇరవై శాతం అప్రోచ్ రోడ్లను, లింక్ రోడ్లను అభివృద్ధి పర్చడానికి ఇచ్చే విషయంలో కొంచెం కన్‌ఫ్యూజన్‌గా ఉందన్నారు. The Marketing Yard says that there are two subjects i.e A.M.C, C.M.M . A.M.C లో వచ్చిన ఆదాయంలో పది శాతం C.M.M లో జతపర్చాలి అంటే 90%, 10%. 20% అనేది యాక్టులో ఎక్కడా లేదు.

ఉ.9.40

1992 సంవత్సరంలో ఇరవై శాతం నిధులను లింక్ రోడ్లకు కేటాయించాలని ప్రభుత్వ ఉత్తరువులిచ్చింది. ఇప్పుడు ఆ లింక్ రోడ్లకు ప్రాధాన్యతను తగ్గిస్తూ ఇతర అంశాలకు ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తుందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ బి. దుర్గాప్రసాద రావు: అధ్యక్షా, గూడూరు నిమ్మకాయల ఎక్స్‌పోర్ట్‌కి ప్రసిద్ధి. మెట్ట ప్రాంతాలలో నిమ్మ తోటలు పెంచే గ్రామాలు అక్కడ ఉన్నాయి. గూడూరు ఒక్కటే కాదు. 16 మండలాలు ఉన్నాయి. అక్కడ లింక్ రోడ్లు వేయకపోతే రైతులు పండ్లను తీసుకురావడానికి ఇబ్బంది పడతారు. మీకు వచ్చే ఆదాయం అంతా నిమ్మతోటల పైనే వస్తుంది. అదే విధంగా తీర ప్రాంతాలలో యూకలిప్టస్ తోటలున్నాయి. దాని వల్ల కూడా ఆదాయం వస్తుంది. మెట్ట ప్రాంతాలలో, తీర ప్రాంతాలలో పరిస్థితి దారుణంగా ఉంది. లింక్ రోడ్లు కావాలి కాబట్టి లింక్ రోడ్లకు నిధులు కేటాయిస్తారా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ సి. దామోదర రాజనరసింహ: అధ్యక్షా, ఒకొక్క సభ్యుడు మూడు,నాలుగు ప్రశ్నలు వేస్తే కాన్సన్‌ట్రేషన్ దెబ్బతింటుంది. సరైన సమాధానం ఇవ్వలేకపోతామనే ఇబ్బంది కూడా వస్తుంది. రాజేందర్ గారు కాని మరే ఇతర సభ్యుడైనా గాని ఒకటి, రెండు ప్రశ్నలు వేస్తే అవి రాసుకొని కరెక్ట్‌గా జవాబు చెప్పడానికి బాగుంటుంది. ఈ లింక్ రోడ్లకు, మిగతా రోడ్లకు సంబంధించి పంచాయత్ రాజ్ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించిన RIAD, NREGS, HUDCO, RRMA గ్రాంట్లు ఉంటాయి. వీటి ద్వారా లింక్ రోడ్స్ వేసే కార్యక్రమాలను చేయిస్తామని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ డిప్యూటి స్పీకర్: క్వశ్చన్ నెం. 97 .........

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

You have to appreciate. నేను అడిషనల్ క్వశ్చన్స్‌అడగడానికి సమయం ఇచ్చాను. మీరే కదా ఆయనకు ఆపర్ట్యూనిటీ ఇవ్వమన్నారు. సప్లిమెంటరీస్‌కి నేను ఆయనకి అవకాశం ఇచ్చాను. ఇట్లా అయితే ఎట్లా అండీ? I have taken your consent. Then only I gave an opportunity. Please don't do that. కూర్చోండి.

శ్రీ బి. గోపాలకృష్ణా రెడ్డి: అధ్యక్షా, మా ప్రయారిటీస్, రైతులకు సౌకర్యాలు కల్పించడం కాదు, పావలా వడ్డీకి ఈ ఫండ్స్‌ని డైవర్ట్ చేస్తున్నాము, ప్రభుత్వం చేయవలసిన కార్యక్రమాలకు, మార్కెట్ కమిటీ డబ్బులతో ఖర్చుపెడుతున్నామని స్పష్టంగా మంత్రి గారు చెప్పడం జరిగింది. ఎక్కడా రోడ్లు సరిగ్గా లేవు, మార్కెట్‌లలో ఫెసిలిటీస్ క్రియేట్ చేసే పరిస్థితి లేదు. దుర్మార్గంగా ప్రవర్తిస్తున్నారు. దీనికి నిరశన తెలుపుతున్నాము.

MR. DEPUTY SPEAKER: There is no protest in Question Hour.

## ప్రభుత్వ ఆసుపత్రులలో మౌలిక సదుపాయాలు

ప్రశ్న నెం. 234 (97)

శ్రీ ఎ. మహేశ్వర రెడ్డి (నిర్మల్)– గౌరవనీయులైన ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, ఆసుపత్రి సర్వీసుల శాఖ మంత్రి గారు దరుచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రాథమిక మౌలిక సదుపాయాలను అభివృద్ధిపరచక పోవడానికి గల కారణాలేమిటి,

ఆ. అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, ఆసుపత్రి సర్వీసుల శాఖ మంత్రి (శ్రీ డి. నాగేందర్):**

అ. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు ప్రాథమిక మౌలిక సదుపాయాలను కలిగి ఉన్నాయి.

ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎ. మహేశ్వర రెడ్డి: అధ్యక్షా, సిమిలర్ క్వశ్చన్‌ని నేను లాస్ట్ టైం అడగడం జరిగింది. మంత్రి గారు దానిని దాటవేశారు. అదృష్టవశాత్తు మళ్లీ సిమిలర్ క్వశ్చన్ ఈరోజు వచ్చింది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మీద బడ్జెట్‌ను గణనీయంగా తగ్గించారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఏ ఒక్క ఆసుపత్రిలో స్టాండర్డ్స్ సరిగ్గా లేవు. ఒక్క ఆసుపత్రిలో కూడా సి.టి. స్కాన్ వంటి మినిమమ్ సౌకర్యాలు లేవు. గ్రామీణ ప్రాంతాలలో 95 శాతం ప్రజలు ప్రభుత్వాసుపత్రుల మీద ఆధారపడుతున్నారు. మన రాష్ట్రంలోని ప్రభుత్వాసుపత్రులలో కనీస వసతులు లేవు. బేసిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదు. అంతే కాదు. డాక్టర్ల కొరత ఉంది. మందుల కొరత కూడా ఉంది. ఆరోగ్య శ్రీ పథకం ఉందని ప్రభుత్వం చెబుతుంది. ఆరోగ్య శ్రీ పథకం కేవలం అయిదు నుండి పది శాతం ప్రజలకు మాత్రమే ఉపయోగపడుతుంది. గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలు హైదరాబాదుకు వచ్చి ట్రీట్‌మెంట్ తీసుకోవాలంటే ఇబ్బంది పడుతున్నారు. చిన్న చిన్న ట్రీట్‌మెంట్స్‌కి వారు నర్సింగ్ హోమ్స్ మీద, ప్రైవేట్ ఆసుపత్రుల మీద ఆధారపడుతున్నారు. అదిలాబాద్ నుండి హైదరాబాద్ వరకు ఏ ఆసుపత్రిలో కూడా Trauma Centre లేదు. యాక్సిడెంట్స్ జరిగినప్పుడు కనీసం ఈ ట్రామా సెంటర్స్ ఎక్కడా ఉండడం లేదు. మందుల ప్రొక్యూర్‌మెంట్ ఏ విధంగా చేస్తున్నారు, దీనికి ప్రొసీజర్ ఏమిటి? కోట్ల రూపాయలతో కొంటున్న మందులను డంప్ చేయడానికి మన దగ్గర ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉందా? సదుపాయం ఉందా? క్వాలిటీ అసెస్‌మెంట్‌కి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉందా అని మంత్రి గారిని అడుగుతున్నాను.

(మైక్ కట్ చేయబడింది)

శ్రీ డి. నాగేందర్: అధ్యక్షా, బడ్జెట్‌ను గణనీయంగా తగ్గించారని గౌరవసభ్యులు అన్నారు. ఈ సంవత్సరం 1,121 కోట్ల రూపాయలను దీనికి కేటాయించడం జరిగింది. డైరక్టర్ అఫ్ హెల్త్ క్రింద 38 అప్‌గ్రేడెడ్ సి.హెచ్.సిలకు, డిపార్ట్‌మెంట్, ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ ద్వారా ఈ ఎక్విప్‌మెంట్‌ను సరఫరా చేస్తున్నారు. అదే విధంగా మిగతా సి. హెచ్.సిలకు విడతల వారీగా ఎక్విప్‌మెంట్‌ను సరఫరా చేయడం జరుగుతుంది. APVVP కి సంబంధించిన మౌలికసదుపాయాలకు ప్రభుత్వం ఎప్పటికప్పుడు అనుమతిని ఇవ్వడం జరుగుతుంది. డైరెక్టర్ అఫ్ హెల్త్ కింద ఉన్నటువంటి ముప్పై, యాభై పడకల 171 ఆసుపత్రులను అప్‌గ్రేడ్ చేస్తూ సిబ్బందితో సహా APVVP పరిధిలోకి తీసుకొస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. డైరెక్టర్ అఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కింద ఉన్న సంస్థలలో మౌలిక సదుపాయాలున్నాయి. దానికి సంబంధించి 2009-10 సంవత్సరానికి 1756.54 లక్షల రూపాయలను ఆసుపత్రుల నిర్వహణకు కేటాయించడం జరిగింది. 365 లక్షల రూపాయలను, వైద్య కళాశాలల భవనాల నిర్మాణాలకు, మెయింటనెన్స్‌కి కేటాయించడం జరిగిందని

గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. 2006-09 కి సంబంధించినంతవరకూ 81 కోట్ల, 29 లక్షల, 41 వేల 686 రూపాయల విలువ గల ఎక్విప్‌మెంట్స్‌ని ప్రభుత్వాసుపత్రులకు సరఫరా చేయడం జరిగింది. ప్లాన్ బడ్జెట్ కింద 871 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగింది. 2008-09 సంవత్సరానికి సంబంధించి ఎనభై లక్షల రూపాయలను ప్లాన్ బడ్జెట్ కింద కేటాయించడం జరిగింది. ఈ సంవత్సరం బడ్జెట్‌లో 1,121 కోట్ల రూపాయలను దీనికి కేటాయించడం జరిగింది. సిబ్బంది కొరత గురించి మాట్లాడారు. ఈ ఆసుపత్రుల అప్‌గ్రేడేషన్, సిబ్బంది కొరత విషయాలను గురించి గతంలో కూడా చెప్పడం జరిగింది. UGC స్కేల్స్ ఇచ్చి, తద్వారా అనేక మంది డాక్టర్లను తీసుకురావడానికి మేము ప్రయత్నం చేస్తున్నాము. దానితోబాటు అన్ని ప్రాంతాలలోనున్న ఆసుపత్రుల గురించి మరియు అక్కడిలోని పరికరాలను గురించి సభ్యులు స్పెసిఫిక్‌గా చెప్పినట్లయితే, the Government is ready to provide the equipment wherever necessary. You specifically bring to the notice of the Government. Definite గా, మేము చేస్తామని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.అధ్యక్షా, డైరక్ట్ అఫ్ డ్రగ్ కంట్రోల్ సంస్థ మా దగ్గర ఉంది. మెడిసిన్ ప్రొక్యూర్‌మెంట్‌కి సంబంధించి, మెడిసిన్స్ అప్ టు ది మార్క్ ఉందా లేదా, స్టాండర్డ్ ఏ విధంగా ఉందని తెలుసుకోడానికి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉంది. డైరెక్టర్ అఫ్ కంట్రోల్, అందరూ చూసిన తరువాత మార్కెట్‌కి వస్తాయి. డ్రగ్ అడల్‌ట్రేషన్ జరిగిందని ఇప్పటికే ఒక వెయ్యి ముప్పై ఇండస్ట్రీస్ మీద మేము రైడ్ చేయడం జరిగింది.

ఉ.9.50

దానికి సంబంధించి ఎక్కడెక్కడైతే డ్రగ్ అడల్టరేషన్ జరుగుతుందో, వాటిమీద చర్యలు తీసుకొన్నాం. ఈ రాష్ట్రంలోనే కాకుండా మన రాష్ట్రానికి డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఇతర రాష్ట్రాలలోని ఏ ఏ కంపెనీలనుంచి మందులు ప్రొక్యూర్ చేస్తున్నామో ఆయా ఫార్మాస్యూటికల్ కంపెనీలపై కూడా రెయిడ్ చేసి ఆయా కంపెనీలను బ్లాక్ లిస్ట్‌లో పెట్టడం జరిగింది. ఆ రకంగా మేం ప్రొక్యూర్‌మెంట్ చేస్తున్నాం. ప్రొక్యూర్‌మెంటుకు కావలసినంత సిబ్బంది శాఖలో ఉన్నారు. అదే విధంగా డ్రగ్ అడల్టరేషన్‌ను అరికట్టడానికి డైరక్టర్ జనరల్ ఆఫ్ డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ ద్వారా చర్యలు తీసుకుంటున్నాం. ఎక్కడైనా డ్రగ్ అడల్టరేషన్ జరుగుతున్నదని స్పెసిఫిక్‌గా మీరు చెప్పినట్లయితే తప్పకుండా చర్యలు తీసుకుంటాం .

## మల్కాజ్‌గిరి నియోజక వర్గంలో త్రాగునీటి

ప్రశ్న నెం .235(293)

శ్రీ ఎ. రాజేందర్ (మల్కాజగిరి)- గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈకింది సమాచారం తెలియజేస్తారా;

అ) సాయినాథపురం, వాజ్‌పాయినగర్, హిల్‌టాప్ కాలనీలలోని తాగునీటి రిజర్వాయర్లు గత అనేక సంవత్సరాలుగా నిర్మాణంలో ఉన్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, నిర్మాణంలో జాప్యానికి గల కారణాలేమిటి జాప్యానికి బాధ్యులైన వారిపై తీసుకున్న చర్యలేమిటి;

ఇ) సదరు రిర్వాయ్యర్ల నిర్మాణాన్ని ఎప్పటిలోగా పూర్తి చేయడమవుతుంది?

**మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ( శ్రీ ఆనం రామనారాయణరెడ్డి ) ః**

అ) అవునండీ, సాయినాధపురం, వాజ్‌పాయ్‌నగర్‌లలోని రిజర్వాయర్ల నిర్మాణాన్ని మొదట 2005-06లో ఏపియుఆర్‌ఎంఎస్ కింద మునుపటి మల్కాజ్‌గిరి మునిసిపాలిటీ చేపట్టింది. ప్రస్తుతం ఇది గ్రేటర్ హైదరాబాదు మునిసిపలు కార్పోరేషన్ నిర్మాణంలో ఉంది. హిల్‌టాప్ కాలనీలో ఎటువంటి అట్టి నిర్మాణాన్ని చేపట్టలేదు.

ఆ) i) పునాది నేలల సమస్యవల్ల, తత్ఫలితంగా సవరించిన డిజైన్లు అవసరంవల్ల, ఎపియుఆర్‌ఎంఎస్ ప్రాజెక్టు నుంచి అవసరమైన నిధులు అందకపోవడం వల్ల పనిలో జాప్యం ఏర్పడింది.

ii) 2007, ఏప్రిల్‌లో ఇదివరకటి మల్కాజ్‌గిరి మునిసిపాలిటీ, జిహెచ్‌ఎంసిలో భాగమైన తర్వాత, పెండింగ్ పనుల సమీక్షను చేపట్టి మిగులు ఖర్చులను జిహెచ్‌ఎంసి నిధులనుండి ముందుగా భరించే విధంగా, పనులను కొనసాగించాలని నిర్ణయించడమైంది.

iii) పనులను ఏజెన్సీవారు తిరిగి ప్రారంభించనందున ఒప్పందం ఖండాల ప్రకారం ఏజెన్సీతో కాంట్రాక్టును రద్దు చేయాలని ప్రతిపాదించడమయింది.

ఇ) i) సాయినాధపురంలో 1500 కెఎల్ ఇఎల్‌ఎస్‌ఆర్ నిర్మాణాన్ని 2009, అక్టోబరు నాటికి పూర్తి చేయడమవుతుంది.

ii) సాయినాధపురంలో 3000 కెఎల్ జిఎల్‌ఎస్‌ఆర్ నిర్మాణాన్ని 2010, జనవరి నాటికి పూర్తి చేయడమవుతుంది.

iii) వాజపాయినగర్‌లో 1100 కెఎల్ జిఎల్‌ఎస్ఆఅర్ నిర్మాణాన్ని 2010, మే నాటికి పూర్తి చేయడమవుతుంది.

శ్రీ ఏ. రాజేందర్ : Thank you Dy. Speaker Sir. అధ్యక్షా, మా మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో గత నెలలో మునుపటి ఆల్వాల్ మున్సిపాల్ ప్రాంతంలో గౌరవ ముఖ్యమంత్రిగారి చేతులమీదుగా దాదాపు లక్షా యాభై వేల జనాభాకు తాగునీరు అందుబాటులోకి తీసుకరావడం జరిగింది. దానిలో భాగంగా మల్కాజ్‌గిరి ప్రాంతంలో 2005-06లో వాజ్‌పేయినగర్, సాయినాధపురం, హిలాటాప్ కాలనీలలో ట్యాంకులు 2005-06 నుంచి అందుబాటులోకి రాకుండా ఉన్నాయి. గత పది రోజుల నుంచి విపరీతంగా వర్షాలు కురుస్తుండడంతో నీరంతా వృథాగా పోవడమే కాకుండా ట్యాంకులు, రిజర్వాయర్లు కుడా అందుబాటులోకి తీసుకరాలేకపోయారు. ఇప్పటికే చాలా కాలాతీతమైనది. అక్టోబర్‌కు నెలకల్లా టైం బౌండ్ ప్రోగ్రాం పెట్టుకుని పనులు చేస్తామని మంత్రిగారు చెప్పారు. టెక్నికల్‌గా ఏమీ ఇబ్బంది లేదు. పాత మున్సిపల్ ఏరియాలో గతంలో నీటి సరఫరా మున్సిపాలిటీ ఆధీనంలో ఉండేది. గ్రేటర్ హైదరాబాదు ఏర్పరచిన తరువాత ఆ ఏరియాలో నీటి సరఫరాను పదిహేను రోజుల క్రితమే హైదరాబాదు మెట్రో వాటర్ బోర్డుకు అప్పగించారు. కావున ఆయా ట్యాంకులను, రిజర్వాయర్లను గౌరవ మంత్రిగారు తొందరగా ఆయా ప్రాంత ప్రజలకు అందుబాటులోకి తీసుకరావాలని మీద్వారా కోరుతున్నాను. దానిలో భాగంగానే విపరీతంగా వర్షం వచ్చిన తరువాత నీరు వృథా అవుతున్నది. ఆయా వాటర్ ట్యాంకులమ ఉపయోగంలోకి తీసుకొస్తే ప్రజలకు మంచినీటి ఇబ్బంది ఉండదని మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతూ, వాటిని తొందరగా పూర్తి చేయవలసిందిగా మీద్వారా కోరుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి : గౌరవసభ్యులు చెప్పినట్లు మల్కాజ్‌గిరి నియోజకవర్గం అనగా గ్రేటర్ పరిధిలోని మల్కాజ్‌గిరి సర్కిల్‌లో మూడు రిజర్వాయర్ల నిర్మాణం ప్రోగ్రెస్‌లో ఉంది. ఈ మూడు రిజర్వాయర్లు మొదట్లో వరల్డ్ బ్యాంక్ నిధులకింద మొదలుపెట్టాం. ఫౌండేషన్‌లో వచ్చిన తేడాలవల్ల దానిని రివైజ్ చేయాల్సి వచ్చింది, డిజైన్లు మార్చాల్సి వచ్చింది. అందువలన వాటి నిర్మాణం ఆలస్యమైంది. ప్రపంచ బ్యాంకు నిధులు

వెనక్కి వెళ్లే పరిస్థితి ఏర్పడింది. జీహెచ్ఎంసీ ఏర్పడిన తర్వాత జీహెచ్ఎంసీ అడ్వాన్స్ చేసే దానికి, నిధులు వెచ్చించి దీనిని పూర్తి చేయాలని గౌరవ ముఖ్యమంత్రిగారు ఆదేశాలిచ్చారు. వారి ఆదేశాల ప్రకారం వాజ్‌పేయినగర్‌లోని జీఎల్ఎస్ఆర్‌గానీ, సాయినాథపురంలోని ఇఎల్ఎస్ఆర్‌గానీ, సాయినాథపురంలోని జీఎస్ఎల్ఆర్‌గానీ ఉన్నాయి. సాయినాథపురంలో మొదటి ప్రపోజ్ చేసిన డేట్స్ చెప్పాను. ఇవాళ రివైజ్ చేసిన ప్రోగ్రాం ప్రకారం సాయినాథపురం రెండో రిజర్వాయర్ 31.10.2009 నాటికి పూర్తి చేయాలని ఆదేశాలివ్వడంతో పనులు జరుగుతున్నాయి. వాజ్‌పేయినగర్‌లో ఉన్నటువంటి రిజర్వాయర్ 31.12.2009 నాటికి పూర్తి చేయాలని రివైజ్డ్ ప్రోగ్రాం ప్రకారం ఆదేశాలివ్వడంతో పనులు జరుగుతున్నాయి. అక్కడ పనులు శీఘ్రగతిన జరుగుతున్నాయి. ఇప్పటివరకు మల్కాజ్‌గిరి ఏరియాకు సంబంధించి పాత మున్సిపాలిటీ ఏరియాలో 5.90 ఎంఎల్‌డి నీరు ఇస్తున్నాం. ఈ మూడు రిజర్వాయర్లు పూర్తి అయితే మరొక 15.50 ఎంఎల్‌డీ నీరు అదనంగా మల్కాజ్‌గిరి పాత మున్సిపాలిటీ ఏరియాలో వస్తుంది. గౌరవసభ్యులు ఆల్వాల్ గురించి కూడా అడిగారు. ఆల్వాల్‌కు సంబంధించి ఇటీవలనే గౌరవ ముఖ్యమంత్రిగారు టెంపుల్ ఆల్వాల్‌లో ఒకటి, యాప్రాల్‌లో ఒకటి రెండు ఇఎల్ఎస్ఆర్‌లు ఒకొక్కటి 1400 కిలోలీటర్ల కెపాసిటీతో రెండు రిజర్వాయర్లను ఇప్పటికే ప్రారంభించడం జరిగింది. ఇవి ప్రారంభించిన తరవాత కూడా కేవలం 5.51 ఎంఎల్‌డీ నీరు మాత్రమే అక్కడ తాగడానికి ఇస్తున్నామని, దీనితో మరిన్ని రిజర్వాయర్లు అవసరమని దీనిని మెగాసిటీ ప్రాజెక్టులో తీసుకొని ఇప్పుడు ఏడు రిజర్వాయర్లను ప్రారంభించడానికి పనులు చేపట్టాం . ఒకటి మాత్రం సైట్ వివాదంలో ఉండడంతో ఇంకా ప్రారంభం కాలేదు. మిగిలిన ఆరు రిజర్వాయర్లు వివిధ దశలలో ఉన్నాయి. 5.30 ఎంఎల్‌డి నీరు అదనంగా మునుపటి ఆల్వాల్ మున్సిపల్ ఏరియాలో ఇవ్వడానికి అన్ని విధాలా చర్యలు తీసుకుంటున్నాం. తప్పనిసరిగా అనుకొన్న లక్ష్యానికి రివైజ్డ్ ప్రోగ్రాం ప్రకారం ఈ రిజర్వాయర్లను పూర్తి చేసి ఈ ప్రాంతంలో మంచినీరు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాం . అదే విధంగా........

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : స్టార్మ్ వాటర్ గురించి అడిగారు.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, స్టార్మ్ వాటర్ గురించి ఇప్పటికే జెఎన్ఎన్‌యూఆర్ఎం కార్యక్రమం కింద తీసుకోవడర జరిగింది. స్టార్మ్ వాటర్ డ్రెయిన్స్ కూడా చేస్తున్నాం . డీసిల్టింగ్ కొంతవరకు పూర్తయింది. మిగిలిన పనులు కూడా చేస్తున్నాం . తప్పనిసరిగా గ్రేటర్ హైదరాబాదు ప్రాంతానికి తాగునీరు ఇచ్చే వివిధ పథకాలు తీసుకరావడం జరిగింది. గత కొద్ది రోజులుగా పడిన వర్షాల వల్ల రిజర్వాయర్లలోకి నీరు రావడం జరిగింది. తప్పనిసరిగా మెరుగైన మంచినీరు సరఫరా చేయడానికి జీహెచ్ఎంసీ, వాటర్ బోర్డు కానీ తగు చర్యలు తీసుకుంటూ, పనులు చేస్తున్నాయని తెలియజేస్తున్నాను.

MR.DEPUTY SPEAKER : I think all of them have been answered.

శ్రీ ఎ.రాజేందర్ : అధ్యక్షా, మల్కాజ్‌గిరి ప్రాంతంలో సుమారు డెబ్బై కోట్ల రూపాయల విలువగల పనులు పెండింగ్‌లో ఉన్నాయి. ఆ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చే విధంగా చేస్తారా అనే విషయంలో గౌరవ మంత్రిగారు వివరణ చెప్పాలని మీద్వారా కోరుతున్నాను.

## గుంటూరు మార్కెటు యార్డులో అగ్ని ప్రమాద బాధితులకు నష్ట పరిహారం

**ప్రశ్న నెం.236(490)**

**Sarvasri G.V.Venkata Seeta Ramanjaneyulu** (Vinukonda)**, P.Pulla Rao (Chilakaluripet), Y.Srinivasa Rao (Gurajala), K.Sreedhar (Pedakurapadu), D.Narendra Kumar** - **Will the Minister for Marketing and Ware Housing be pleased to state**:

a) Whether it is a fact that fire accident took place on Guntur district Mirchi Market Yards details thereof:
b) Number of mirchi cultivators lost their produce in the accident and what is the loss to farmers:
c) The action taken by Government to resque the farmers from loss and amounts allocated for this purpose: and
d) Whether it is also a fact that Irregularities were noticed in Compensation process details thereof

**Minister for Marketing and Warehousing (Sri Damodar Raja Narasimha):**

a) Yes Sir. A major fire Accident occurred in Guntur Agricultural Market Yard on 03.05.2008. Due to this. 90% of Chillies brought for sale and sold out stocks and property of Market Yard and others was gutted.
b) 2.863 farmers lost their 2.51.746 Bags of Mirchi in the said Fire Accident.
c) Government have issued orders through G.O.Rt. No. 609, dated 21.05.2008 fixing the rate of Mirchi @ Rs. 1200/- per bag of 40Kgs. Accordingly an amount of Rs. 11,06,,23,000/- has been paid so far towards compensation to the farmers.
d) Only one case is identified by Revenue Officials in Bollapally Mandal of Guntur District where 38 bogus farmers took compensation of Rs. 30,80,400/- for 2.567 bags irregularly.

MR.DEPUTY SPEAKER : We have certain said procedures. Let us not deviate. You decide among your Members that who want to speak. Would you like to speak Narendra garu? One deviation will lead to several deviations.

ఉ.10.00

శ్రీ డి.నరేంద్రకుమార్ : అధ్యక్షా, ఛైర్‌లో మీరున్నారు. ఇది జిల్లాలో ఉన్న మిర్చి రైతులకు సంబంధించిన అత్యంత ప్రధానమైన సమస్య. వారి ఆవేదన మంత్రి గారు, గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా వినవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఆసియాలోనే మిర్చి యార్డు అత్యంత ప్రధానమైనది. దానిలో పెద్దయెత్తున అగ్ని ప్రమాదం జరిగింది. మంత్రి గారు సమాధానం చూస్తే చాలా అసమగ్రంగా ఉంది. అగ్ని ప్రమాదం జరిగిన వివరాలేమిటని మంత్రి గారిని స్పష్టంగా అడిగాం. ఊరికినే గోడౌన్లు కాలిపోయాయి, మిరపకాయలు కాలిపోయాయి అన్నారు. వాటి వాల్యూ ఎంతనేది ఎక్కడా స్పష్టంగా పేర్కొనలేదు. రెండవ విషయం, నష్టపోయిన మిర్చి రైతులు ఎంత మంది? రైతులకు వాటిల్లిన నష్టం ఎంత అని అడిగితే ఇన్ని బ్యాగులు కాలిపోయాయని చెప్పారు తప్ప ఎన్ని కోట్ల రూపాయలు రైతులు నష్టపోయారు అనే వివరాలు దీనిలో ఇవ్వలేదు. మూడవ విషయం మంత్రి గారు రు.11 కోట్లు చెల్లించామని చెబుతున్నారు. నేను మంత్రి గారిని అడిగేది దాదాపు 2863 మంది రైతులను మీరు గుర్తించారు. వీళ్లలో ఎంత మందికి మీరు నష్ట పరిహారం చెల్లించారో

స్పష్టం చేయవలసిన అవసరం ఉంది. మిగతా రైతులకు నష్ట పరిహారం చెల్లించారా? చెల్లించకపోతే ఎందుకు చెల్లించలేదనేది స్పష్టం చేయవలసిన అవసరం ఉంది.

ఆనాడు సంఘటన జరిగినప్పుడు ఇంత పెద్ద సంఘటన జరిగి కోట్ల రూపాయలు దాదాపు రు.150 కోట్ల విలువైన ఆస్తులకు నష్టం జరిగితే ఒక్క అధికారి మీద కూడా చర్యలు తీసుకొన్న పరిస్థితులు లేవు. అక్కడ సరైన మంచి నీరు లేక, ఆ మొత్తం ఇన్సిడెంట్‌లో ఫైర్ ఇంజన్లు లేక కోట్ల రూపాయలు నష్టం జరిగితే ఒక్క అధికారి మీద కూడా చర్యలు తీసుకోలేదు దానికి కారణం ఏమిటో చెప్పాలి. ఆనాడు కలెక్టర్‌గా ఎవరైతే ఉన్నారో ఒక రిజిస్ట్రేషన్ కౌంటర్ పెట్టారు. ఎవరైతే రైతులు నష్టపోయారో మీరందరూ వచ్చి నమోదు చేసుకోండి అని ఒక కౌంటర్ ఓపెన్ చేశారు. నేను మంత్రి గారిని అడుగుతున్నాను, ఆ కౌంటర్ ద్వారా ఎంత మంది రైతులు వచ్చి నమోదు చేసుకున్నారు? వాటి వివరాలు ఏమిటో సభ ముందు ఉంచాలని నేను కోరుతున్నాను.

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ సంఘటన జరిగినప్పుడు ఢిల్లీలో ఒక ప్రెస్ మీట్ పెట్టారు. దాంట్లో మాట్లాడుతూ అగ్ని ప్రమాదంలో జరిగిన నష్టం రు.20 కోట్లని దానిలో ఇన్సూరెన్స్ రు.15 కోట్లని, మిగతాది రు.5 కోట్లని ఒకసారి మాట్లాడారు. రెండవ సారి వచ్చినప్పుడు మాట్లాడింది ఏమిటంటే మొత్తం జరిగిన నష్టం రు.11 కోట్లని చెప్పారు. ఇక్కడ మొత్తం జరుగుతున్నది ఒకటే. ముఖ్యమంత్రి గారు అక్కడకు వచ్చినప్పుడు 10 నిమిషాల్లో కోరు వల్ల గానీ దేనివల్ల కానివ్వండి, ఇప్పుడంటే సైన్‌ఫ్లూ ఉంది కాబట్టి మాస్క్‌లు పెట్టుకున్నాం. కానీ ఆరోజు కోరు కోసమో దేనికోసమో ఒక మాస్కు తగిలించుకుని ముఖ్యమంత్రి గారు తిరిగారు. ఆరోజు ఏమి చెప్పారంటే......

MR.SPEAKER : No personal comments please.

శ్రీ డి.నరేంద్రకుమార్ : కాదు సార్, ఆరోజు ముఖ్యమంత్రి గారు ఏమి చెప్పారంటే ప్రతి ఒక్క కేజీకి ప్రతి ఒక్క రైతుకీ అణా పైసలతో సహా నష్ట పరిహారం ఇస్తామని రైతులకు చెప్పారు. నేను అడుగుతున్నాను, సంవత్సరం అయిపోయింది. ఆ సంఘటన జరిగింది 03.05.2008 తేదీన. ఇవాళ 28.08.2009 లో ఉన్నాము. అంటే సంవత్సరం, మూడు నెలలు దాటింది. ప్రతి సోమవారం గ్రీవెన్ సెల్ పెడితే ఇవాళ కూడా రైతులు కలెక్టర్ దగ్గరకి వెళ్లి నష్టపరిహారం ఇవ్వాలని అడుగుతున్న పరిస్థితులున్నాయని నేను తెలియచేస్తున్నాను. నేను ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను, ఈనాడు రైతు ప్రభుత్వమని ప్రభుత్వం చెబుతున్నది.

మిస్టర్ స్పీకర్ : ప్రశ్న రూపంలో అడగండి. Compensation ఒకటి, నెక్స్ట్...

శ్రీ డి.నరేంద్ర కుమార్ : సార్, నేను చెప్పేదేమంటే, ముఖ్యమంత్రి గారు చాలాసార్లు ఈ సభలో చెప్పారు. ఇచ్చిన మాటకు కట్టుబడతాము, మడమ తిప్పే సమస్యే లేదని. ఏదైతే మా జిల్లా రైతులకు ముఖ్యమంత్రి గారు ఆరోజు చెప్పారో.....

MR.SPEAKER : Please, don't make controversy. క్వశ్చన్ అవర్ కూడా కాంట్రోవర్సీ చేసుకుంటే ఎట్లా?

శ్రీ డి.నరేంద్ర కుమార్ : ప్రతి ఒక్క రైతుకీ, ప్రతి ఒక్క కేజీకి అణా పైసలతో సహా నష్ట పరిహారం ఇస్తామని చెప్పారో సంవత్సరం, మూడు నెలలు అయినా రైతులు వేసుకున్న కాళ్ల చెప్పులు అరిగి పోయాయి కానీ ఇవాళ చాలా మంది రైతులు నష్టపరిహారం లేక రోడ్డున పడుతున్నారు.

మిస్టర్ స్పీకర్ : నరేంద్ర గారూ ఒక్క నిమిషం. ఇప్పుడు మీరు ప్రభుత్వం నుంచి సమాధానం తెచ్చుకోవడానికి ప్రశ్నలు అడగండి. మనం ఒకర్ని ఒకరు రెచ్చగొట్టుకొని సభ జరపకుండా చేసుకోవటం it is not correct. You can be very polite in that also. ముఖ్యమంత్రి గారు ప్రామిస్ చేశారు జరగలేదని చెప్పండి, that's enough. అంత డీటెయిల్డ్‌గా రెచ్చగొట్టుకొని మనం సభను డైవర్ట్ చేసుకునే పరిస్థితి let us not create. All of us should understand that. మీరు ప్రశ్నలు నేరుగా అడగండి. Compensation ఇవ్వాలి. Anything else.

శ్రీ డి.నరేంద్ర కుమార్ : నేను చెప్పేది ఏమిటంటే ఒక్కసారి ఒక రైతుగా వారి ఆవేదన మీరు ఆలోచించండి. సంవత్సరం, మూడు నెలలు అయిన తరువాత ముఖ్యమంత్రి గారు జిల్లాకు వచ్చి రైతులందరి మధ్య హామీ ఇచ్చి సంవత్సరం, మూడు నెలలు అయిన తరువాత కూడా రైతులకు నష్ట పరిహారం రాకపోతే రైతుల్లో ఆవేదన ఉండదా? నేను రెచ్చగొట్టడానికి చెప్పడం లేదు.

మిస్టర్ స్పీకర్ : Compensation ఒకటి, తరువాత చెప్పండి.

శ్రీ డి.నరేంద్ర కుమార్ : నేను చెప్పేది వినండి. గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు చెప్పిన మాటల్ని ఈ సభలో నేను గనుక ఆయన మాటల్ని వేరే విధంగా వక్రీకరించి ఉంటే చెప్పండి. ఎందుకంటే మాకు కావలసింది మా జిల్లాలో ఉన్న మిర్చి రైతులకు న్యాయం జరగాలని మా ఆవేదన తప్ప రాజకీయాల కోసం కాదు. నేను స్పష్టంగా కోరుతున్నాను. రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఎందుకంటే కాలిపోయిన మిర్చికి సంబంధించిన డబ్బులు రాక రైతు కుటుంబాలు ఆత్మహత్యలు చేసుకున్నారు. అంటే సంవత్సరం, మూడు నెలలు వేచి చూసినా రైతులకు నష్ట పరిహారం ఇవ్వలేని దయనీయ పరిస్థితిలో మనం ఉన్నామంటే ఒక్కసారి మానవత్వం ఉన్న మనుషులుగా మనం ఆలోచించాలి. నేను స్పష్టంగా ఒకటి చెబుతున్నాను, సంవత్సరం, మూడు నెలల కాలం రైతాంగం ఎదురు చూశారు, ఎప్పటిలోపు మిగతా రైతులకు నష్టపరిహారం ఇస్తారో స్పష్టమైన ప్రకటన చేయవలసిన అవసరం ఉంది.

(మైక్ కట్ చేయబడింది)

MR.SPEAKER : Minister for Marketing.

శ్రీ సి.దామోదర్ రాజనరసింహ : అధ్యక్షా,

శ్రీ డి.నరేంద్ర కుమార్ : ఒక్క నిమిషం సార్, చివరది.

మిస్టర్ స్పీకర్ : నరేంద్ర గారూ, మాట్లాడండి.

శ్రీ డి.నరేంద్ర కుమార్ : మేము కలెక్టర్ గారిని చాలాసార్లు అడిగాం. ఎవరైతే రైతులున్నారో వాళ్ల పేర్లు బహిర్గతం చేయండి. దానివలన ఎవరన్నా అక్రమార్కులున్నా...ఎందుకంటే మార్కెట్ యార్డు కమిటీ వాళ్లే రికార్డులు కాలిపోయాయని చెప్పారు. తప్పుడు రికార్డులు సృష్టించి అనర్హులకు డబ్బులు రావడానికి కారణంలో మార్కెట్ కమిటీ అధికారులు, వారి యాజమాన్యం కూడా భాగస్వామ్యం కూడా ఉంది. కాబట్టి ఆ వివరాలను మేము కలెక్టర్ గారిని కోరాము. ఈ నష్టపోయిన వివరాలన్నీ అవసరమైతే గవర్నమెంటు తరఫున ఒక పెద్ద అడ్వర్టయిజ్‌మెంట్ ఇవ్వండి, నిజమైన రైతుకు న్యాయం జరుగుతుందంటే.... ఇక్కడ రోశయ్య గారు చెప్పారు, ఏదన్నా ఉంటే Right to Information Act క్రింద పెట్టుకోమని చెప్పారు. Right to Information Act క్రింద పెట్టినా సమాచారం ఇవ్వలేదు. కాబట్టి మంత్రి గారు స్పష్టమైన హామీ ఇవ్వాలని నేను డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ సి.దామోదర్ రాజనర్సింహ : అధ్యక్షా, ఈ సంఘటన జరిగి సుమారు 15 సంవత్సరాలు అవుతున్నది. The incident took place on 05.05.2008, Immediately the Government has responded. ఒక కమిటీని నియమించడం జరిగింది. డైరెక్టర్, కమీషనర్, మార్కెటింగ్ అధ్యక్షతన. తరువాత ఎంత మంది రైతులు నష్టపోయారనే వివరాలు గౌరవ సభ్యులు అడిగారు. Number of farmers 2863. Bags sold by the Commissioner Agents 1186. Unsold stock retained with them (Farmers)1677. ఇది ఏ రకంగా దీనికి మీరు వచ్చారు అనే దానికి based on the in and out gate Registrar of Revenue Office have identified the farmers in the Grama Sabha. Based on the auction and bidding, the goods sold by the Commission Agents were identified.యాక్టు ప్రకారం ప్రతి మార్కెట్‌లో కమీషన్ ఏజెంట్లే గానీ, కొనుగోలు దార్లు గానీ ఉంటారు. ఏ గూడ్స్ అయితే కమీషన్ ఏజెంట్లు, కొనుగోలు దార్ల ఆధ్వర్యంలో ఉంటాయో దానికి ఫైర్ యాక్సిడెంట్ అయినా ఇతరత్రా నష్టం వాటిల్లినా దానికి బాధ్యత కమీషన్ ఏజెంట్లే వహించాలి గానీ రైతులు కాదూ, ప్రభుత్వం కాదని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. ఆనాడు జీఓ ఇష్యూ చేసి 1677 మంది రైతులకు సంబంధించి రు.11 కోట్ల పై చిలుకు నిధులు రిలీజ్ చేయటం జరిగింది. ఆ తరువాత ఇంకా 4 మండలాలకు సంబంధించి మొదట్లో కొన్ని మండలాల రైతులు ముందుకు రాకపోయినా, తరువాత కొన్ని మండలాల్లో రైతులు ముందుకు వస్తే రెండవ సారి కూడా రీఎంక్వైరీ గుంటూరు జిల్లా కలెక్టర్ గారు పెదకూరపాడు, పెల్లుర్తి, బోలేపల్లి, ఐపూర్ మండలాలకు సంబంధించిన రైతులు సుమారు 8 మాసాల తరువాత ముందుకు వచ్చి మాకు కూడా నష్టం వాటిల్లింది, మాకు కూడా నష్ట పరిహారం చెల్లించాలి, మా క్లెయిమ్‌లను కూడా మీరు కన్సిడర్ చేయాలి, మీరు ఎంక్వైరీ చేయాలని కలెక్టర్ గారికి అర్జీలు ఇస్తే మళ్లీ ఈ నాలుగు మండలాలకు సంబంధించి రీ ఎంక్వైరీ చేయటం జరిగింది.
ఉ.10.10

ఆ రిపోర్టు సిద్ధమైంది, మాకు ప్రభుత్వానికి ఇంకా రాలేదు. గౌరవ సభ్యులు, ఇందులో బోగస్ రైతులున్నారు వారిపైన చర్యలు తీసుకోవాలంటే బొల్లాపల్లి మండలంకు సంబంధించిన 38 మంది రైతుల్లో, 30 లక్షల పైచిలుకు డబ్బు ఈ క్లెయిం ద్వారా పోయింది. దీనికి సంబంధించిన రెవిన్యూ అధికారులను సస్పెండ్ చేయడం జరిగింది. రెవిన్యూ రికవరీ యాక్టు క్రింద చర్యలు తీసుకోవడం జరిగింది. The issue is completely sub-judice in the High Court. ఇంక ఏ క్లెయిమ్స్ అయినా, సుమారు 15 మాసాల తరువాత మళ్లీ క్లెయిమ్స్‌కు రైతులు ముందుకు వచ్చినా, గుంటూరు కలెక్టరు ఆ క్లెయిమ్స్‌ను ఎంటర్‌టైన్ చేస్తూ, ఎంక్వైరీ చేయించి ఆ క్లెయిమ్స్ మనం చెల్లించాలని గుంటూరు కలెక్టరు సిఫార్సు చేస్తుంటే, ఇవాళ ఒకనాడు రు. 20 కోట్లని చెప్పి, ఇంకొకనాడు రు. 5 కోట్లని చెప్పి, మాటిచ్చి మాట నిలబెట్టుకోలేకపోతున్న ప్రభుత్వమని చెప్పి, ముఖ్యమంత్రి గారని చెప్పి ఈ రకంగా విమర్శించడం సబబు కాదు. ఏ మాటైతే ఇస్తామో, సభలో గాని, సభ

బయటనే గాని ఖచ్చితంగా రైతులను రక్షిస్తాము, వారికి సంబంధించిన కాంపెన్సేషన్ చెల్లిస్తాము. ఇప్పటికే బోగస్ రైతులు ఎవరైతే వున్నారో, వారి దగ్గర రెవిన్యూ రికవరీ యాక్టు క్రింద రికవరీ చేస్తామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ నాలుగు మండలాలకి సంబంధించి రిపోర్టులు వచ్చిన తరువాత, కొత్త క్లైయిమ్స్‌కు సంబంధించి ఆ క్లైయిమ్స్‌ను క్లియర్ చేస్తామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR. SPEAKER : I think that is enough..

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ గౌ. సభ్యులు శ్రీ డి. నరేంద్ర కుమార్ గారు మాట్లాడేందుకు అవకాశమివ్వాలని తమ స్థానం వద్ద నిలబడి గౌరవ సభాపతి గారిని అభ్యర్థించసాగారు)

Yes, Narendra Kumar Garu.. Single Supplementary…

శ్రీ డి. నరేంద్ర కుమార్ : స్పీకర్ సార్, మంత్రి గారు ఏమంటున్నారంటే, ఇన్సూరెన్స్ కమీషన్ ఏజెంట్ల బాధ్యత, మాకు బాధ్యత లేదని చెబుతున్నారు. ముఖ్యమంత్రి గారు వచ్చినప్పుడు, ఆ మాట అనలేదు. ఎందుకంటే, ఇవాళ ఇన్సూరెన్స్, కమీషన్ ఏజెంట్ల బాధ్యత అని చెప్పి..

(ఈ సందర్భంలో సభా నాయకులు డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు మాట్లాడేందుకు తమ స్థానం వద్ద నిలబడ్డారు)

సార్.. ఒక్క నిమిషం... నేను మిమ్మల్ని...

డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి : నేను క్లారిఫై చేస్తాను, మళ్లా మాట్లాడండి. నో, నో.. మంత్రి గారు అట్లా అనలేదు. మంత్రి గారు ఏమన్నారు? చట్ట ప్రకారం మాకు బాధ్యత లేకపోయినా మేము చేసినాము అన్నాడు, అంతేగానీ మాకు బాధ్యత లేదు కాబట్టి చేయడం లేదని చెప్పి అనలేదు. మాకు ఆ విధంగా చట్టప్రకారం బాధ్యత లేకపోయినా, రైతులకు సంబంధించి పాపం వూరికే కమీషన్ ఏజెంట్ల మీద కోట్లకోట్ల రూపాయలు వాళ్లు ఇవ్వాల్సిన అవసరముంటే కూడా వాళ్లు ఇచ్చే పరిస్థితుల్లో లేరు కాబట్టి, Government did it as a special case. రు. 11 కోట్లు అదనంగా మేము రిలీజ్ చేసినాము అంటున్నాము. మీరు ఎంతసేపూ కూడా.. బాగా లిబరల్‌గా ఇచ్చినాము. రు. 11 కోట్లు ఆ రోజు ఇవ్వడం జరిగింది, ఆ రు. 11 కోట్లలో, రు. 30 లక్షల వరకు బోగస్ క్లైయిమ్ అని కంప్లైంట్ వస్తే, అవి కూడా ఎంక్వైరీ చేయడం జరిగింది. దాని తరువాత మళ్లీ ఇంకొక 800 మంది రైతులు, మళ్లా మాకు కూడా కాంపెన్సేషన్ కావాలి, మావి కూడా పోయాయి అంటే, దానికి ప్రాపర్ ఎవిడెన్స్ లేకపోతే, దానికి సంబంధించిన ఎవిడెన్స్ కలెక్ట్ చేసే విషయంలోనూ చాలా కష్టపడి, అది కూడా చేయడం జరిగింది. దానికి సంబంధించిన ఎవిడెన్స్ రీజనబుల్‌గా వుంటే మళ్లా గవర్నమెంట్‌కు వస్తుంది, తప్పకుండా దాన్ని కూడా ప్రాసెస్ చేసి ఇవ్వాల్సిన పరిస్థితులుంటే తప్పకుండా ఇస్తాము అనే పద్ధతిలో చెప్పాడే గాని.. అది కాదు నరేంద్రా.. నీ గుండె మీద చెయ్యిపెట్టుకుని అడుగు. ఈ ప్రభుత్వం రైతులకు సంబంధించి ఏ సమస్య ఎప్పుడొచ్చినా గడచిన 5 సంవత్సరాల్లో have we not been liberal? రైతులకు సంబంధించి ఏ చిన్న, పెద్ద సమస్య వచ్చినా కూడా రైతుల విషయంలో మేము వెనకాడామా? దయచేసి, మీ మనస్సాక్షిని మీరే ప్రశ్నించుకోండి.

శ్రీ డి. నరేంద్ర కుమార్ : అధ్యక్షా, ఇది మీరు కూడా వినాలి సార్. గౌరవ ముఖ్యమంత్రి గారిని నేను కోరేదేమంటే, ఇక్కడే సార్ ప్రాబ్లం వచ్చింది. పక్కన ఆఫీసర్స్ వుంటారు, కొద్దిగా కనుక్కోమనండి. రెండు లక్షల యాభై ఒక్క వేల ఏడు వందల నలభై ఆరు టిక్కీలు తగలబడ్డాయి. దాంట్లో ప్రభుత్వం ఇచ్చింది ఎవరికి? 92 వేల టిక్కీలు రైతులుగా గుర్తించి వాళ్లకి మాత్రమే రు. 11 కోట్లు కాంపెన్సేషన్ ఇచ్చారు గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారూ.. అది మీరేదో మేము రైతులకు ఉదారంగా ఇచ్చాము అనే మాట వాస్తవం కాదు? ఇంకా లక్షా అరవై వేల టిక్కీలకు ఇన్సూరెన్స్ కమీషన్ ఏజెంట్స్ బాధ్యత అని చెప్పి, వాళ్లకి ఎటువంటి నష్టపరిహారం ఇవ్వలేదు గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు. మేము కోరేది మిమ్మల్ని ఒక్కటే. మీరు ఆ లక్షా అరవై వేల టిక్కీలకు కూడా కాంపెన్సేషన్ ప్రభుత్వ పరంగా ఇచ్చేయండి. ఇన్సూరెన్స్ క్లెయిమ్స్ సంవత్సరం పైన మూడు నెలలు అయినా కూడా ఇన్సూరెన్స్ క్లెయిమ్స్ ఇవాళ్టివరకు సెటిల్ అయిన పరిస్థితి లేదు కాబట్టి, ఆ లక్షా అరవై వేల టిక్కీలకు ప్రభుత్వం నుంచి ఇప్పించి, గౌరవ ముఖ్యమంత్రి గారూ.. మీకు చేతులు జోడించి వేడుకుంటున్నాము. మీ యొక్క ఉదారతను, మీ యొక్క విశాల హృదయాన్ని, మీ యొక్క మానవతను చాటుకుని ఆ లక్షా అరవై వేల టిక్కీలకి కాంపెన్సేషన్ ఏదైతే ఇవ్వాల్సిన అవసరముందో, వాళ్లకి దయచేసి ఇప్పించండి. ఈ గుండె మీద చెయ్యేసుకుని నేను చెబుతున్నాను. నేను చెప్పిన మాటల్లో ఏదైనా తప్పుగనుక వుంటే, ఇక్కడికిక్కడే నా యొక్క రిసిగ్నేషన్ స్పీకరు గారికి ఇచ్చేసి ఈ సభ నుంచి నేను బయటకు వెళ్లిపోతాను. దానికి కట్టుబడి వున్నాను. మీరు అక్కడ నిల్చొని చెప్పిన మాటకు మీరు కట్టుబడి వున్నారా? కాబట్టి, దయచేసి ఆ లక్షా అరవై వేల మంది ఎవరైతే వున్నారో, ఇంకొకటి అధ్యక్షా.. ఎందుకంటే, ఈ లక్షా అరవై వేల మందిని ట్రేడర్స్‌గా, కమీషన్ ఏజెంట్స్ ఇవ్వాలని, వాళ్లదే బాధ్యతని చెప్పారు తప్పితే, ప్రభుత్వం డబ్బులు ఇవ్వలేదనేది గుర్తుపెట్టుకోవాలి. ఆ లక్షా అరవై వేల మందికి సంబంధించిన రైతుల యొక్క వివరాలు కూడా ఇవాళ ఇన్సూరెన్స్ ఏజెన్సీకి మార్కెట్ కమిటీ వాళ్లు ఇవ్వలేదు. కాబట్టి, ఆ యొక్క వివరాలు ఏవైతే వున్నాయో... ముఖ్యమంత్రి గారూ... నవ్వడం కాదు, దయచేసి మిమ్మల్ని కోరుతున్నాను, ఇది మా జిల్లా మిర్చి రైతుల యొక్క ఆవేదన. అది గుర్తుపెట్టుకోవాలని కోరుతున్నాను.

(మైకు కట్ చేయబడింది)

మా రైతులు ఏడుస్తున్నారు, రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మీరు అక్కడ నుంచి చెప్పిన మాటకు కట్టుబడి వున్నారా, లేరా అనేది చెప్పమని డిమాండ్ చేస్తున్నాను. (మైకు లేకుండా)

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్ కూర్చోండి..

శ్రీ సి. దామోదర రాజనరసింహ : అధ్యక్షా... అధ్యక్షా...

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

అధ్యక్షా, ప్రభుత్వం కొన్ని నియమ, నిబంధనలకు అనుగుణంగానే పనిచేస్తుంది. నా ప్రైవేట్ ప్రాపర్టీయే గాని, నాకు సంబంధించిన వ్యాపారమే గాని, నా ఇల్లు తగలబడిపోయినా, నాకు ఆస్థి నష్టమైనా ముఖ్యమంత్రి గారు దీనికి బాధ్యత వహించాలి, ముఖ్యమంత్రి గారే నష్టపరిహారం చెల్లించాలంటే అది సబబు కాదు. మేము మాట్లాడుతున్నది రైతుల విషయమే అధ్యక్షా. ఆనాడు గౌరవ ముఖ్యమంత్రి గారు స్పష్టంగా తెలియజేసారు. ఏ రైతుకైతే ఎలిజిబిలిటీ వున్నదో, ఏ రైతుకైతే ఎలిజిబిలిటీతో అవసరమున్నదో, ఆ రైతుని గుర్తించి వారికి ఖచ్చితంగా పైసాపైసా నష్టపరిహారం చెల్లిస్తామని చెప్పి ఆనాడు గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రకటించారు. ఇవాళ

రెండు లక్షల యాభై ఒక్క వేల ఈ బస్తాలకు సంబంధించి కొనుగోలుదార్లు, పర్చేజర్స్, కమీషన్ ఏజెంట్లు, దానికి తోడు రైతులు. ప్రధానంగా ఇవాళ ప్రభుత్వం రక్షించుకున్నది రైతులనే అధ్యక్షా. ఏ రైతుల యొక్క క్రయవిక్రయాలు జరగలేదో, ఆ రైతులని ఈ లెడ్జర్ల ద్వారా ఇన్‌గేట్, ఔట్‌గేట్ ద్వారా గుర్తించడం జరిగింది. ఇంకా క్లైయిమ్స్ కొనసాగుతూనే వున్నాయి. గుంటూరు జిల్లాకు సంబంధించిన ఇంకా నాలుగు మండలాల్లో క్లైయిమ్స్ కొనసాగుతున్నాయి. ఆ క్లైయిమ్స్ కలెక్టర్ గారు ఎంటర్‌టైన్ చేస్తున్నారు. రేపు ప్రాసెస్ అయిన తరువాత, ప్రభుత్వానికి వచ్చిన తరువాత ప్రతి ఒక్క రైతుకి నష్టపరిహారం ఎవరికైతే అర్హత వుందో, వారికి నష్టపరిహారం చెల్లిస్తామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ గౌ. సభ్యులు శ్రీ డి. నరేంద్ర కుమార్ గారు తమ స్థానం వద్ద నిలబడి మాట్లాడేందుకు తనకు అవకాశం కల్పించాలని పట్టుబట్టారు)

MR. SPEAKER : Q.No. 304, Minister for Revenue…………

(ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ. సభ్యులు తమకు మాట్లాడేందుకు అవకాశమివ్వాలని పటుబట్టడంతో అంతరాయం)

శ్రీ డి. నరేంద్ర కుమార్ : సార్, సభా లేకపోతే ఏంటి సార్ ఇది? (మైకు లేకుండా)

MR. SPEAKER : You had enough.

(అంతరాయం)

All of you, please sit down. Take your seats. See, the Question is over. You have asked whatever you want and the Government has replied whatever they thought is correct. One minute please. If you want to protest, I will give you opportunity to protest. But you should not go into details. You should not go into the subject again. If you want to protest, yes you can. ఎమ్మెల్యే గారు కూర్చోండి..

శ్రీ డి. నరేంద్ర కుమార్ : స్పీకర్ సార్.. తమరు మా రెస్క్యూకి రావాలి. ఎందుకంటే నేను కోరుతున్నాను. ఒకటి క్లారిఫై చేయమని అడుగుతున్నాను....

మిస్టర్ స్పీకర్ : చూడండి నరేంద్ర గారూ.. You had a discussion. మీరు కరెక్టు అనుకున్నది మీరు అడిగారు. గవర్నమెంట్ దానికి సంబంధించి కరెక్టు అనుకున్న ఆన్సర్ ఇచ్చారు. See, the Question is over. ప్రొటెస్ట్ వరకు, I will allow you.

శ్రీ డి. నరేంద్ర కుమార్ : చివరన ఒక క్లారిఫికేషన్ సార్. What is the Government Sir? ముఖ్యమంత్రి గారొకటి, మంత్రి గారొకటైతే కాదు గదా సార్! ముఖ్యమంత్రి గారు సభా నాయకుడు సార్. ఆయన చెప్పే ప్రతిమాటకి ఒక విలువుంటుంది. మాట్లాడే ప్రతి మాటకీ విలువుంటుంది. గౌరవనీయ ముఖ్యమంత్రి గారు అక్కడ నిల్చొని ఒక మాట చెప్పారు, మంత్రి గారొక సమాధానం చెప్పారు. గవర్నమెంట్ అంటే ముఖ్యమంత్రిది ఒక మాట, మంత్రి గారిది ఒక మాటగా భావించాలా సార్ మేము?

ఉ.10.20

మిస్టర్ స్పీకర్ : మీరు ప్రొటెస్ట్‌లోకి రండి.

శ్రీ డి.నరేంద్ర కుమార్ : ఇప్పటికి కూడా మేం ముఖ్యమంత్రిగారిని కోరేదేమిటంటే, మంత్రిగారు చెబుతున్నారు, లక్షా అరవై నాలుగు వేల టిక్కీలు అవి కమీషన్ ఏజంట్స్‌వని, మార్కెట్ యార్డ్‌లోకి తెచ్చిన తరువాత..

మిస్టర్ స్పీకర్ : నరేంద్రగారూ.. నేను ఈ క్వశ్చన్‌కి మధ్యలో వచ్చాను. మినిష్టర్‌గారు చెప్పిందేమిటంటే, రైతులకు సబంధించి 90 వేల టిక్కీలకు ఎంతో ఇచ్చామూ.. మిగతాది కలెక్టర్ దగ్గర ప్రోసెస్‌లో ఉంది, క్లెయిమ్స్ లేటుగా వచ్చాయి, వెరిఫికేషన్ జరుగుతుంది, It is continuing అని చెప్పారు. That is what he said. So, దాని పైన మీ ప్రొటెస్ట్ ఏమైనా ఉంటే చెప్పండి. Then I will ask the Minister……

శ్రీ డి.నరేంద్ర కుమార్ : అధ్యక్షా, మా ప్రొటెస్ట్ ఎందుకంటే, ముఖ్యమంత్రిగారేమో.. ఈ రెండు లక్షల 54 వేల టిక్కీలకీ చాలాఉదారహృదయంతో మేం డబ్బులిచ్చామని చెప్పి ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు. మంత్రిగారేమో..

డా .వై.ఎస్.రాజశేఖర రెడ్డి : ఒక నిమిషం నరేంద్రగారు.. మళ్లీ క్లారిఫై చేస్తాను. నేను ఏమి చెప్పానంటే, రైతులకు సంబంధించిన బస్తాలకు మేం డబ్బిచ్చే ఏర్పాట్లు చేస్తున్నాం. రైతులకు కమీషన్ ఏజెంటు ఏమైనా ఇవ్వాల్సి వస్తే గనుక వాటికి మాకు సంబంధం ఉండదు. కమీషన్ ఏజెంట్లకు సబంధించి, బేసిక్‌గా కమీషన్ ఏజెంట్లు వ్యాపారం చేసుకుంటాడండీ.. కమీషన్ ఏజెంటు వ్యాపారం చేసుకున్నప్పుడు, నరేంద్రనే ఒక వ్యాపారస్తుడు అనుకున్నాం for argument sake. మీరు ఏదైనా కొంత రైతుల దగ్గరనో ఇంకొకరి దగ్గరనో కొని, మీ దగ్గర ఉంచుకుంటే.. అది మీ సరుకు అవుతుంది. మీకు రైతుకు ఉన్న పద్ధతి వేరు. కాని ఎక్కడైతే, ఇది కూడా చాలా క్లియర్‌గా చెప్పినాం, రైతులకు సంబధించి ఏవైతే ఇవ్వాల్నో, రైతులకు సంబంధించి బస్తాలు ఏవైతే పోయినయో.. వాళ్లకిచ్చే ఏర్పాటు ఆల్‌రెడీ చేశాం. కమీషన్ ఏజెంట్లకు సంబంధించి ఆరోజు కూడా మేం చెప్పిందేమిటంటే, మీరు వార్త పత్రికలలో చూస్తే కూడా మీకు తెలుస్తుంది. ఆ రోజు నేను చెప్పిందేమిటంటే, వాళ్లకు ఏదైనా నష్టాలు వచ్చుంటే.. ఆ నష్టాలను పూడ్చడానికి ఏదైనా బ్యాంకుల నుంచి అదనంగా రుణాలు ఇప్పించండీ.. వాళ్లకు వచ్చే కమీషన్ ఏదైనా కొంత పెంచే ఏర్పాట్లు చేయించండీ.. వాళ్లు కూడా బ్రతకాల్సిన వాళ్లే, వాళ్లకు కూడా ఒకటేసారి ఎక్కువ నష్టం వస్తే ఇబ్బంది పడతారు అని చెప్పి అన్నాం. ఇప్పుడు వ్యాపారస్తులకు వచ్చిన నష్టాలు.. వాళ్లకు సంబంధించిన ఇన్సూరెన్స్ చేసుకోవాలి వాళ్లు, ఇన్సూరెన్స్ చేసుకున్న వాళ్లకు సమస్య లేదు. కొంతమంది ఇన్సూరెన్స్ చేసుకున్నారు, వాళ్లకు ఇన్సూరెన్స్‌లో కూడా డబ్బులొచ్చినాయి. ఎవరైనా ఇన్సూరెన్స్ చేసుకోలేని వాళ్లుంటే, అటువంటి వాళ్లకు లేదూ ఏదైనా వాళ్లకు బ్యాంకుల నుండి రుణాలు ఇప్పించడమో.. లేకపోతే వాళ్లకు ఫ్యూచర్లో దానికి సంబంధించిన కమీషన్ కొంత పెంచడమో.. ఏదో ఒకటి చేసి వాళ్లు కూడా నిలబడటానికి అవకాశమివ్వండని ఆరోజు నేను చెప్పాను. ఆరోజు వార్త పత్రికలలో కూడా వచ్చిందది, మీరు దయచేసి చెకప్ చేసుకోండి. రైతులకు సంబంధించి ఎవైతే బాకీలున్నాయో.. బకాయిలున్నాయో.. అవి టోటల్‌గా ఇవ్వడం జరిగింది. రూ.11 కోట్లు ఇవ్వడం జరిగింది. ఒక్కసారైనా కనాలెడ్జ్ చేశారండీ.. ఆ రూ.11 కోట్లు ఇచ్చారని, ఈరోజే ఇంతసేపు మాట్లాడారు కాద మీరు, గవర్నమెంట్ రూ.11

కోట్ల పేమెంటు ఇచ్చిందీ.. అని ఒక్కమాట మాట్లాడారా? మీరు అటువంటి మంచిని గురించి మాట్లాడితే మాకు చేతకాదు, మేం మాట్లాడకూడదు అనుకుంటాం, నేనేంచేయాలి దానికి.

(ఈ సందర్భంలో గౌరవ ప్రధాన ప్రతిపక్ష సభ్యుల నుండి సభకు అంతరాయం)

శ్రీ డి.నరేంద్ర కుమార్ : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు కాసేపు నన్నే వ్యాపారస్తుడు అనుకోమన్నారు సార్.. కాసేపు నేనే వ్యారస్తుడ్ని అనుకుంటే.. రైతు.. గుంటూరు మార్కెట్ యార్డ్‌లో జరిగేదేమిటి సార్?

మిస్టర్ స్పీకర్ : కంక్లూడ్ చెయ్యండి.

శ్రీ డి.నరేంద్ర కుమార్ : నేను కమీషన్ ఏజెంటునైతే రైతు తెచ్చి నా ఏజెంట్‌గా నా దగ్గర తన సరుకును పెడితే, నేను అమ్మించడం వరకే నా బాధ్యత, నా కమీషన్ నేను తీసుకుంటాను, కాని, అమ్మేవరకు ఆ సరుకు ఎవరిది సార్.. రైతుదే, రైతు చేతికి డబ్బు వచ్చేవరకు అది రైతుదే.. కమీషన్ ఏజెంట్‌గా నా కమీషన్ నేను తీసుకొని వెళ్లిపోతాను. అంతేగాని, ఇక్కడ జరిగిన న ష్టం రైతుకు కాదనే విధంగా గౌరవనీయ ముఖ్యమంత్రిగారు మాట్లాడటం కరెక్ట్ కాదు. రెండవది, ముఖ్యమంత్రిగారు ఏం చెబుతున్నారు, మంత్రిగారు చెబితే, ఇన్సూరెన్స్ డబ్బులొచ్చినాయని చెబుతున్నారు. నేను ముఖ్యమంత్రిగారు మిమ్మల్ని కోరేది, ఈ ఇన్సిడెంట్‌లో ఒక్క రైతుకన్నా ఇన్సూరెన్స్ డబ్బులొచ్చినయోమో చెప్పండి. ఎందుకు ఈ ఇష్యూలో తప్పుత్రోవ పట్టిస్తున్నారో మాకర్థంకావడంలేదు.

మిస్టర్ స్పీకర్ : కంక్లూడ్ చెయ్యండి.

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి : రైతుకు కాదు ఇన్సూరెన్స్ డబ్బులొచ్చింది. కమీషన్ ఏజెంట్లకు, ట్రేడర్స్‌కు వాళ్లకొచ్చాయి. ట్రేడర్సుకు వ్యాపారస్తులకొచ్చాయి తప్ప, రైతులకొచ్చాయని అన్నామా, రైతులకు అటువంటివి లేవు కాబట్టే రైతులకు మేం ఇచ్చాం. ఇప్పుడు వ్యాపారం చేస్తున్నారు నరేంద్రా.. వ్యాపారం చేస్తున్న వాళ్ళు, వాళ్ల చట్ట ప్రకారం ఇన్సూరెన్స్ చేంచుకోవాల్సిన అవసరముంటే, వాళ్లు ఎందుకు చేయించుకోలేదు. ఒక వేళ్ల చేయించుకోలేదు నష్టపోయారు, ఆ నష్టపోయిన దానికి ఫ్యూచర్లో వాళ్లకేదైనా రుణాలిప్పించడమో.. లేకపోతే.. వాళ్లకు సంబంధించిన కమీషన్ పెంచడమో.. ఏదైనా ఇచ్చే ఏర్పాటు, మళ్లా ఆ రుణాలు తీర్చుకునే మేరకు కొంచెం కమీషన్ పెంచమని ఏర్పాట్లు చేశామండీ..

శ్రీ డి.నరేంద్ర కుమార్ : నేను పదే పదే కోరేదేమిటంటే.. మా రైతులకు న్యాయం చేస్తారేమోనని కోరుతున్నాను.

(అంతరాయం)

MR.SPEAKER: Narendra garu, I think we had enough discussion. Now we will go to the next subject.

(ఈ సందర్భంలో గౌరవ సభ్యులు శ్రీ డి.నరేంద్ర కుమార్ గారు తమకు అవకాశమివ్వాల్సిందిగా గౌరవ సభాపతిగారిని అభ్యర్థించసాగారు)

MR.SPEAKER: Yes, Narendra garu……...

శ్రీ డి.నరేంద్ర కుమార్ : నేను ఇప్పటికైనా కోరుతున్నది ఒక్కటే, కమీషన్ ఏజెంట్లు ఇన్సూరెన్స్ చేశారు అధ్యక్షా, ఇంతవరకు మార్కెట్ కమిటీ ఆ రికార్డ్స్ ఇవ్వనందు వలన ఇన్సూరెన్స్ రాలేదు. ఎందుకంటే, మార్కెట్ కమిటీ వాళ్లు గనుక ఇన్సూరెన్స్ వారికి ఆ తగలబడి పోయిన మిర్చి వివరాలు ఇచ్చుంటే, ఈ లక్షా 64 వేల మంది రైతులకు కూడా ఎంతో కొంత ఇన్సూరెన్స్ వచ్చేది. ఇంకొక విషయం, ముఖ్యమంత్రిగారు ఉదారంగా రూ.11 కోట్లు ఇచ్చారని, ఇచ్చారని నేను ఇందాక చెప్పాను, ఆ 11 కోట్లు కూడా, దానిలో చివరికి రైతు యొక్క నష్టపరిహారం కూడా దోచుకునే గద్దలు తయారైనయంటే మండలాల్లో, శవల్యాపురం మండలంలో రూ.80 లక్షలు, బొల్లాపల్లిలో రూ.80 లక్షలు కోట్ల రూపాయలు manipulation చేస్తున్నారు. నేను కోరుతున్నాను ఎప్పటిలోగా రైతులకు ఇన్సూరెన్స్ ఇప్పిస్తారో చెప్పండి.

( ఈ సందర్భంలో ఇరుపక్షల గౌరవ సభ్యుల నుండి సభకు అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : ఎలాబరేట్‌గా డిస్కషన్ అయ్యింది. We had elaborate discussion. It's enough.

(అంతరాయం కొనసాగింది)

శ్రీ సి. దామోదర రాజనరసింహ : అధ్యక్షా, గౌరవ సభ్యులు రైతుల సంక్షేమం గురించి వారు ప్రస్తావించారా? లేక కమీషన్ ఏజెంట్స్ గురించి వారు ప్రస్తావించారా? అనేది ఒకటి అర్థం కాలేదు.

(ఈ సందర్భంలో గౌరవ సభ్యులు శ్రీ డి.నరేంద్ర కుమార్ వారి స్థానంలో నిలబడి మరియు శ్రీ జివిఎన్ఆర్. ఆంజనేయులు గారు తమ స్థానాన్ని విడిచి ముందుకు వచ్చి సభకు అంతరాయం కలిగించ సాగారు)

కమీషన్ ఏజెంట్సేగానీ.. కొనుగోలు దారులేగానీ.. రైతులేగానీ.. ప్రభుత్వం ఏ రైతులకైతే క్రయవిక్రయాలు జరగలేదో, ఆ రైతులను ఆదుకోవాలని, ప్రతి బ్యాగుకు నష్టపరిహారం చెల్లించాలనే, ఒక అంశాన్ని దాని పైన రూ.11 కోట్ల పై చిలుకు రిలీజ్ చేసింది. ఇకపోతే మిగతా బ్యాగులకు సంబంధించి కమీషన్ ఏజెంట్లేగాని, కొనుగోలు దారులేగానీ ప్రతి కమీషన్ ఏజెంటూ.. ఇన్సూరెన్స్ ద్వారా నష్టపరిహారం తీసుకుంటాడు. గౌరవ సభ్యులు ఏమంటున్నారంటే ప్రతీ రైతుకు చెల్లించాలంటున్నారు, అర్హత ఉన్న ప్రతి రైతుకు చెల్లించాము. ఇంకా అక్కడ క్లైంసు కొనసాగుతున్నాయి, ఆ క్లైంసు కూడా ప్రాసెస్ చేసిన తరువాత, అది కూడా చెల్లిస్తామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాం. ఇకపోతే, బోగస్ రైతులకు ఇచ్చామని చెబుతున్నారు, ఏ మండలంలోనైనా ఏ బోగస్ రైతు ఉన్నా.. ప్రతి బోగస్ రైతు పైన ఎంక్వారీ చేయించి, ఆర్ఆర్ యాక్ట్ క్రింద రికవరీ చేస్తామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

(అంతరాయం కొనసాగింది)

మిస్టర్ స్పీకర్ : క్వశ్చన్ నెం.304.....

శ్రీ డి.నరేంద్ర కుమార్ : ఎంక్వారీ చేశారు రిపోర్టులు పెండింగులో ఉన్నాయి. వాళ్ల వివరాలు ఇవ్వమనండి అధ్యక్షా.....

(అంతరాయం కొనసాగింది)

ఉ 10.30

MR. SPEAKER: That is enough. You can not have your question answered while not allowing other questions. It is not proper. You are disturbing the House. You are clinching away the right of other Members.

( అంతరాయం )

**గ్రామ రెవిన్యూ అధికారులకు పంఛను పథకం**

ప్రశ్న నెం.237(304)

శ్రీ ఎన్. శేషారెడ్డి (అనపర్తి)– గౌరవనీయులైన రెవెన్యూ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) దీర్ఘకాలంగా రెవెన్యూ శాఖ నియంత్రణ క్రింద పనిచేస్తున్న గ్రామీణ రెవెన్యూ అధికారులకు పింఛను పథకాన్ని వర్తింపజేయడానికి ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన వుందా;

(ఆ) అయితే, దానిని ఎప్పటిలోగా అమలుపరుస్తారు?

**రెవెన్యూ, సహాయ, పునరావాస శాఖ మంత్రి ( శ్రీ ధర్మాన ప్రసాదరావు ):**

(అ) అవునండీ.

(ఆ) ఈ ప్రతిపాదన సాధ్యాసాధ్యతలను పరిశీలించడానికి వివిధ కేడర్లలో గ్రామీణ రెవెన్యూ అధికారులు గతంలో చేసిన సర్వీసు వివరాలను పొందడమయింది. ఈ ప్రతిపాదనపై ఒక నిర్ణయాన్ని సుమారు 3 నెలల కాలంలో తీసుకునే అవకాశముంది.

శ్రీ ఎన్. శేషారెడ్డి ః అధ్యక్షా, గ్రామీణ వ్యవస్థ ప్రధానంగా వున్నటువంటి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో ఈ విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్‌ల పాత్ర చాలా ఎక్కువగా వుంటుంది. విలేజ్ రెవెన్యూ వ్యవస్థ కనుక కరెక్ట్‌గా వున్నట్లయితే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా వుంటుంది. యన్.టి. రామారావు గారి హయాంలో ఏవో కొన్ని కారణాలు పెట్టుకొని ఆనాడు కరణం, మున్సుబులను పూర్తిగా తొలగించినందున గ్రామీణ వ్యవస్థ భ్రష్టు పట్టిన మాట వాస్తవమే. అయితే ఆ తరువాత..

( తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు సభా కార్యక్రమములకు అంతరాయం కలుగజేయసాగారు )

MR. SPEAKER: Please take your seats.

(Interruptions continued)

శ్రీ ఎన్. శేషారెడ్డి ః అధ్యక్షా, ఆనాడు యన్.టి. రామారావు గారు ఒక్క కలం పోటుతో మున్సుబ్, కరణాల వ్యవస్థను రద్దుపరచినందున రెవెన్యూ వ్యవస్థ అంతా అస్థవ్యవస్థంగా మారిన మాట వాస్తవమే. ఆ తరువాత రాజశేఖర రెడ్డి గారు .......

( తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు స్పీకరు గారి పోడియంను చుట్టుముట్టి సభాకార్యక్రమములకు అంతరాయం కలుగజేయసాగారు )

MR. SPEAKER: Remaining questions slated in agenda deemed to have been answered(**అనుబంధము-1**)

MR. SPEAKER : Tea Break for 10 minutes.

**(The House then adjourned at 10-32 AM for Tea Break for ten minutes)**

(టీ విరామానంతరం సభ ఉదయం గం.10.55 ని.లకు సమావేశమైనది. గౌరవ ఉప సభాపతి గారు అధ్యక్ష స్థానంలో వున్నారు.)

MR.DEPUTY SPEAKER: All the Papers are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షము నందు ఉంచబడిన పత్రములు

A copy in each of the Auditor's Report of the Andhra Pradesh Infrastructure Authority for the years 2005-2006, 2006-2007 and 2007-2008 as required under Rule 13(4) of the Andhra Pradesh Infrastructure Development Enabling (Terms and Conditions etc., of the Members of the Infrastructure Authority) Rules, 2003 along with reasons for delay.

MR.DEPUTY SPEAKER: All the Reports of the Committees are deemed to have been laid on the Table of the House.

## కమిటీల నివేదికలు సమర్పణ

A copy of the Second Report of the Committee on Wild Life and Environment Protection on "the utilization of Organic and Bio-fertilizers", which was presented to the then Hon'ble Speaker on 12.05.2009, under Direction No. 42 (vi) issued by the Speaker.

A copy of the Report of the House Committee on irregularities in Republic Forge Company, which presented to the then Hon'ble Speaker on 28.02.2-009, under Direction No. 42(vi) issued by the Speaker.

(చీఫ్ విప్, శ్రీ మల్లు భట్టివిక్రమార్క గారు నిలబడి ప్రివిలేజ్ నోటీస్ ఇచ్చిన అంశం గురించి అడగ్గా)

MR.DEPUTY SPEAKER: Yes, Bhatti Vikramarka garu,

శ్రీ మల్లు భట్టి విక్రమార్క(మధుర): అధ్యక్షా, అండర్ రూల్ 168 ప్రకారం, గౌరవ సభాపతిని అవమానపరుస్తూ, సభలో వున్నటువంటి కొంత మంది గౌరవ సభ్యులు మాట్లాడినటువంటి విధానం గురించి సభాపతి యొక్క గౌరవాన్ని కించపరుస్తూ బయట మాట్లాడిన విధానం గురించి నేను ప్రివిలేజ్ నోటీస్‌ను గౌరవ సభాపతి గారికి అందజేయడం జరిగింది. ఈ విషయమై ముఖ్యంగా గౌరవ సభ్యుడు, శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు గారు ప్రెస్ కాన్ఫరెన్స్‌లో సభ బయట, ''ఇంత అసమర్థ స్పీకర్‌ను చూడలేదనే వ్యాఖ్య, అసెంబ్లీని పోలీస్ రాజ్యంగా మార్చిన ఘనత ఈ స్పీకర్‌దే, స్పీకర్ మొండి వైఖరిని వీడాలి'' అని చెప్పి వారు మాట్లాడారు. దీనికి సంబంధించి నేను అవసరమైతే, అధ్యక్షా, మీ పర్మిషన్‌తో గౌరవ స్పీకర్‌గారిని ఏ విధంగా గౌరవించాలనేటటువంటి విషయం కూడా పుస్తకంలో వున్నది. నేను ఒక్కసారి దీన్ని మీ పర్మిషన్‌తో సభలో చదివి వినిపిస్తాను.

MR.DEPUTY SPEAKER: Bhatti garu, let me advise you. The petition is under consideration by the Speaker. Speaker will give a Ruling on that. Probably it may be referred to the Committee. You just wait for Speaker's direction on it.

(Interruptions from the Opposition Party Members)

Sri Mallu Bhatti Vikramarka: ''Members can't criticise The Hon'ble Speaker directly or indirectly in side or out side the House.

(Interruptions from the Opposition Party Members)

అధ్యక్షా, ఇది గౌరవ సభాపతికి, ఈ సభకు సంబంధించినటువంటి అంశం. మిమ్మల్ని అగౌరవపరిచే విధంగా మాట్లాడితే మొత్తం సభనే అగౌరవపర్చినట్టుగా భావించవలసివస్తుంది. పుస్తకంలో చాలా స్పష్టంగా కూడా చెప్పడం జరిగింది. రూల్‌ను గురించి నేను ఇప్పుడే స్పష్టంగా చదివి వినిపించడం జరిగింది.

దయచేసి ఇటువంటి ప్రిసిడెంట్స్ సభలో జరుగకుండా కట్టడి చేసుకోవాల్సినటువంటి అవసరం, సభా గౌరవాన్ని పెంచుకోవాల్సినటువంటి అవసరం గౌరవ సభ్యులు, సీనియర్స్ మరీ ముఖ్యంగా శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు గారి లాంటి వాళ్లు తెలుసుకోవాల్సినటువంటి అవసరం కూడా వుంది. దీని గురించి తప్పనిసరిగా మీరు...........

(ప్రతిపక్షపార్టీ సభ్యుడైన శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు గారు నిలబడి మాట్లాడుతుండగా)

MR. DEPUTY SPEAKER: I have already told you. It is under active consideration of the Speaker. Please sit down. He will make a decision. You have probably not heard Mr. Muddu Krishnama Naidu garu. What he has referred here is that he had already given a Petition on 26th of August. Please sit down.

## స్వల్ప వ్యవధి ప్రశ్న

## నాంపల్లి వద్దనున్న అన్నెస్-ఉల్-గుర్బ అనాథాశ్రయాన్ని వక్ఫ్ బోర్డుకు బదిలీ చేయుట

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 240-B(492-వి)

Sarvasri Akbaruddin Owaisi (Chandrayanagutta),Mumtaz Ahmed Khan,Mohd (Yakutpura). Muqtada Khan(Karwan),Mohd. VirasatRasool Khan(Nampally),Syed Ahmed Pasha Quadri(Charminar),Mohd. Moazam Khan(Bahadurpura), Ahmed Bin Abdullah Balala(Malakpet) - Will the Minister for Minorities Welfare, P.EDN., SSA & LIB., be pleased to state:

a) whether the Anees-Ul-Gurba Orphanage situated at Nampally, Hyderabad is a Wakf property or Hindu Endowment property;

b) whether it is a fact that the said Orphanage is under the unauthorized occupation and control of the Endowment Department?

c) Whether it is also a fact that the Hon'ble Chief Minister has also given consent in the concerned file pertaining to transfer of the said orphanage to Wakf Board from Endowment Department; and

d) The action taken by the Government in this regard?

MINISTER FOR MINORITIES WELFARE (SRI AHAMADULLAH MOHAMMAD SYED):

a) Anees-UL-Gurba is a secular public charitable institution. As per the Muntakab, Anees-Ul-Gurba is endowed with the object of protection of educational and maintenance of orphanage of boys and girls of all the Community. In G.O.Ms.No. 31, Revenue (Endts.II) Dept., dt. 6.1.79, registration of Anees-UL-Gurba was cancelled from the Book of Endowment and notified as Wakf Institution.

b) The administration of the Institution is with the Endowment Dept., since 1959.

c) Yes, Sir. Hon'ble Chief Minister has ordered in the file transferring the Organization and Management to the Wakf Board.

d) At the time of issue of order, it was decided that the list of posts/staff of the orphanage is to be included in the Government Order, ordering the transfer of the institution. Revenue (Endowments) Dept., were requested to furnish the information on 30.07.2007. Thereafter they have been constantly reminded. On receipt of information, the transfer orders will be issued.

SRI AKBARUDDIN OWAISI: Mr.Deputy Speaker Sir,...........

یسی: جناب ڈپٹی اسپیکر صاحب! منسٹر صاحب کے جواب میں ساری چیزیں آگئی ہیں کہ یہ انیس الغربا یتیم بچوں کا
ب! یہ مسئلہ 1979ء سے pending ہے۔ میں نے اسمبلی میں یہ مسئلہ اٹھایا جس کے بعد چیف منسٹر صاحب
ں کئے کہ یہ ادارہ انڈومنٹس ڈپارٹمنٹ سے وقف بورڈ کو ٹرانسفر کیا جائے۔ لیکن اب انڈومنٹس والے کہتے ہیں کہ ایک
فر کریں گے۔ یہ صرف اس وجہ سے ہے کہ یہ رمضان کا مہینہ ہے، اور رمضان میں زکوۃ کا بہت سا پیسہ آتا ہے۔
یک فریضہ ہے جو ہر مالدار مسلمان غریبوں کے لئے اللہ کے نام پر دیتا ہے۔ تو اس میں کافی پیسہ آتا ہے، جو انڈومنٹس
و کر رہے ہیں۔ میں صرف آپ کے ذریعہ منسٹر صاحب سے کہوں گا کہ وہ آپ کی منسٹری کی طرف سے، پرنسپل سیکریٹری
رف سے ایک لیٹر possession hand over کرنے کے لئے، اور ایک لیٹر وقف بورڈ کو
possession کرنے کے لئے لکھیں۔ اس کے ذریعہ سے 1979ء سے جو long-pending issue
ے گا۔

نویر: جواب سے سب واضح ہے، جی منسٹر صاحب!

ر: ڈپٹی اسپیکر صاحب! جس طرح سے Hon'ble Member نے کہا، ایک لیٹر انڈومنٹس اور وقف بورڈ کو لکھ کر
as early as possible ایک مہینہ کے اندر انڈومنٹس ڈپارٹمنٹ سے ٹیک اوور کر کے وقف بورڈ کو ٹرانسفر کر دیتا

## అర్జీల సమర్పణ

శ్రీమతి కాండ్రు కమల: అధ్యక్షా, 1950వ సంవత్సరంలో రెండు కొండల నడుమ ఎంతో ఆహ్లాదకర వాతావరణంలో 180 పడకలతో మంగళగిరిలో టి.బి.సి................

ఉ.11.00

శ్రీమతి కాండ్రు కమల(మంగళగిరి): అధ్యక్షా, 1950 సంవత్సరంలో రెండు కొండల నడుమ ఆహ్లాదకరమైన వాతావరణంలో 180 పడకలతో మంగళగిరిలో టి.బి. శానిటోరియం అనే పేరుతో ఒక హాస్పటల్ ప్రారంభించారు. ఈ హాస్పటల్‌ను విజయవాడ సిద్దార్ధా మెడికల్ కాలేజికి అనుబంధ హాస్పటల్‌గా మార్చివేశారు. దానివల్ల హాస్పటల్ వాళ్లు సరిగా పట్టించుకోక నిర్వీర్యం అయిపోయి పేద ప్రజలకు వైద్య సేవలు అందించడానికి వీలు లేకుండా పోయింది. అందుకని ఈ మెడికల్ కాలేజి వారి ఆధ్వర్యం నుంచి గవర్నమెంటు వారు దానిని హ్యాండ్‌ఓవర్ చేసుకోవలసిందిగా కోరుతు పిటిషన్ ఇస్తున్నాను.

(పిటిషన్ గౌరవ ఉపసభాపతికి పంపడం జరిగింది)

శ్రీ కె. వెంకట రామిరెడ్డి(ధర్మవరం): అధ్య క్షా, అనంతపురం జిల్లాలో హిందూపురం, ధర్మవరంలలో పవర్‌లూమ్స్‌కి చేనేతలకు జరిగిన ఒక ధర్నాకు సంబంధించి 2005-2006లో కొన్ని కేసులు రిజిస్టర్ చేయడం జరిగింది. అప్పుడు మొత్తం 12 కేసులు రిజిస్టర్ చేసినారు. దానిలో భాగంగా 6 కేసులు అసెంబ్లీలో ప్రస్తావించినప్పుడు తీసివేయడం జరిగింది. ఇంకా 6 కేసులు, కొన్ని టెక్నికల్ ప్రాబ్లమ్స్‌తో అలాగే వుండిపోయాయి. దానివల్ల చాలా ఇబ్బందికరమైన వాతావరణం వున్నది. పవర్ లూమ్స్ కంట్రోల్ చేసుకోడానికి కేవలం 11 రకాల చీరలకు మాత్రమే తయారు చేయాలని చెప్పి చేనేత చట్టం వున్నది. అదే విధంగా పవర్‌లూమ్స్ ఎక్కువ ఉత్పత్తి కావడంతో ధర్మవరం, హిందూపూర్‌లలో వున్న వారికి చాలా ఇబ్బందికరమైన పరిస్థితి. పవర్‌లూమ్స్ సంబంధించిన విజిలెన్సు ఎన్‌ఫోర్సుమెంటు ఆఫీసు తిరుపతిలో వున్నది. అక్కడ పెద్దగా అవసరం లేదు, దానిని అనంతపురం జిల్లాకు మార్చవలసిందిగా కోరుతున్నాను.

(పిటిషన్ గౌరవ ఉపసభాపతికి పంపడం జరిగింది)

శ్రీ ఎ.రేవంత్‌రెడ్డి: అధ్యక్షా, హైద్రాబాదులో హైద్రాబాదు గోల్ఫ్‌క్లబ్‌ను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసి కొత్త క్రీడాకారులను ఎన్‌కరేజ్‌మెంటు చేయవలసిందిగా కోరుతున్నాను. గోల్ఫ క్లబ్‌లో మెంబర్‌షిప్ కాని డెవలప్‌మెంటు యాక్టివిటీస్ కాని ఎన్వైరన్‌మెంటు విషయంలో సరైన విధానాలు పాటించడం లేదని నా దృష్టికి వచ్చింది ఈ పిటీషన్ మీకు పంపిస్తున్నాను.

(పిటిషన్ గౌరవ ఉపసభాపతికి పంపడం జరిగింది)

శ్రీ ఈటల రాజేందర్: అధ్యక్షా, గ్రామీణ ప్రాంతాలలో ఆయుర్వేద వైద్యశాలు వున్నాయి, 287 కాలేజిలు వున్నాయి. ఉన్న డాక్టర్సును టీచింగ్ లైనులో తీసుకుంటున్నారు దానివల్ల పూర్తి స్థాయిలో దవాఖానాలు మూతపడే ఆస్కారం వుంది.

(పిటిషన్ గౌరవ ఉపసభాపతికి పంపడం జరిగింది)

శ్రీ జూలకంటి రంగారెడ్డి: అధ్యక్షా, ప్రభుత్వ ఉద్యోగులకు ఇళ్లస్థలాలు కేటాయించే విషయంలో జి.ఒ.అ మలు నియమ నిబంధనల స్టేజిలను తగ్గించారు. సత్వరమే స్థలాలు కేటాయించాలని చెప్పి మీకు పిటీషన్ పంపి స్తున్నా ను.

(పిటిషన్ గౌరవ ఉపసభాపతికి పంపడం జరిగింది)

## 2009-2010 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్)- పై
### గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై (17వ రోజు ఓటింగ్)

| | | | | |
|---|---|---|---|---|
| అభ్యర్థన నెం. | XX | (20) | – | కార్మిక, ఉపాధి కల్పన |
| అభ్యర్థన నెం. | XXVI | (26) | – | మత సంబంధ ధర్మాదాయాల నిర్వహణ |
| అభ్యర్థన నెం. | XXIX | (29) | – | అడవులు,శాస్త్ర సాంకేతిక విజ్ఞానం పర్యావరణం |
| అభ్యర్థన నెం. | XXXVI | (36) | – | పరిశ్రమలు, వాణిజ్యం |
| అభ్యర్థన నెం. | X XXVII | (37) | – | పర్యాటన, కళలు, సంస్కృతి |
| అభ్యర్థన నెం. | XXXIX | (39) | – | ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కమ్యూనికేషన్లు |
| అభ్యర్థన నెం. | XL | (40) | – | ప్రభుత్వరంగ సంస్థలు |

(ప్రతిపాదించబడినవి)

SRI RAMREDDY VENKAT REDDY (MINISTER FOR COOPERATION AND LABOUR & EMPLOYMENT, FACTORIES & BOILERS): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 347,04,04,000/- under Demand No. XX (20) – Labour and Employment."

SRI GADE VENKAT REDDY (MINISTER FOR ENDOWMENTS AND STAMPS & REGISTRATION): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 30,30,31,000/- under Demand No. XXVI (26) – Administration of Religious Endowments."

SRI GADE VENKAT REDDY (MINISTER FOR ENDOWMENTS AND STAMPS & REGISTRATION) (DEPUTIZING THE MINISTER FOR FOREST, ENVIRONMENT, SCIENCE AND TECHNOLOGY): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 352,72,14,000/- under Demand No. XXIX (29) – Forest, Science, Technology and Environment."

SRI KANNA LAKSHMINARAYANA (MINISTER FOR MAJOR INDUSTRIES): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 875,98,93,000/- under Demand No. XXXVI (36) – Industries and Commerce."

SRI KANNA LAKSHMINARAYANA (MINISTER FOR MAJOR INDUSTRIES) (DEPUTIZING THE MINISTER FOR INFORMATION PUBLIC RELATIONS AND TOURISM): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 49,70,66,000/- under Demand No. XXXVII (37) – Tourism Art and Culture."

SRI KANNA LAKSHMINARAYANA (MINISTER FOR MAJOR INDUSTRIES) (DEPUTIZING THE MINISTER FOR INFORMATION TECHNOLOGY, YOUTH SERVICES AND SPORTS): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 42,74,63,000/- under Demand No. XXXIX (39) – Information Technology and Communications."

SRI KANNA LAKSHMINARAYANA (MINISTER FOR MAJOR INDUSTRIES) (DEPUTIZING THE CHIEF MINISTER): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 2,29,14,000/- under Demand No. XL (40) – Public Enterprises."

MR. DEPUTY SPEAKER: Demands moved. Cut Motion Nos. 493 to 531 deemed to have been moved(అనుబంధము-2).

## ప్రభుత్వ బిల్లు
## 2009, ఆంధ్రప్రదేశ్ సొసైటీల రిజిస్ట్రేషన్ (సవరణ) బిల్లు
### (ప్రతిపాదించబడినది)

SRI GADE VENKAT REDDY (MINISTER FOR ENDOWMENTS AND STAMPS & REGISTRATION): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Societies Registration (Amendment) Bill, 2009."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

డా. ఎన్.జయప్రకాష్ నారాయణ్: అధ్యక్షా, ఆర్టికల్ 19 (1) e ప్రకారం ఈ దేశంలో ప్రతి పౌరుడికి there is a right to form Associations or Unions. ఇది రాజ్యాంగం ప్రజలందరికి ఇచ్చినటువంటి ప్రాథమిక హక్కు. ఇది ఎవరో మనకు ఒక ప్రభుత్వమో ఒక పార్టీయో దానంగా ఇచ్చిన హక్కు కాదు. ఆర్టికల్ 19(4) ప్రకారం any law imposing reasonable restrictions can be made only in the interest of public. ఈ పదాలు జాగ్రత్తగా రాజ్యాంగాన్ని ఉటంకిస్తున్నాను గమనించండి 'sovereignty and integrity of India'. ఈ పదజాలం మొదట్లో రాజ్యాంగంలో లేదు. 63 రాజ్యాంగం సవరణలో దీనిని చేర్చారు. పబ్లిక్ ఆర్డర్, మోడాల్టి. ఈ 3 మాత్రం ఒక అసోషియేషన్ కాని ఒక యూనియన్ కాని ప్రభుత్వం నియంత్రించాలంటే కేవలం ఈ 3 కారణాలుగా మాత్రమే చట్టం చేయవచ్చు. 1860లో బ్రిటీష్ వలస పాలనలో వారు సొసైటీస్ యాక్ట్ మొట్టమొదటగా మన దేశంలో చేశారు. చాలా ఉదారమైన చట్టం, ఏ రకమైన నియంత్రణలేని చట్టం, ప్రజలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చే చట్టం . నిబంధనలు కూడా ప్రభుత్వం రూపొందించడానికి అవకాశం లేని చట్టం , ఏ రెగ్యులేషన్ లేదు. రూల్సు ఫ్రేమ్ చేసే అవకాశం కూడా లేదు. వలస పాలన కాలంలో 1860లో భారతాదేశంలో

మన రాజకీయ చైతన్యం కోసం పొలిటికల్ ఏడ్యుకేషన్ కూడా రైట్‌గాపెట్టారు. నిజాం ప్రభువు 1350 ఫసలీలో 1940లో తెలంగాణా ఏరియా పబ్లిక్ సొసైటీ యాక్ట్ ఇదే రకమైన చట్టాన్ని జాతీయ స్థాయిలో బ్రిటీష్ ప్రభుత్వం పెట్టిన చట్టాన్ని అదే రకం పదజాలం ఏ మార్పులు లేకుండా తీసుకొచ్చారు. సాంకేతిక మార్పులు తప్ప. ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రతి సొసైటీ చట్టం క్రిందకు వస్తుంది. మెడికల్ అసోసియేషన్, బార్ అసోసియేషన్,ఎన్నో రకాలైన స్వచ్ఛంధంగా వున్న సంస్థలు, ఎన్.టి.ఆర్.ట్రస్టు, లోకసత్తా, Foundation for Democratic Reforms - ఈ రాష్ట్రంలో 60 వేలు ఉన్నాయి. జాతీయ స్థాయిలో రాజీవ్‌గాంధీ ఫౌండేషన్ దగ్గర నుంచి ప్రతి సంస్థ ఈ చట్టం క్రింద జాతీయ స్థాయిలో వస్తాయి. 23.3.1999లో ఆ నాటి ప్రభుత్వం దేవేందర్‌గౌడ్, రెవెన్యూ మంత్రి గావున్నప్పుడు ఒక బిల్లు ప్రవేశపెట్టారు. బ్రిటీష్ కాలం నుంచి వస్తున్న తెలంగాణా ప్రాంత చట్టాన్ని, ఆంధ్ర ప్రాంత చట్టాన్ని కలపడం కోసం ఎమాలమేషన్ కోసమని చెప్పి బిల్లు ప్రవేశపెట్టారు.

ఉ.11.10

డా. ఎన్. జయప్రకాశ్ నారాయణ్: అధ్యక్షా, 2001వ సంవత్సరంలో ఈ సభలో వున్న అశోక్ గజపతి రాజు గారు రెవిన్యూ మంత్రిగా వుండగా, ఆ బిల్లు ఇక్కడ ఓటింగ్‌కు వచ్చే పరిస్థితిలో అప్పుడు లోక్‌సత్తా జోక్యం చేసుకొని వారికి చూపెట్టింది. అయ్యా, రాజ్యాంగాన్ని ఉల్లఘిస్తున్నారు. ఈ చట్టాన్ని నియంత్రించవల్సి వుంది. వలస పాలకులు నిజాం ప్రభువు కూడా చేయని పనిని రాజ్యాంగ వ్యతిరేకంగా చేస్తుందని చెప్పిన వెంటనే ఆనాడు గౌరవ మంత్రి గారు చాలా ఆలోచనతో స్పందించి ఆ బిల్లును జాయింట్ సెలెక్షన్ కమిటీకి పంపిస్తే జాతీయ స్థాయి నుంచి సుప్రసిద్ధులైన వారు ఆల్.సి. జైన్, సౌత్ ఆఫ్రికాలో ఆయన ఇండియన్ హై కమిషన్‌గా పని చేశారు. స్వతంత్ర పోరాటంలో పాల్గొన్నారు. ఈ దేశంలో గాంధేయ వాదులు, అతి పెద్దలలో ఒకరు ఆయన. బిపిఆర్ విఠల్ గారు ఈ రాష్ట్రంలో, ఈ దేశంలో గొప్ప ఆర్థికవేత్తగా మాజీ ఐఏఎస్ అధికారిగా చాలా సుప్రసిద్ధులు. రిజర్వు బ్యాంక్ డిప్యూటీ గవర్నర్ రామకృష్ణ గారు ఈ దేశంలో నాబార్డుకు తొలి అధ్యక్షులు వీరందరూ కూడా ఇది రాజ్యాంగానికి విరుద్ధం. ఇది పద్ధతి కాదని చెప్పితే అప్పుడు గౌరవ మంత్రి గారు, అనాటి ప్రభుత్వం కూడా చాలా దూరదృష్టితో తగు విధంగా సవరించి 2001వ సంవత్సరంలో చట్టం చేశారు. ఈవాళ ఈ బిల్లులో ప్రభుత్వానికి దురుదేశ్యం నేను అంటకట్టడం లేదు. రాజ్యాంగాన్ని గురించి అవగాహన ప్రభుత్వంలో వుండే అధికారులకు నేను ఈ మాట ఊరికే అనడం లేదు చాలా ఆలోచించి అంటున్నాను, రాజ్యాంగంలో 19(1)సి, 19/4 అంటే కనీస అవగాహన అధికారులకు లేదు. ఈ బిల్లులు తీసుకొని వచ్చారు. రాజ్యాంగంలో........

MR. DEPUTY SPEAKER: You are opposing the introduction of the Bill.

DR. N. JAYAPRAKASH NARAYAN: I am not opposing casually.

MR. DEPUTY SPEAKER: Jayaprakash Narayan Garu, please listen to me. You know, you can discuss in detail when the Bill is taken up for consideration.

DR.N. JAYAPRAKASH NARAYAN: Let me explain. Under Article 13(2), no law shall be made by the State in abridgement of the fundamental rights of Chapter 3. This abridgement of fundamental rights, this House, this State, even the Parliament of India has no power to legislate on this unless you amend the Constitution which means basic features of the Constitution are violated. పార్లమెంట్‌లో కూడా అధికారం లేదు. అర్టికల్ 368 క్రింద

పార్లమెంట్ కూడా చేయలేని చట్టాన్ని ఈ రాష్ట్రంలో ఆలోచన చేసే ప్రయత్నం కూడా లేకుండా చేస్తున్నారు. ఇది చిన్న విషయం కాదు. ఖచ్చితంగా దీనిని ఇప్పుడు ఆపకపోతే కోర్టుకు వెళ్లండని చెబితే ఇంకా ఈ హౌస్ ఎందుకు? రాజ్యాంగం లోపల పనిచేయకుండా నేను చాలా స్పష్టంగా ఆషామాషీగా చెప్పడం లేదు. Public order, morality, sovereignty and integrity of India. ఈ మూడు గ్రౌండ్స్‌లో మాత్రమే మీరు నియంత్రించవచ్చు. దీనిలో ఏమి అంటున్నారు, ఎవరైనా రిజిస్ట్రార్ ఇచ్చిన ఆదేశాలను ఉల్లంఘిస్తే, అవకతవకలు వున్నాయని అనిపిస్తే, ఆ మేనేజ్‌మెంట్‌ను రద్దు చేసి పర్సన్ ఇన్‌ఛార్జ్‌ను పెట్టవచ్చు. ఏ సంస్థకైనా సరే, ఇది పూర్తిగా రాజ్యాంగ ఉల్లంఘన, రూల్స్ 92 ప్రకారం legislative competence ఈ హౌస్‌కు లేదని స్పష్టంగా తీసుకొని వస్తే, ఫుల్‌స్కేల్ డిస్కషన్ కావాలి. అధ్యక్షా, బిల్లును సవరించుకోండి, ప్రతిష్టతకు పోకండి. బేషజం కంటే రాజ్యాంగం చాలా ముఖ్యమైనది. ప్రభుత్వాన్ని నేను తప్పు పట్టడం లేదు. ఇక్కడ అధికారులు ఖచ్చితంగా ప్రభుత్వాన్ని తప్పు దారి పట్టించారు. చాలా స్పష్టంగా నేను వివరాలను మీ ముందు వుంచాను. బేషజాలకు పోవద్దండీ, మీరు బిల్లును ఉపసంహరించుకోండి. ఫుల్‌స్కేల్ డిస్కషన్‌కు మీరు అనుమతి ఇవ్వండి.

శ్రీ పి. అశోక్ గజపతి రాజు(విజయనగరం): అధ్యక్షా, ఇలాంటి చట్టం తీసుకొని వచ్చే ముందుర because we, right from you, we and everyone have sworn on the Constitution of India. We have to protect the Constitution of India. In the first instance, I would like to say that this appears to be hasty type of thing. రూల్స్ ప్రకారంగా ఏలాగు వుందంటే 7 రోజుల ముందు నోటీస్ వుండాలి. అసెంబ్లీ ఆఖరు దశకు వచ్చింది. తమరిని exemption అడిగే లేట్ చేసి వుంటారని నేను అనుకుంటున్నాను. That too to abridge the fundamental rights. There is no way that this House can take it up. గౌరవ మంత్రి గారికి నేను సలహా ఇచ్చేదేమిటంటే please withdraw it right now because there was a Select Committee that went into all this. Records are available here. There were lot of Congressmen including Vivekananda in that Committee. They raised all types of issues. సో, ఇవి అన్నియూ ఎక్సర్‌సైజ్ చేసే ఒక చట్టం వచ్చింది. తర్వాత ఆ చట్టాన్ని ఇలాగు మార్చడానికి ప్రయత్నిస్తే ఇది ప్రభుత్వానికి శోభ ఇవ్వదు. రాజ్యాంగంలో మన పైన వుంచిన బాధ్యతలను మనం స్వీకరించినాం. కాబట్టి, అలాగు కాదండీ దయచేసి విత్‌డ్రా చేసి you call for a meeting. You interact with everyone. We can bring a legislation in consonance with the Constitution. Then we don't have to go against the provisions of the Constitution. That is my suggestion Sir. We of course, oppose this to tooth and nail.

శ్రీ టి. హరీష్ రావు(సిద్ధిపేట): అధ్యక్షా, ఇప్పుడు ఈ బిల్లు రాజ్యాంగ స్ఫూర్తికే విరుద్ధం అని తెలిసిన తర్వాత, మనం శాసనాలు చేయాల్సినటువంటి శాసన సభ్యులమే చట్టాన్ని, రాజ్యాంగాన్ని ఉల్లఘించడం సరైనటువంటి కాదు. గత ప్రభుత్వం కూడా ఇటువంటివి తమ దృష్టికి వచ్చినప్పుడు గతంలో సెలెక్షన్ కమిటీకి పంపి దానిని ఉపసంహరించుకున్నామని ఇంత స్పష్టంగా తెలిసినప్పటికి కూడా ప్రభుత్వం గాని, మంత్రి గారు గాని బేషజాలలకు పోకుండా దీనిని ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను.

శ్రీమతి భూమా శోభా నాగిరెడ్డి(ఆళ్లగడ్డ): అధ్యక్షా, ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం ఏదైతే ఆంధ్రప్రదేశ్ సంఘంలో రిజిస్ట్రీకరణ చట్టాల కోసం ఏదైతే బిల్లు పెట్టిందో దీనిని పునరాలోచించుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఒక యునియన్‌ని గాని, ఒక సంఘాన్ని గాని నియంత్రించే అధికారం ఈ సభకు గాని, రాజ్యాంగానికి గాని వుందా అని మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఈ బిల్లు మీద పూర్తిగా చర్చ జరిగిన తర్వాతనే నిర్ణయం తీసుకోవాలని ఈ బిల్లును ప్రస్తుతానికి ఆపాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జి. మల్లేష్(బెల్లంపల్లి)ః అధ్యక్షా, ఈ రోజు ఏదో యుద్ధప్రాతిపదిక మీద దీని అవసరం వున్నట్లు, ఇంతకంటే అనేకమైన అంశాలు వున్నప్పటికి ఇది ఏదో దేశ అవసరానికి అత్యవసరమైన దాని మాదిరిగా ఇది ఏదో ఒక సంస్థ మీద వుండవచ్చు. ఇది ఇవాళ constitutional గా ఎన్నో స్వచ్ఛంద సంస్థల మీద, ట్రేడ్ యునియల మీద, అదేవిధంగా సోషల్ ఆర్గనైజేషన్స్ మీద దీని ఎఫెక్ట్ వచ్చే విధంగా వున్నది. అందువల్ల రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా చేసిన ఈ బిల్లు మంచిది కాదు. దీని మీద సమగ్ర చర్చ జరిగిన తర్వాత చేయాలి. లేకపోతే విత్‌డ్రా చేయాలని చెబుతున్నాను.

SRI AKBARUDDIN OWAISI(Chandrayan Gutta): Hon'ble Deputy Speaker Sir, all the political parties, TDP, TRS, PRP, Communist Parties and myself all are one in this. I want to request the Government to please withdraw the introduction of this Bill. Earlier also, this issue has been discussed. I fail to understand as to why the Government is in haste to bring in this Bill. My learned friend, Dr.Jayaprakash Narayan has given all the details about this being in violation of Article 19(1) and 19(4) of the Constitution of India. I request the Government to please withdraw the introduction. Later on, we can have a meeting. You call for a meeting with all the Floor Leaders where we can discuss in this regard and a decision can be taken accordingly.

శ్రీ జి. కిషన్ రెడ్డి(అంబర్‌పేట)ః అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ సంఘముల 2001వ సంవత్సరం రిజిస్ట్రేషన్ చట్టం ప్రకారం ఇప్పటికే అనేకరకాలైన అధికారాలు వున్నాయి. పర్సన్ ఇన్‌ఛార్జీని పెట్టలేకపోవచ్చు. కాని, అధికార దుర్వినియోగం జరిగినప్పుడు, ఇతరత్రా పొరపాట్లు జరిగినప్పుడు మనం చట్ట ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం వున్నది. కాని, పర్సన్ ఇన్‌ఛార్జీని పెట్టాలంటే ఆ సొసైటీల మీద, ఆ సంఘాల మీద తమ ఆధిపత్యం పెట్టుకోవడం కోసం పర్సన్ ఇన్‌ఛార్జ్ అనే ఒక మార్పు తీసుకొని వస్తున్నారు, తప్ప, ఇది ప్రజలకు గాని, ఎవరికి గాని ఉపయోగపడేది కాదు. ఇప్పుడు వీరు చెప్పారు, కొన్ని వివరాలు గాని, కొన్ని నిర్వహణ గాని, కొన్ని దుర్వినియోగం జరుగుతున్నాయి. కాబట్టి మేము పర్సన్ ఇన్‌ఛార్జీలను పెట్టుకుంటామంటే మా అధిపత్యం ఆ సంస్థల మీద పెట్టుకుంటామనేటటువంటిది ఒక దుర్దేశ్యంతో తెస్తున్నారు, తప్ప, మీరు ఇప్పుడు వున్నటువంటి చట్టం ప్రకారం ఆయా సొసైటీలలో అధికార దుర్వినియోగం జరిగినా, పొరపాట్లు జరిగినా, చట్ట వ్యతిరేకమైనటువంటి కార్యక్రమాలు జరిగినా చర్యలు తీసుకోవాడానికి అవకాశాలు వున్నాయి. దానితో సరిపోతుంది. ఈ రకమైనటువంటి పర్సన్ ఇన్‌ఛార్జ్ సిస్టమ్ ఏదైతే వున్నదో ఇది రాజ్యాంగ వ్యతిరేకం కాబట్టి ఇది పూర్తిగా సహకార సంఘాల సొసైటీకి వ్యతిరేకంగా మీరు ఈ రోజు చట్టం తీసుకొని వస్తున్నారు. దీనిని ఉపసంహరించుకోవాల్సిందిగా నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఉ. 11.20

MR. DY.SPEAKER: Normally you cannot make a submission on this unless you give it in writing. I have allowed the Members to speak.

శ్రీ జె. రంగారెడ్డి : అధ్యక్షా, దీనికి సంబంధించిన చాలా వివరాలు అన్నీ జయప్రకాష్‌నారాయణ్ గారు తెలియజేశారు. రాజ్యాంగస్ఫూర్తికి ఇది దెబ్బతగిలేట్లు ఉంది. దీంట్లో కొంత దుర్వినియోగం, నిర్వహణలో జరిగే అవకతవకలని అన్నారు. అందుకే పర్సన్ ఇన్‌ఛార్జీ అన్నారు. అలా అంటే ప్రభుత్వాల్లో కూడా అనేక లోపాలు ఉన్నాయి. అంటే ప్రభుత్వాన్ని రద్దు చేసుకొంటామా? లోపాలు అన్నవి ఉన్నాయి. లోపాలను ఏ విధంగా

సరిదిద్దాలన్నది ఆలోచించాలి. లోపాలున్నాయన్న పేరుతో వాటిని రద్దు చేసి, పర్సన్ ఇన్‌ఛార్జీలను నియమించడం సరైంది కాదు. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం. దీన్ని సెలక్ట్ కమిటీకి పంపించండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : సెలక్ట్ కమిటి అనే విషయం ఇప్పుడు రాదండీ. How can you say like that?

శ్రీ జె. రంగారెడ్డి : అధ్యక్షా, దీన్ని ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి : అధ్యక్షా,ప్రతిపక్షంలో ఉన్న వారందరూ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం అనే మాటను ప్రధానాంశంగా తీసుకువచ్చారు. ఒక విషయం మనవి చేయదలచుకొన్నాను. 19 (5) ఆర్టికల్ చదవమని చెపుతున్నాను. దీంట్లో ఏ ప్రొవిజన్ క్రింద రాజ్యాం గ విరుద్ధమో చెప్పాలని కోరుతున్నాను. జయప్రకాష్ నారాయణ్ గారు 19(4) క్రింద దీన్ని కోట్ చేస్తూ, రాజ్యాంగ విరుద్ధం, దీని ప్రకారం చట్టం చేయడానికి వీల్లేదని చెప్పారు. నేను 19 (5)ని ఒకసారి చదువుకోవాల్సిందిగా కోరుతున్నాను. దాంట్లో ఏమున్నదంటే,

"nothing sub clause (d) (e) of the said clause shall effect the operations of the existing law in so far as it imposes or prevents the State from making any law imposing reasonable restrictions from exercising any of the rights conferred by the said sub clauses either in the interest of the general public or for the protection of the interests of the Scheduled Tribe."

జనరల్ ఇంట్రస్ట్‌లో ఎందుకు చేయాల్సి వచ్చిందంటే, క్రికెట్ అసోసియేషన్ ఛైర్మన్ గానీ, మరొకరు గానీ, చేసిన అన్ని తప్పులను దృష్టిలో పెట్టుకొని.... ఈ ప్రభుత్వానికి అధికారం ఉందా లేదా అని మాట్లాడుతున్నారు. కానీ ప్రభుత్వానికి అధికారం ఉంది. అసలు ఎందుకు తీసుకువచ్చామో అది కూడ మీకు తెలియజేస్తున్నాను. Chamundeswarinath has swindled an amount of Rs.3.5 crore in a deal over a purchase of plastic chairs for Visakhapatnam Stadium. In the procurement of flood lights from Philips Company - South Zone, North Zone, Central Zone and State Committees have alleged that Chamundeswarinath had Constituted a Super Committee ignoring the selected players thereby incurring an unnecessary expenditure of Rs.38 lakh. There is a note which has been circulated to the Government.

Sir, there is a provision in the Cooperative Societies Act to have a Special Officer under Section 34(1). When there is a misappropriation, when the illegal activities are going on, the Government has got the power under Cooperative Societies Act. So far as the Registration Act is concerned, we are not having any such power. That is why we are introducing this Amendment. We are going to have a right to supersede any society which indulges in illegal activities and misappropriations and other things.

(INTERRUPTIONS FROM SRI RAVULA CHANDRASEKHARA REDDY, MEMBER,TDP)

Let me complete, brother. You are reading only Article 19(4). What about Article 19(5)? Under Article 19(5) we are taking this one. There is no trouble. Also, the Society has been registered under Section 7 of the Registration Act. So, there is no conflict. It is not unconstitutional. It is in conformity with the provisions of the Constitution, the rules and provisions. That is why you should not object for introducing the Bill. If at all, you have got any objection, when we discuss the Bill, you can raise all these points. I also give reply to all those points which you would raise and if it is unconstitutional, then the courts are there. We feel that it is clearly on the basis of the Constitutional provisions. We have consulted the law department. We do not bring in any legislation hastily to take action

against anybody. That is not our intention at all. Only to safeguard the interests of the Cricket Association where they indulged in malpractices, I don't want to say more than that about this man and how this man behaved. You might have seen in the press about his activities. For that purpose only, we bring in this Amendment. In the interest of public and to safeguard the interests of the Cricket Association and to avert the activities of this man Chamundeswarinath, we would like to bring this Amendment. That is the only intention and nothing else.

(INTERRUPTIONS)

MR.DEPUTY SPEAKER: I think we will leave it here. Let me clarify the rule position in the Assembly. Summarily, no Member can oppose the introduction of the Bill unless he has given it in writing. One minute Jayaprakash Narayan Garu, why are you so animated? Once you have given it in writing, the Members are allowed to make a very brief Statement giving his reasons for opposing the Bill. We are only at the introduction stage. When the mater comes up for a detailed discussion like the Hon'ble Minister has just now mentioned, we can have a very detailed discussion and you can mention all your points. That is the rule position. So, we will leave it at that.

(INTERRUPTIONS FROM DR.N.JAYAPRAKASH NARAYAN)

You have already made your request. Members from various parties have spoken. The Hon'ble Minister has made it very clear. We will go ahead with it. We will leave it here now.

DR.N.JAYAPRAKASH NARAYAN: I am on a Point of Order?

SRI GADE VENKAT REDDY: They are relying on Article 19(4) and I am relying on Article 19(5). How it is unconstitutional, that is the point for consideration here.

డా.జయప్రకాష్ నారాయణ్ : అధ్యక్షా, రెండు విషయాలు. Rule 96(2) దయచేసి చూడండి. Page No.42.

"Provided that the Members who wish to oppose shall write in advance before the commencement of the sitting to the Secretary. మాకు ఇక్కడే వచ్చింది అధ్యక్షా. ఇక్కడకి వచ్చాకే ఇచ్చాను. Provided further that where a Motion is opposed on the ground that the Bill initiates legislation outside the legislative competence of the House, the Speaker may provide a full Discussion thereon. రెండు. మంత్రిగారు ఒక పర్టినెంట్ క్వశ్చన్ అడిగారు. He is perfectly legitimate in asking the question. I am not questioning the intentions of the Government. It is not about a particular case or a particular society. Please understand. Article 19(1) talks about the citizens rights. All citizens shall have the right

(a) to freedom of speech and expression.
(b) to assemble peaceably and without arms.
(c) to form Associations or Unions.

ఆ విధంగా (G) వరకు ఇచ్చారు. దయచేసి వినండి. జాగ్రత్తగా అర్థం చేసుకోవాలని మంత్రి గార్ని మీ ద్వారా కోరుతున్నాను. 19(2) లో 19(1) (ఎ) లో ఉన్నటువంటి రైట్ ఉందో, Freedom of speech and expression దానికి ఎలాంటి లెజిస్లేషన్ ద్వారా నియంత్రించవచ్చో చెప్పారు.19 (3)లో, 19(1) (B)లో ఉండే to assemble దానికి ఏ రకంగా, లెజిస్లేషన్ ఉండాలో చెప్పారు.19(4)లో, జాగ్రత్తగా గమనించండి, 19(1)(c) Right to form Associations or Unions including Trade Unions దానికి ఎలాంటి సందర్భాల్లో చట్టం

కావాలో చెప్పారు. ఆ సందర్భంలో అధ్యక్షా, మంత్రి గారు 19(5) గురించి మాట్లాడుతున్నారు. అది పూర్తిగా తప్పు. Reading of the Constitution is enough.

MR.DY.SPEAKER: That is subject to interpretation. I have gone through the Bill. It says when you willfully disobey the orders of the Government.

DR.N.JAYAPRAKASH NARAYAN: It is not an interpretation. It is the letter of it. I have a right to reply because they have asked me the questions specifically. వారు న్యాయవాదులు, 19(4) is the only provision of the Constitution under which the liberties of 19(1)(c) can be curbed. 19(5) talks about 19(1)(d) to move freely throughout the territory of India. గౌరవ మంత్రి గార్ని కోరుతున్నాను. 19(5) కేవలం to move freely throughout the territory of India దానిపైన కనుక ఆంక్షలు విధిస్తే, ఆ చట్టం మాత్రం 19(5) క్రింద వస్తుంది అధ్యక్షా. A simple reading of the Constitution. There is no question about it. It is unconstitutional and I am totally disappointed with the Minister when he said అంతగా కావాలంటే కోర్టుకి వెళ్లండి అన్నారు. I demand a full discussion under the Rules because this is outside the legislative competence of this House.

ఉ. 11.30

(INTERRUPTIONS FROM SRI AKBARUDDIN OWAISI)

MR.DY.SPEAKER: Owaisi saab, introduction was already passed. Please sit down.

DR.NAGAM JANARDHAN REDDY : We are pressing for division.

MR.DY. SPEAKER : No, It has already been passed. Please sit down.

DR.NAGAM JANARDHAN REDDY : What is this?

MR.DY. SPEAKER : You want to know what is this? This is the Rules and Procedures Janardhan Reddy garu. You have no idea about the Rules and procedures. Please sit down. Please sit down. I request the Members to please sit down. Please sit down. Please sit down

(INTERRUPTIONS)

My advise to all the Floor Leaders is you can certainly sit with the Hon'ble Speaker and press for full discussion as Mr.Jayaprakash Narayan has suggested. You can do that. You have that option.

SRI P.KESHAV : Rules are very clear. We can insist for division.

MR.DY. SPEAKER : Let us move on with the Agenda. Please sit down.

SRI P.KESHAV : The Chair cannot bulldoze the issue. Is it a Minority Government?

MR.DY. SPEAKER : Please sit down. Please sit down. The motion for introduction of the Bill was passed.

(INTERRUPTIONS)

Would you like to go on with the Agenda? Business of the House is on 344, continuation of Rama Rao issue. Would you like to go on with that? Please sit down. Please sit down.

(INTERRUPTIONS)

When I am giving you an opportunity to speak on the issue you have been requesting for such a long time............You do not want to continue with the Business?

(INTERRUPTIONS)

I am not going to be moved by such unnecessary statements that you are making. It is not correct. I am not here to sensationalize. I am here to maintain the dignity of the House. Please do not address the Chair in such a language. Please sit down

(INTERRUPTIONS)

It is very much in the Rules and Procedures. Kindly don't speak like that. Please sit down. Please sit down. Please sit down.

(INTERRUPTIONS)

On the 344, Chandrababu Naidu garu...............

(INTERRUPTIONS)

Yes, from the Congress Sailajanath garu on 344.............

(INTERRUPTIONS)

I have already given the Ruling. They want me to take Short Notice Questions. Do you want me to take up Short Notice Questions? Since the Hon'ble Minister is not here it is postponed. We will take it up on some other day.

(INTERRUPTIONS)

SNQs are postponed. Kindly don't confuse the House.

## 344 నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

## విషయం: కొవ్వూరు నియోజక వర్గ శాసన సభ్యునిపై కేసులను గురించి

శ్రీ ఎం. నర్సింహులు (తుంగతుర్తి): అధ్యక్షా,దురదృష్టకరమైనటువంటి విషయం ఏమిటంటే,ఏమీ జరగకపోయినా జరిగినట్లుగా చిత్రీకరించి ఒక దళిత శాసన సభ్యుడిని ............

(INTERRUPTIONS FROM THE TREASURY BENCHES)

MR. DY. SPEAKER : I request all the Members at the initial stage itself to maintain some restraint. Let the Hon'ble Member express his opinion then from the Treasury Benches also we can hear the opinion

శ్రీ ఎం. నర్సింహులు : అధ్యక్షా, సభ్యులకు గాని ,పెద్దలకు గాని నేను ఒకటే మనివి చేస్తున్నాను. వాస్తవం, అవాస్తవం ఏది నిజమైతే అది జరుగునుగాక, దానికి అడ్డం రావలసిన అవసరం మాకు లేదు. లేదూ తప్పు చేసినా సమర్ధించవలసిన అవసరం అంతకంటే లేదు. కాని తప్పు చేయకపోయినా, అధికారం మా చేతుల్లో వుందికదాని ఎట్లపడితే అట్ల చేస్తే అది ఊరుకుండవలసిన అవసరం కూడా లేదు. హరిజనులు,గిరిజనులు,బడుగు బలహీన వర్గాలు, అట్టడుగు వర్గాలకు సంబంధించి శాసన సభ్యులు కూడా చాలా మంది ఈ సభలో వున్నారు. చాలా మంది అట్టడుగున వున్న వర్గాల వారికోసం త్యాగాలు చేయాలన్న ఆలోచన వున్న అగ్ర వర్ణాల వారు కూడా యిక్కడ వున్నారు. ఇక్కడ కులం కాదు మనం చూడవలసింది. మానవత్వం చూడాలి, మంచితనం చూడాలి. ఏ ప్రభుత్వం వున్నా దళిత వర్గాల పట్ల ఒక ఆలోచన కలిగి వుండాలి. ఇక్కడ నర్సింహులు గట్టిగా మాట్లాడుతాడని ఏదో ఒక కేసులో ఇరికించి ఇబ్బంది పెట్టే సంస్కారం ఏ పార్టీకి వున్నా మంచిది కాదు.

ఉ.11.40

ఏ పార్టీకున్నా మంచిది కాదు. ఒక విషయాన్ని గమనించాలి. ఈ సమాజంలో మా శాసనసభ్యులు గానీ, పేద వర్గాలు గానీ పేరుకే శాసనసభ్యులుగా వున్నా, మామాట ఎక్కడైనా గట్టిగా నిలబడితే, మేము మంచిగా బతికితే ఓర్వనటువంటి వ్యవస్థ ఇది. ఈ వ్యవస్థలో రాజకీయంగా నడుచుకోవడం చాలా కష్టం .

అయినప్పటికీ, అంబేద్కర్‌గారు ఇచ్చిన ఆలోచనా విధానం వల్ల, వారి దయ వల్ల, వారు ఇచ్చినటువంటి రిజర్వే షన్‌లో భాగంగా ఎంతోమంది దళితులు ఈనాడు ముందుకు వచ్చి శాసనసభ్యులుగా ఉండగలిగే అదృష్టం మాకు దక్కింది. రామారావుగారికి సంబంధించి ఒక విషయాన్ని మనవి చేస్తున్నాను. నిజంగా రామారావు గనుక తప్పు చేస్తే మీరు ఉరి వేయండి, వారిని తీసుకొచ్చి నడిబజారులో ఉరి తీసినా అడ్డం రావలసిన అవ సరం మాకు లేదు. కానీ ఈరోజు వై.యస్. రాజశేఖర్ రెడ్డిగారి నాయకత్వంలో ఏవిధమైన పరిణామాలు జరు గుతున్నాయో ఒకసారి ఆలోచన చేద్దాం . 18 వ తారీఖునాడు రామారావుగారు ముఖ్యంగా ఉదయం నుంచి చాగల్లు మండలంలో ప్రభుత్వం నిర్వహించినటువంటి కార్యక్రమంలో మూడు గంటల వరకు పాల్గొన్నారు. ఆయనకు ఒక ఇనిస్టిట్యూషన్ వుంది. ఆ ఇనిస్టిట్యూషన్ బ్రహ్మాండంగా నడుస్తోంది. అదే విధంగా ఆయన ఎమ్మెల్యే కూడా అయ్యారు. ఎమ్మెల్యే అయి ఒక నెల కూడా కాలేదు. అది ఓర్వలేని కొన్ని దుష్ట శక్తులు వారి వెంటబడి రాజకీయంగా పతనం చేయడానికి ఆలోచన జరిగిన ఘటనలో భాగం ......

(మహిళా, శిశు సంక్షేమ శాఖా మంత్రి శ్రీమతి కొండా సురేఖ నుంచి అంతరాయం)

ఎందుకు చెల్లె, నేను ఏమంటున్నాను, నేనేమీ అనడం లేదు తల్లీ ! నీవు కూడా ఒక పేదరాలివే, ఒకసారి ఆలో చించు . అధ్యక్షా, ముఖ్యంగా ఒక విషయాన్ని గమనించాలి. వారు ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొని నాలుగు గంటలకు ఇంటికి వచ్చారు. ఏదైతే జిటిఆర్ కాలేజీలో గతంలో కేరళ అమ్మాయిలు చదువుతున్నారో వాళ్లు, వాళ్ల తల్లిదండ్రులు వచ్చి – జిటిఆర్ కాలేజీ వాళ్లు ఫీజు తీసుకున్నారు, కానీ దానికి రికగ్నిషన్ లేదు, దానికి అర్హత లేక పోవడంతో ఈ పిల్లల్ని మేము అక్కడ చదివించలేకపోతున్నాం, మీ కాలేజీలో చేర్పించుకోమని కోరారు. ఆ ఫీజు తిరిగి ఇస్తామని చెప్పినా జిటిఆర్ కాలేజీ వాళ్లు చెల్లించకపోతే, తల్లిదండ్రులంతా వచ్చి మేము ఇచ్చిన డబ్బులు జిటిఆర్ కాలేజీకి చెందిన వ్యక్తి వాపసు ఇవ్వడం లేదని చెప్పారు. అయితే తర్వాత జిటిఆర్ వాళ్లు కూడా రూ. 1.25 లక్షలకు చెక్ ఇచ్చారు. అధ్యక్షా, ఈ చెక్ మీకు పంపిస్తున్నాను. ఒకసారి మీరు దీన్ని అందరికీ పంపండి. (చెక్ జిరాక్స్ కాపీని గౌరవ ఉపసభాపతికి పంపించారు. ) తల్లిదండ్రులు, పిల్లలు అక్కడ వున్నారు. ఈలోపల రామారావుగారు వచ్చి వారితో మాట్లాడి, మీరు డబ్బులు కట్టండి, ఇప్పటికే 8 నెలలు అయింది, జిటిఆర్ కాలేజీ వాళ్లు ఇచ్చిన చెక్ కూడా బౌన్స్ అయింది, ఎవరు కడతారు ఈ డబ్బు, కట్టకపోతే ఇబ్బందిగా వుంటుంది, నేను కూడా టీచర్స్‌కు జీతాలు ఇవ్వాలి కదా, లేకపోతే సాధ్యం కాదని రామారావుగారు చెప్పి అక్కడి నుంచి ......... ఈ వదంతులన్నీ అప్పటికే వస్తున్నాయి. ఎవరిదో హత్య జరిగింది, మానభంగం జరిగింది, ఏదో మర కలు మరకలున్నాయి, ఇదంతా ఒక కేరళ అమ్మాయి మీద జరిపారని వదంతులు, పుకార్లు అప్పటికే వస్తు న్నాయి. రామారావుగారు వెంటనే యస్పీగారికి ఫోన్ చేశారు. సార్, ఈ రకంగా పుకార్లు వస్తున్నాయి, ఇక్కడ ఏమీ జరగలేదు, నేను మీదగ్గరకు వస్తున్నాను అని చెప్పి నిడదవోలు నుంచి యస్పీగారి దగ్గరకు బయలు దేరారు. మధ్యలో యస్పీగారికి కనెక్షన్ కలిసిన తర్వాత .. మీరు ఇక్కడికి రావలసిన అవసరం లేదు, ఏదైనా వుంటే నేను మాట్లాడతాను, మీరు సిఐ తో మాట్లాడండని యస్పీగారు చెప్పారు. ఆ తర్వాత రామారావుగారు నేరుగా కాలేజీ దగ్గరకు వచ్చారు. ఈలోపల యస్ఐ గారు, సిఐ గారు, డియస్పీ గారు, ఆర్డీఓ గారు, ఉమెన్ వెల్ఫేర్ అధికారి , వీళ్లందరూ కూడా కాలేజీకి వచ్చారు. అసలు ఏమి జరుగుతోంది ఈ కాలేజీలో , ఎందుకు ఇంతమంది ఈ కాలేజీకి వచ్చారు, ఏమిటి సమస్య అని అడిగారు. ఆయన ఎమ్మెల్యే అయి నెల రోజులు కాలేదు. ఎమ్మెల్యే అయి నెలరోజులు కాలేదంటే పరిస్థితి ఎలా వుంటుందో మీకు తెలుసు . ప్రజలు ఆ ఎమ్మె ల్యేను ఒక్క క్షణం కూడా ఫ్రీగా వుంచే అవకాశం లేదు. నేను కూడా ఆరు సార్లు ఎమ్మెల్యే అయ్యాను. తమ నాయకుడు ఎమ్మెల్యేగా గెలిచాడంటే రెండు, మూడు నెలల పాటు ప్రజలు ఎప్పటికప్పుడు తండోపతండాలుగా వచ్చి అభినందించే వాతావరణం అది. ఆ టైములో ఆయన గవర్నమెంటు కార్యక్రమాలు పూర్తి చేసుకుంటున్న

టువంటి సందర్భం వుంది. మీరు రికార్డు చూడండి, అక్కడ ఎంక్వైరీ చేయండి. అదే రకంగా సమయం చూసుకోండి. ఆ సాయంత్రం ఏమి జరుగుతోందని చెప్పి యస్పీ గారితో మాట్లాడి వచ్చేసరికి వీళ్లందరూ అక్కడ వున్నారు. ఆర్డీఓగారు, డియస్పీగారు, సిఐగారు, యస్ఐ గారు వీళ్లందరూ కూడా అక్కడ వున్నారు. అప్పటికే ఒకాయన చెయ్యితో అద్దం మీద కొడితే 36 కుట్లు పడ్డాయి ఆ వ్యక్తికి, రక్తమంతా కారుతోంది. అప్పుడు సిఐ గారు చూసి – ఎమ్మెల్యేగారు, ఇక్కడ చాలా గడ్‌బడ్ అవుతోంది, మీరు ఒక్క నిముషం ప్రక్కన వుండమని చెబితే, ఆ సిఐ గారి ఆలోచన మేరకు ఎమ్మెల్యేగారు పై అంతస్తులోకి వెళ్లారు.

(అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

నన్ను మాట్లాడనీయండి, తప్పుంటే తర్వాత మీరు మాట్లాడండి. ఏదైనా వుంటే మీరు తర్వాత చెప్పండి తప్ప అడ్డు తగలడం మంచిది కాదు. సార్, రెండు చేతులతో నేను దండం పెడుతున్నాను, నేనొక దళిత శాసనసభ్యునిగా మాట్లాడుతున్నాను. నేను ఈ శాసనసభలో ఈ ఒక్క దాని గురించే మాట్లాడడం లేదు, గతంలో చుండూరు సంఘటన గురించి కూడా మాట్లాడాను సభలో . గతంలో అనేక దళిత సమస్యల మీద పోరాటం చేశాను. పెద్దాయన యన్. జనార్థన్‌రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉండగా, నేను పోరాటం చేసి, చుండూరులో స్పెషల్ కోర్టులు ఏర్పాటు చేయించగలిగాను. ఇక్కడ ఎవరి మీదో ఆధారపడో, ఎవరి మెప్పు పొందడానికో, లేక ఎవరికో వరస పలకడమో నాకు అవసరం లేదు. కానీ ఒక మాట మనవి చేస్తున్నాను. వ్యక్తిత్వం కలిగిన ఏ దళితుడు కూడా, స్వాతంత్ర్యం వచ్చి 62 సంవత్సరాలైనా, ఈ సమాజంలో బతికే అవకాశం లేదు. దీనిని ఖండించడానికే నేను శాసనసభ్యునిగా కొనసాగుతూ వస్తున్నాను. ఇది గమనించాలి. ఇక్కడ ఉన్న చాలా మంది పెద్దలు నన్ను చాలా రోజుల నుంచి చూస్తున్నారు. నేను కూడా ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచాను. ఏదో పిట్ట కథలు అల్లుతూ మాట్లాడవలసిన అవసరం నాకు లేదు. ఎవరి మెప్పు కోసమో, లేక ఎవరికో భయపడవలసిన అవసరం నాకు లేదు. ఈ గొడవ జరుగుతోంది, అద్దం పగిలి ఇదిగో రక్తం కారుతోంది, మీరు పైకి వెళ్లండి ఎమ్మెల్యేగారూ అని సిఐ గారంటే, ఆయన తన ఇనిస్టిట్యూషన్‌లోనే పైకి వెళ్లి నిలబడ్డారు. అక్కడ వున్న జనం మధ్యలోనే పైకి వెళ్లి నిలబడితే ....

అధ్యక్షా, ఒక పేపరు, ఒక టి.వి. ఛానల్ మన నాయకుడు రాజశేఖర్ రెడ్డిగారి ఆధ్వర్యంలో నడుస్తున్నాయి. సంతోషం . మేమేమీ కాదనడం లేదు. ఎవరైనా పెట్టుకోవచ్చు సమాజంలో . ఏమి జరిగింది అధ్యక్షా? ఏదో ఆయన దాక్కున్నాడట . దాక్కున్నదానికి లాక్కొచ్చినట్లుగా .... యస్.ఐ, సిఐ, డియస్పీ వీళ్లందరూ అక్కడ వుంటే, ఒక ఎమ్మెల్యే స్థాయిలో వున్న వ్యక్తి దాక్కోవలసిన అవసరం ఏముంది? " అధికారులందరూ చూస్తుండగానే లోపలికి వచ్చాడు " . ఈ మాట నోట్ చేసుకోండి మీరు. ఇదంతా జరిగిన తర్వాత .... ఓ.కె., చివరికి ఏమి జరిగింది అధ్యక్షా? ఆ ట్యాంకు ఫోటో ఇది(తన దగ్గర వున్న కాపీని చూపిస్తూ) . ఆ ట్యాంకు దగ్గర ఎక్కడ దాక్కోవాలో, ఎక్కడ పడుకోవాలో.... ఈ ట్యాంకు ఫోటోను మీకు పంపిస్తున్నాను, చూడండి. (ట్యాంకు ఫోటో కాపీని గౌరవ ఉపసభాపతికి పంపించారు) . ఓ.కె., అందరూ చూశారు. శవమూ లేదు, మానభంగం లేదు . ఎవరికి మానభంగమో చెప్పేవారే లేరు. రక్తపు మరకలు లేవు . మానభంగం కాని మానభంగం, మర్డర్ కాని మర్డర్. మరి ఎవరికి జరిగింది అధ్యక్షా? తల్లిదండ్రులు ఇచ్చారా ఆ రిపోర్టు? మానభంగం జరిగిందని ఎవరైనా కంప్లెయింట్ చేశారా?

**ఉ. 11.50**

మాన భంగం ఎవరికి జరిగింది? తలిదండ్రులు కాని, బంధువులు కాని మానభంగం జరిగిందని కంప్లెయింట్ ఇచ్చారా? లేకపోతే ఎవరైనా కంప్లెయింట్ ఇచ్చారా? పోనీ మర్డర్ జరిగిందంటే అక్కడ శవం ఉందా? శవం ఉంటే ఎస్పై, సీఐ, డీఎస్పీ వీళ్లెవరికీ కళ్లపడలేదా? లేకపోతే ఆ శవం మాయమైపోయిందా? అక్కడికి సడన్‌గా మోషేన్ రాజు అనే కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తి పిల్లి డేవిడ్ కుమార్ అనే తన అనుచరునితో ప్రత్యక్షమయ్యాడు. ఈ మోషేన్ రాజు కూడా దళితుడే. నేచురల్‌గా ఎన్నికలలో పోటీ చేసిన వారి మధ్య కసి, కక్ష ఉంటాయి. ఆయన రాత్రి 8.00 గంటలకు వస్తే వీళ్లు రాత్రి 11.00 గంటలకు వచ్చినట్లు రాసుకున్నారు. ఆయన పోలీసు స్టేషన్‌కు పోయాడట. డిఎస్పీ గారు, ఆర్‌డీవో గారు, సీఐ గారు, ఎస్పై గారు, ఉమెన్ వెల్ఫేర్ ఆఫీసర్ గారూ అందరూ వచ్చి చూశారు. వీరందరూ వచ్చి చూసిన తరువాత మర్డర్ జరగలేదని తేలిన తరువాత, మానభంగం జరగలేదని తేలిన తరువాత రాత్రి ఒంటి గంటకు సుమోటోగా కేసు బుక్ చేశారు. ఓకే. మేం వద్దనటం లేదు. ఎందుకంటే మా చెల్లెమ్మకు ఇలాంటి వాటిలో బాగా అనుభవమున్నట్లుంది. నాకైతే లేదు. సుమోటోగా కేసు ఎప్పుడు బుక్ చేస్తారు? జరిగిన సంఘటనను కాని, జరిగిన స్థలాన్ని కాని ఎవరూ చూడకపోతేనే చేస్తారు. కాని ఇక్కడ అందరూ కళ్లారా చూస్తున్నారు. ఆర్‌డీఓ చూశారు. డీఎస్పీ చూశారు. ఏమీ జరగలేదని చెప్పారు. 19వ తారీఖున జిల్లా కలెక్టర్ వచ్చారు. ఎస్పీ వచ్చారు. 18 మంది అమ్మాయిల్ని ఒక్కొక్కరినీ, వాళ్ల తలిదండ్రులతో సహా విడివిడిగా ఇక్కడేమైనా జరిగిందా అని వందల సార్లు విచారించినా మాకేమీ జరగలేదు, మేం ఇక్కడ హాయిగా ఉన్నామని , కాంగ్రెస్ పార్టీ వారి వదంతులు తప్ప ఇక్కడేమీ లేదని చెప్పారు. ఇది వారి మధ్య పర్సనల్‌గా జరిగిన కుట్రలో భాగమని అక్కడున్న వాళ్లు చెప్పారు. 19 వ తారీఖున ఆర్‌డీఓ గారు ఈ గోలంతా ఎందుకయ్యా రామారావ్, ఆ కేరళ అమ్మాయిలకు వాళ్ల ఒరిజినల్ సర్టిఫికెట్లిచ్చేసి వాళ్ల తలిదండ్రులతో పాటు పంపించెయ్యమని చెబుతూ ఒక ఎండార్స్‌మెంటు ఇచ్చారు. ఇదిగోండి ఆర్‌డీఓ గారి సంతకంతో వున్న ఎండార్స్‌మెంటు కాపీని మీకు పంపిస్తున్నాను దయచేసి చూడండి సార్.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః అవన్నీ నేను నిన్ననే చూశాను నర్సింహులు గారూ ......

(కాంగ్రెస్ పక్షం వైపు నుంచి అంతరాయం )

తరువాత వాళ్లు వెళ్లిపోయే ముందు నీతు, శైలజ, లీనా అనే ఐదుగురు అమ్మాయిలు మేమిక్కడ హాయిగానే ఉన్నాము. కావాలనే వదంతులు పుట్టించారు. మా భవిష్యత్తుకు ఇబ్బంది పెట్టే పరిణామాలుంటాయని మేం వెళ్లిపోతున్నామని బాధపడ్డారు. వాళ్ల తలిదండ్రులు కూడా బాధ పడుతూ ఇంత మంచి ఇన్‌స్టిట్యూషన్‌ని దెబ్బకొడుతున్నారని రాసి ఆ పిల్లలు, తలిదండ్రులూ వెళ్లిపోయారు. చూడండి అధ్యక్షా, ఆర్‌డీఓ ఇచ్చిన ఆదేశం మేరకు వాళ్లు వెళ్లారు. కాని ఈయన వాళ్లందర్నీ ఏదో పరార్ చేసినట్లుగా, ఈయన ఏదో దొంగతనం చేసి తప్పించుకున్నట్లుగా చిత్రీకరించడం చాలా బాధాకరం. వాళ్లంతా ఆ పిల్లల తలిదండ్రులూ, అన్నదమ్ములూ మొత్తం అందరూ కుటుంబాలతో హాయిగా నవ్వుకుంటూ 20 తారీఖున ఈవిధంగా ఫోటోలు దిగారు( అంటూ ఆ ఫోటోలు సభలో చూపించారు)

సభలోని పెద్దలదరూ ఆలోచన చేయండి. మీరే చెప్పండి. చెయ్యని తప్పుకు బలిచేసే విధానాన్ని తీవ్రంగా ఖండించాల్సిన అవసరమున్నది. మానవతావాదులు, దళితవర్గాల్ని ప్రేమించగలిగిన వారందరినీ, ఏ ఒక్కరైనా సరే దయచేసి ఆలోచన చేయవలసిందిగా కోరుతున్నాను. ఈ ఫోటోల్ని తమకు పంపిస్తున్నాను. (ఆ ఫోటోల్ని అధ్యక్ష స్థానంలో ఉన్న గౌరవ ఉపసభాపతి గారికి పంపించారు)

ముఖ్యమంత్రి గారుంటే బాగుండేది..... అంతా ఆరణ్య రోదన....... వారు నిన్న ఉన్నారు. వారు నిన్న మా మీద నిందలేసి వెళ్లి పోయారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రి అంటే ఒక పెద్ద మనిషి, ఈ రాష్ట్రంలోని ప్రతి వ్యక్తికి కన్నతండ్రిలా ఉండాల్సిన వారు ఈ విధంగా దళితవర్గాల ఉసురు తీసుకోవడం అన్యాయం. ఇదుగో చూడండి...... (వారి కుటుంబసభ్యులతో కూడిన ఫోటోలు చూపించారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః నర్సింహులు గారూ కంక్లూడ్ చేయండి......

ఎందుకు చెబుతున్నానంటే బిడ్డ పెళ్లి ఆగిపోయింది. భార్య ఉరివేసుకునే పరిస్థితిలో ఉంది. కుటుంబంలో ఏ ఒక్కరూ బ్రతికే అవకాశం లేదు. నిలువునా అడ్డంగా నరికేసే పద్ధతిలో ప్రవర్తించిన తీరును, దళితుల గోడును వినిపించడానికి సాక్ష్యాలతో సహా చూపిస్తున్నాను. ఇవి కెమెరాలో వస్తాయో రావో నాకు తెలియదు కాని దయచేసి ఇవి కెమెరాలో వచ్చేలా చూడండి..... (అంటూ శాసన సభలొని కెమెరా ముందు వాటిని ప్రదర్శిచారు.)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః పెద్దలందరికీ చూపించారు. మళ్లీ కెమెరాకు ఎందుకు చూపుతారు ఆ ఫోటోలు?: Don't get distracted. That is not correct.

శ్రీ ఎమ్.నర్సింహులుః నేను చేప్పేది వినడానికి ముఖ్యమంత్రి గారు రావాలని ఇప్పటికీ ఆశపడుతున్నాను. దయచేసి ఒక నిమిషమైనా రావాలని కోరుతున్నాను.

( అంతరాయం)

ఓకే. వాళ్లు కేరళకు వెళ్లిపోయిన ఘట్టం అయిపోయింది. ఈ లోపల మా నాయకుడు చంద్ర బాబు నాయుడు గారు లాంటి మంచి వ్యక్తిత్వమున్న వాళ్లం మేమెవరం స్పందించలేదు.

(కాంగ్రెస్ పక్షం వైపు నుంచి అంతరాయం )

నేనేం చెప్పాను ...... నిజమే చెప్పాను. తప్పెవరిది అన్నది ప్రజలందరూ చూశారు. దయచేసి నేను మాట్లాడిన తరువాత మీ వాదనలేమైనా వుంటే అప్పుడు మాట్లాడండి. ఆ ఘట్టం పూర్తయింది. దాని తరువాత సడన్‌గా కేరళ వెళ్లిన అమ్మాయిలు వచ్చారు. మన హోంమంత్రి గారి భర్త ఇంద్రా రెడ్డి నాకు ప్రాణ స్నేహితుడు. నా స్నేహితుని మిసెస్ హోంమంత్రి అయినప్పుడు: I myself felt very happy. వ్యక్తిగతంగా కూడా నేను ఆనందించాను. నిజంగా మా పార్టీ తరపున కూడా మేం అభినందించాము. ఎందుకంటే నేను ఇంద్రారెడ్డి గారు ఒకే హాస్టల్లో, ఒకే ప్లేట్‌లో భోజనం చేసిన వాళ్లం. కాని పాపం హో మంత్రి గారి చేత ఈ విషయంలో సిఎమ్ గారు తయారు చేయించిన నోట్‌ను చదివించారు. ఆ నోట్‌లో ఏముంది అధ్యక్షా?

శ్రీమతి కొండా సురేఖః అధ్యక్షా...........

(అధికార మరియు ప్రధాన ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం )

ఎస్, సిఎమ్ గారు హోంమంత్రి గారి ద్వారా ఒక నోట్ చదివించారని చెప్పాను తప్పా?

MR.DEPUTY SPEAKER: Not acceptable. You are discussing in detail this subject. Please try to complete.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, నర్సింహులు గారికి నా మనవి ఒక్కటే. సిఎమ్ గారు రావాలని, ఇప్పటికే వారు ఇక్కడ లేకపోవటం సవ్యంగా లేదంటున్నారు. అధ్యక్షా, షెడ్యూల్ మేరకు ప్రతి రోజూ విధిగా కౌన్సిల్‌లో కూడా విధులు నిర్వర్తించాల్సి వుంటుందని వారికి తెలియనిది కాదు. షెడ్యూలు ప్రకారం వారు ఈ రోజు అక్కడ ఉండాలి. అందువల్ల వారు అక్కడున్నారు. నర్సింహులు గారు ముఖ్యమంత్రి గారు ఇక్కడికి రావాలన్నారు. ఒకె. వారి మీదున్న గౌరవభావంతో వారు అలా అన్నందుకు సంతోషించాల్సిందే. కాని సిఎమ్ గారు రాసిచ్చిన నోట్‌ను హోంమంత్రి గారి చేత చదివించారని మాట్లాడటం చూస్తుంటే ఏమైనా సభేనా ఇది?
మ.12.00

మీరు కాగితాలను వెనక నుండి తీసుకొని చదవడం సభలోని సభ్యులంతా చూస్తున్నారు. మీరు ప్రతీ కాగితాన్ని వెనుక నుండి తీసుకొని చదవడం అందరూ చూస్తున్నారు. ఏమి గుడ్డివాళ్లు అనుకుంటున్నారా? ఇక్కడ గుడ్డి వాళ్లు లేరు. వారు సమస్యను గురించి మాట్లాడితే సాంప్రదాయబద్ధంగా ఉంటుంది. జవాబు చెప్పవలసిన వారు చెబుతారు. అంతేకాని, సబితమ్మ గారిని ..... సార్, ఒక మహిళ హోం మినిస్టర్‌గా పనిచేస్తుంది. నాకు చాలా గౌరవం ఉంది అని అంటే సంతోషించాను. ఆమెకి ఏమీ తెలియనట్లు ముఖ్యమంత్రి గారు రాసిస్తే స్టేట్‌మెంట్ చదువుతుందా? అట్లా belittle చేయబాకండి.

సార్, ఇంకొకటి. శాసనసభా కార్యక్రమాలు జరుగుతున్నప్పుడు, హోం మినిస్టర్‌గా సబితమ్మ గారికి లా అండ్ ఆర్డర్ బాధ్యతను కూడా అప్పగించారని గుర్తుపెట్టుకోండి నర్సింహులు గారూ. ఒకొక్కరికి ఒకొక్క సబ్జెక్ట్‌ని అప్పగించారు. ఎనర్జీ పోర్ట్‌ఫోలియోని నాకు అప్పగించారు. కమర్షియల్ ట్యాక్సెస్ సబ్జెక్ట్ గల్లా అరుణ కుమారి గారిని చూడమన్నారు. ఇలా ముఖ్యమంత్రిగా ఎవరున్నా కూడా వర్క్‌ని డిస్ట్రిబ్యూట్ చేయడం కొత్త కాదు. ఇది కొత్త సాంప్రదాయం కాదు. పాత కాలంలో కూడా ఉంది. మీరు పరిపాలన చేసినప్పుడు కూడా ఈ వర్క్ డిస్ట్రిబ్యూషన్ ఉంది. ముఖ్యమంత్రి గారి దగ్గర లా అండ్ ఆర్డర్ సబ్జెక్ట్ లేదు. ఇంక్లూడింగ్ లా అండ్ ఆర్డర్ శాసనసభలో జవాబు చెప్పడానికి ఆమెకు అథారిటీ ఉంది.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు: సార్, లా అండ్ ఆర్డర్ ఎవరి దగ్గరుంది? రెండవది, మంత్రి గారు వ్యక్తిగతంగానే చేశారు అనుకుందాము కొంచెం సేపు. కె.వి.పి. రామచంద్రారావు గారిని ఎందుకు వేయవలసి వచ్చింది?

మిస్టర్ డిప్యూటి స్పీకర్: సభలో లేని వ్యక్తుల పేర్లను మనం ప్రస్తావించవలసిన అవసరం లేదు. There is no need. Un-necessarily, you are creating an issue. సభలో లేని వ్యక్తి పేరును మనం ఇక్కడ ప్రస్తావించవలసిన అవసరం లేదు. సబ్జెక్ట్ నుండి మీరే డీవియేట్ అవుతున్నారు. సబ్జెక్ట్ పైన మాట్లాడండి. Technically, we are supposed to get only clarifications. మీరు డిస్కషన్‌లోకి వెళ్లారు. అయినా నేను పర్మిట్ చేస్తున్నాను. ఎందుకు మీరు డీవియేట్ అవుతున్నారు చెప్పండి?

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు: మమ్మల్ని చెప్పనివ్వండి సార్. ఉరితీసే ముందు నీ చివరి కోరిక ఏమిటి అని అడుగుతారు. ఈ హౌస్‌లో మాకు మాట్లాడే అవకాశాన్ని కల్పించండి. మీలో ఎవరికి అన్యాయం జరిగినా మాట్లాడేది నేనే, అది గుర్తుపెట్టుకోండి. తమ్ముళ్లూ, అది అర్థం చేసుకోండి.

నేను మాట్లాడేది రాజకీయం కానే కాదు. రామారావు గారి విషయంలో కలెక్టర్, ఎస్.పి స్పందించి అక్కడ ఏమీ జరగలేదు అని అన్నారు. నిజంగా తప్పు జరిగితే ఈ పార్టీ నుండి ఎవరమూ ముందుకు వచ్చే వారిమి కాదు. మూడు రోజుల దాకా నేను ఏమీ మాట్లాడనే మాట్లాడలేదు. ప్రెస్ వాళ్లు నన్ను అడిగారు. నర్సింహులు గారూ, రామారావు గారి విషయంలో మీరు ఏమీ స్పందించడం లేదెందుకూ అని అంటే, విషయాలు తెలిసేంతవరకూ నేను స్పందించను, ఏ కులం అయినా కానీ తప్పు జరిగిందా లేదా అనేది తేలాలి, తేలిన తరువాతే మాట్లాడాలి తప్ప, అప్పటి దాకా నేను మాట్లాడను అని నేను మాట్లాడలేదు. పార్టీ నుండి కూడా ఎవరూ మాట్లాడలేదు. మా నాయకుడు కూడా మాట్లాడలేదు. కలెక్టర్, ఎస్.పి, జిల్లా అధికారులు క్లియర్‌గా చెప్పారు. ఏ విషయం పైన అయినా సరే, తేల్చి చెప్పగలిగే ఆఫీసర్లు ఎస్.పి, కలెక్టర్‌లు. ఆర్.డి.ఓ స్టేట్‌మెంట్ కూడా ఇక్కడ ఉంది. ఏమీ జరగలేదని ఆర్.డి.ఓ, డి.ఎస్.పి గారు క్లియర్‌గా చెప్పారు. ఇది సాక్షి పేపర్‌లో వచ్చింది. ఇది మానసిక ఆవేదన. నిన్న రామారావు అయ్యాడు, రేపు నర్సింహులు అవుతాడు, ఎల్లుండి మా తమ్ముళ్లు ఇంకెవరైనా అవుతారు.

అధ్యక్షా, గతంలో కాదు ఇప్పటికీ కూడా భూస్వాములు, పెత్తందార్లు దళితులకు, దళిత మహిళలకు అన్యాయం చేస్తున్నారు. వారి పై దోపిడీలు, మానభంగాలు చేస్తున్నారు. వారు ఎదురు తిరిగితే బెదిరించి పోలీసు స్టేషన్లకి ఈడ్చి హత్యలు చేస్తున్న భూస్వామ్య వ్యవస్థ ఇది. కొండను తవ్వి ఎలుకను పట్టారు. హత్య లేదు, మానభంగం లేదు. చివరికి, అమ్మాయి చెయ్యి పట్టాడంట! అమ్మాయి చెయ్యి రామారావు పట్టుకోలేదు. ఆకర్ష్ పేరు మీద రామారావు ★★రాజశేఖర రెడ్డి పట్టాడు. ఆకర్షితుడు కాకపోతే కేసు. ఆపరేషన్ ఆకర్ష్‌లో ప్రసన్న కుమార రెడ్డి, బాలా నాగిరెడ్డిలు లొంగారు. అదే విధంగా అధికారం ఉందని జెడ్.పి.టి.సిలను లొంగదీసుకున్నారు.

MR. DEPUTY SPEAKER: You are not supposed to make any allegation against the Members, unless you give in writing. This is not as per procedure. You cannot make an allegation against the Member. He is your own party Member that you are making allegation. Unless you serve the notice, how can you do that?

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు: వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు ఒక ముఖ్యమంత్రిగా ఉండి, ఇవ్వాళ తెలుగుదేశం పార్టీని, ముఖ్యంగా దళితులని ఏ విధంగా చిన్న చూపు చూస్తున్నారో చూడండి. ఆ విధంగా వాళ్ల ★★ పట్టుకొన్నారు. ఆకర్ష్‌కి ఆకర్షితులు కాకపోతే ఈ విధంగా కేసులు పెట్టి ఘోరంగా అన్యాయాలకు గురి చేస్తున్నారు. తన పిల్ల ఉరివేసుకునే పరిస్థితులలో ఉంది. పెళ్లి అయ్యే అమ్మాయికి పెళ్లి కాకుండా పోతుంది. ఈ ప్రభుత్వం దుర్మార్గంగా ఆలోచిస్తుంది. ఇంకా చాలా ఉంది అధ్యక్షా.

MR. DEPUTY SPEAKER: Narsimhulu garu, you have taken sufficient time.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు : ఇంకొక అయిదు, పది నిమిషాల్లో ముగిస్తాను.

MR. DEPUTY SPEAKER: No, No. I cannot give you 10 minutes.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు : రైట్, మీకు నచ్చిన విధంగానే మాట్లాడతాను.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ : దయచేసి, సభ గౌరవాన్ని కాపాడే విధంగా మాట్లాడండి.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు : మంత్రి గారి ఇంటి వద్దకు వచ్చారు. నేను, మా ఎం.ఎల్.ఏలు, ఎం.పీలు అందరూ ముఖ్యమంత్రి గారి ఇంటికి వెళ్లాము. అయ్యా ముఖ్యమంత్రి గారు, తప్పు చేయలేదని కలెక్టర్, ఎస్.పి చెప్పారు, రేప్ జరగలేదని, మర్డర్ జరగలేదని చెప్పారు కదా, ఎందుకు ఒక దళితుడి పైన సి.బి. సి.ఐ.డి ఎంక్వయిరీ వేశారని అడిగాము. ఆయన కొత్తగా ఎం.ఎల్.ఏగా ఎన్నికయ్యాడు, ఎం.ఎల్.ఏ కాకముందు పరిస్థితి వేరు. మీ పార్టీ వాళ్లు, పిల్లి డేవిడ్ కుమార్ అని ఎవరో దారిన పోయే దానయ్య పేరు మీద కేసు బుక్ చేశారు, ఇది మంచి పద్ధతి కాదని మేము రిక్వస్ట్ చేసాము. మమ్మల్ని అరెస్ట్ చేసి తిరుమలగిరి పోలీసు స్టేషన్‌లో పెట్టారు, సికిందరాబాద్ పోలీస్ స్టేషన్‌లో పెట్టారు. నా తడాకా చూపిస్తా, తెలుగుదేశం పార్టీతో గేమ్ ఆడుకుంటున్నా, ఆ గేమ్‌లో భాగమే ఈ రామారావు గారి కేసు అన్నట్లుగా ఈ వ్యవహారం ఉందని ఈ సందర్భంగా నేను మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, మంత్రిగారిని, ముఖ్యమంత్రి గారిని, గవర్నర్ గారిని, హ్యూమన్ రైట్స్ కమీషన్‌ని కలిశారు. ఎవరు కలిపించారు అధ్యక్షా? అంత తొందరగా కేరళాకి వెళ్లిన వారు, మేము బాగున్నామని ఎస్.పితో, కలెక్టర్‌తో చెప్పిన వాళ్లు, తల్లిదండ్రులతో సహా ఇన్‌స్టిట్యూషన్ బ్రహ్మాండంగా ఉందని చెప్పారు, అక్కడి నుండి పోలీసులను పంపించింది నిజం కాదా? అదే కాకుండా, గవర్నర్ అపాయింట్‌మెంట్ కోసం సి.యం పేషీ పర్మిషన్ తీసుకోలేదా? హ్యూమన్ రైట్ కమీషన్ పర్మిషన్ తీసుకోలేదా? హోం మినిస్టర్ గారి ఇంటికి వచ్చి వాళ్లు ఏమి చెప్పారు? వాళ్లు ఏమి బెదిరించారో కాని, వీళ్లు పెట్టిన బలవంతానికి లొంగి వాళ్ల జీవితాలతో ఆడుకున్నారు. ఓ.కె. రైట్, వాళ్లకు హాస్టల్‌లో వసతి కల్పించారు, విద్యా బుద్ధులు నేర్పిస్తామన్నారు. వాళ్లకు అన్యాయం జరిగిందని అన్నారు. ఒక్క మాటను మనవిచేస్తున్నాను. వాకపల్లి గిరిజనులైన 11 మంది మహిళలు మమ్మల్ని రేప్ చేశారు, మేము బతకలేము, మా ఇంట్లోని భర్తలు మమ్మల్ని వెలి వేశారని కూంబింగ్‌కి వచ్చిన పోలీసు వాళ్లతో చెప్పారు. మీ గవర్నమెంట్ ఏమి చేసింది సార్, మీ ప్రభుత్వం ఏ విధమైన న్యాయం చేసింది? చివరికి నాగిరెడ్డి సంబంధిత కార్యదర్శి, అన్యాయం జరిగింది, అక్కడ ఎస్.పిని తీసివెయ్యండి, కలెక్టర్‌ని తీసివెయ్యండి, వాళ్ల మీద యాక్షన్ తీసుకోండి అని చెప్పారు. మాకు అన్యాయం జరిగిందని ఓపెన్‌గా మహిళలు వచ్చి చెబితే పట్టనట్లు ఉండడమే కాక, ఈ ముఖ్యమంత్రి గారు ఏమీ జరగలేదని సర్టిఫికేట్ ఇచ్చారు.
మ.12.10

హరిజన, గిరిజన, బడుగు, బలహీన వర్గాల వారి గొంతు ఎలా నొక్కుతున్నారో దీనిని బట్టి అర్థమవుతుంది. క్రీడాకారులు మంత్రిగారికి చాముండేశ్వరీ నాథ్‌గారి గురించి మంత్రిగారికి స్వయంగా చెప్పారు.వారు మమ్ములను సెక్యువల్ హెరాస్‌మెంట్‌కు గురి చేస్తున్నారని చెప్పారు.

MR.DEPUTY SPEAKER : Rosaiah Garu

(అంతరాయం )

డా.కె.రోశయ్య: అధ్యక్షా, తాము మాట్లాడమని ఆదేశిస్తేనే లేచి నిల్చున్నాను. డైరెక్ట్‌గా నా మీదకొచ్చేట్టున్నారు. కూర్చో. సభను హుందాగా, గౌరవంగా నడుపుకుందాము. ఈ సంఘటన గురించి మాట్లాడడానికి లేవలేదు. నేను మాట్లాడను కూడా. నాకు తెలియదు . నేను ఒక మాట మనవి చేస్తున్నాను.

(టిడిపి సభ్యుల నుండి అంతరాయం)

మిమ్ములను ★★ పంపాలి తప్పు ఇంకొకటి కాదు. ఒక పెద్ద రవ్వంత కరెక్ట్ అని రైటని, లేచి లేచి పడుతున్నావు కూర్చో.

(Interruptions)

MR. DEPUTY SPEAKER :Please sit down. Please don't do that. Please sit down.

(Interruptions)

డా.కె.రోశయ్య: దయాకర్‌రావుగారు మీ ప్రక్కన, వెనుక ఉన్న వారు మాట్లాడే మాటలు, చేస్తున్న చేష్టలు మీకు కనపడకపోతే ఎలా? అదే మీరు మాట్లాడవచ్చు.

శ్రీ ఇ.దయాకర్ రావు: నేను మిమ్ములను ఏమి అనడం లేదు.

డా.కె. రోశయ్య: నాకు అంత ఓపిక లేదు. మీ మిత్రులు ఏ రకంగా పడితే ఆ రకంగా మాట్లాడితే సహించే మనస్తత్వం కాదు నాది. తప్పుంటే తలవంచుతా. అపహాస్యం చేస్తే మాత్రం బాగుండదు. స్పీకర్‌గారి పర్మిషన్ తీసుకుని మాట్లాడుతుంటే , పర్మిషన్ లేకుండా ఎగిరెగిరి పడే వారిని ఎందుకు కూర్చో పెట్టరు?

శ్రీ ఎ.రేవంత్‌రెడ్డి: గవర్నమెంట్‌లో ఉన్న మీకు తెలియదంటే ఎలా?

(అంతరాయం )

డా.కె. రోశయ్య: నర్సింహులుగారు విషయం తెలుసుకొని మాట్లాడారు. వారితో నేను విభేదించడం కాని ఖండించడం కాని చేయను. ఆ సంఘటన పూర్వపరాలు నాకు తెలియదు. నేను తెలుసుకునే ప్రయత్నం చేయలేదు.

శ్రీ ఎ.రేవంత్‌రెడ్డి: దళితుడికి అన్యాయం జరిగితే తెలుసుకోరా?

(అంతరాయం )

డా.కె. రోశయ్య: ఎలాగో నాకు అర్థం కావడం లేదు. చంద్రబాబు నాయుడుగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఒకరిద్దరి సభ్యుల వల్ల ప్రతిపక్ష నాయకులుగా మీకు గౌరవం పెరగదు. కొంచెం కంట్రోల్ చేసుకోండి. ఖాళీ డబ్బాలో రాళ్లు వేస్తే గలగలలాడతాయి. నిండు డబ్బాలో ఏమి ఉండదు. ఈ సభలో పర్మిషన్‌తో మాట్లాడే వారికి మాట్లాడడానికి కూడా లేదు. వారంతా మాట్లాడుతూ ఎదుటి వారి మాటను వినిపించుకోరు. మీ ఇష్టం వచ్చినట్టు సభ నడవాలా? మీరు కేకలు పెడితే కూర్చోవాలా? మీరుండమంటే ఉండాలా? మీరు పొమ్మంటే పోవాలా?

MR. DEPUTY SPEAKER: Rosaiah Garu, please don't get agitated.

డా.కె. రోశయ్య: నేను కూడా కొంతకాలం లెజిస్లేటర్‌గా ఉన్నాను. నేనూ చూశాను. హీటెడ్ డిస్కషన్‌లో వచ్చినపుడు మాట్లాడడం వేరు.

(అంతరాయం )

ఇలా వ్యవహరించకండి. మీరొక్కరు కూడా నోరు విప్పడానికి వీలు లేకుండా మా వాళ్లు అరవగలరు.

(ఈ దశలో ట్రెజరీ బెంచెస్ వైపు నుండి అరుపులు, కేకలు )

నోరు విప్పడానికి కూడా ఆస్కారం లేదు. నర్సింహులుగారు మాట్లాడిన దానిలో ఖండించడానికి కాని సపోర్టు చేయడానికి కాని కాదు. నా విజ్ఞాపన ఒకటే. రామారావుగారు శాసనసభ్యులు . వారి పట్ల అక్రమంగా కేసు బనాయించారనేది విషయము. ప్రతి ఒక్కరూ దళితుడు కనుక కేసు పెట్టారు, దళితుడు కనుక హెరాస్ చేస్తున్నారని అనడం సరి కాదు. ఆయన కూడా ప్రజలతో ఎన్నిక కాబడ్డ ప్రజా ప్రతినిధి .

కాంగ్రెసుపార్టీ సంస్కృతి చూడమని కోరుతున్నాను. దళితులను ఎలా గౌరవించామో ఒకసారి చూడండి. మిగిలిన పార్టీలు గౌరవిస్తున్నాయా? సంజీవయ్యగారి లాంటి వారిని దేశ ఔన్నత్యం కలిగిన వారిని భారతదేశంలో కాంగ్రెసు అధ్యక్షుడుగా చేశారు. ఇక్కడ ముఖ్యమంత్రిగా చేశారు. సుచేత కృపలానీగారిని యు.పి.లో ముఖ్యమంత్రిగా చేశారు. శ్రీ కె.ఆర్. నారాయణన్ గారిని ప్రధమపౌరుడిగా పెట్టిన పార్టీ. ఈ రాష్ట్రంలో ఎంతోమంది అణగారిన వర్గాల వారి నుండి వచ్చిన నాయకులను కాంగ్రెసు పార్టీ అధ్యక్షులుగా, మంత్రులుగా, ముఖ్యమంత్రులుగా చేశాము. ప్రతిసారి రామారావుగారు దళితుడని అనడం న్యాయం కాదు. రామారావుగారికి అన్యాయం జరిగింది. అక్రమంగా కేసు బనాయించారని మాట్లాడండి, కాదనను. మధ్యలో ముఖ్యమంత్రిగారు, కెవిపి. రామచంద్రరావుగారిని పెట్టి , జరిగే అపాయింట్‌మెంట్సును మీరెలా చేస్తారని అంటే ఎలా? గవర్నమెంట్ ఫంక్షన్ చేస్తుంది. గవర్నమెంట్ డ్యూటీస్ చేస్తుంది. గవర్నమెంట్ డ్యూటీస్ గవర్నమెంట్‌కు తెలుసు. వారికి కాని మిగతా వారికి కాని మా వారికి అందరికీ చెబుతున్నాను. నా రెక్వెస్ట్ ఒకటే. అక్కడి వారికి, ఇక్కడి వారికి చెబుతున్నాను. మాట్లాడితే దళితుడు కాబట్టి, దళితుడు కాబట్టి అనే మాట న్యాయం కాదు. వారు శాసనసభ్యులు. వారు జరిగిన విషయాల గురించి ఏమి మాట్లాడినా సైలెంట్‌గా విని, జవాబు చెప్పడానికి ఆమె (హోమ్ మినిస్టరుగారు) నోట్ చేసుకుంటున్నారు. ప్రతి ఆరోపణకు వివరణ ఇవ్వడానికి సమాధానం ఇవ్వడానికి తయారుగా ఉంటారు. ప్రతిసారి ఆ రకంగా అనడం మంచిది కాదు, న్యాయం కాదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: చాలా సార్లు రెక్వెస్ట్ చేశాను. నర్సింహులుగారూ, కంక్లూడ్ చేయమని చెప్పాను. మీరు వినే పద్ధతిలో లేరు. What can I do tell me. This is after all supposed to b e for clarifications. It went like a discussion. I allowed you. You have once again presented the whole picture. Sailajanath Garu wait for a minute. Narsimhulu garu, please conclude.

శ్రీ ఎమ్. నర్సింహులు: ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు వచ్చేది అన్ని వర్గాల వారికి మేలు చేస్తారనే వస్తాయి. దానిలో భాగంగానే షెడ్యూల్డ్ క్యాస్ట్‌కు చెందిన నారాయణన్‌గారిని, మైనారిటీకి చెందిన అబ్దుల్ కలామ్‌గారిని, బాలయోగిగారిని, ప్రతిభా భారతి గారిని తెలుగుదేశం పార్టీ పక్షాన మేము పదవులు ఇవ్వలేదా? మీకు తెలియదా? వారు అన్నారు కాబట్టి చెబుతున్నాను. పెద్దవారు మీరు కూడా మా పట్ల జాలితో ఉండాలి. రాజకీయాలు మాట్లాడినప్పుడు రాజకీయాలు మాట్లాడాలి. నేను రాజకీయాలు మాట్లాడడం లేదు, నాకు అవసరం లేదు.ఈ సభలో నేను ఇండిపెండెంట్‌గా కూడా వచ్చాను. శ్రీపాదరావుగారు స్పీకర్‌గా ఉన్న

సమయంలో ఒక్క రోజు కూడా నిద్ర పోకుండా ఆరేడు రోజులు ఆమరణ నిరాహారదీక్ష చేశాను. ఈ రోజు నా ఆరోగ్యం పాడయింది. నేను నిత్యం చేసే పోరాటంలో బాగంగానే షుగర్, బిపి రావడానికి కారణం అని పెద్దలు గమనించాలి.

కేరళ అమ్మాయిలను అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేయవలసిన అవసరం ఏమి వచ్చింది? ఒక దళితుడిని మీరు పిలిస్తే రాకపోతే ఇలా చేస్తారా? అమ్మాయిలు కావాలని నింద వేసుకుంటారా అని హోమ్ మంత్రిగారు చెప్పారు. అమ్మా, మనస్సాక్షిగా ఒకసారి ఆలోచన చేయాలి. మానభంగం, మర్డర్ అని అన్నారు. ఏమైంది? ఎక్కడికి పోయాయి? చివరికి చేయి పట్టుకున్నారనే కాడికి వస్తారు. వాస్తవంగా రామారావుగారు చేయి పట్టుకోలేదని చెబుతున్నాను. రాజశేఖర్ రెడ్డిగారు రామారావు చేయి పట్టుకునే ప్రయత్నం చేస్తే, వద్దన్నందుకు కేసు అని చెబుతున్నాను. ఇది అవునా, కాదా ఆలోచించండి. గిరిజన మహిళలు రేప్ చేశారని చెప్పినా, ఊరు నుండి వెలేసినా ప్రభుత్వం పట్టించుకోలేదు. చాముండేశ్వరి నాధ్ కేసులో సిబిసిఐడి ఎందుకు వేయలేదు? ఎవరు అడిగారు సిబిసిఐడి? ఆయేషా కేసులో మానభంగం జరిగింది, హత్య జరిగింది, మరల మానభంగం జరిగిందని మీరే చెబుతున్నారు. ఆమె తల్లి ఘోష రాష్ట్రం అంతా వినిపించినా ఈ ప్రభుత్వానికి వినిపించలేదు. ఏమీ జరగని దానికి ఇంత ప్రతిష్టకు పోవలసిన అవసరమేమొచ్చింది? ముఖ్యమంత్రిగారు అదిరించో, బెదిరించో ఇక్కడున్న తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులను కాని అట్టడుగు వర్గాల శాసనసభ్యులను ఏమైనా చేయవచ్చుననే ఆలోచన ఉంటే అది ఆయన మనస్సులో నుండి తీసివేయాలని కోరుతున్నాను.

మ 12.20

ఆ విధంగా కూడా విషయం సార్.

MR. DEPUTY SPEAKER : Narsimhulu garu, please conclude.

శ్రీ యం. నర్సింహులు : ఎందుకు సార్, ఏమిటి సార్ మాట్లాడనివ్వరా? మా భావాలు చెప్పనివ్వరా? ఏమండీ కొంచెం దయ వుంచండి డిప్యూటీ స్పీకర్ గారు, దయచేసి దయ ఉంచండి. ఇంతకంటే అల్లరి చేసే కార్యక్రమాలు వస్తాయా? ఒక కుటుంబాన్ని, దళిత జాతిని అవమానపరిచే రీతిలో ఈ ప్రభుత్వం ప్రవర్తిస్తే నోరు మూసుకొని కూర్చోమంటారా? నేను ఒక మాట మనవి చేస్తున్నాను. ఈ సభకు దేని కోసం వస్తున్నాము?

MR. DEPUTY SPEAKER : Please conclude Mr. Narsimhulu. మీరు దాదాపు 30 నిమిషాలు మాట్లాడారు. Don't say that you have not given time.

శ్రీ యం. నర్సింహులు : వాళ్లకు కూడా ఇవ్వండి సార్, నేను వద్దనలేదు. నేను ఒక మాట మనవిచేస్తాను. ముఖ్యమంత్రి గారి దగ్గరకు మేము 90 మంది ఎంఎల్ఏలము పోయినప్పుడు మేము దీనంగా చెప్పాము, ఇప్పటికైనా మీరు ఆలోచించండి అని ఒకటే చెప్పాము. మీరు పెద్ద మనసుతో ఆలోచించండి. జరగని దానికి ఈ విధంగా చిత్రీకరించి మీకు ఎవరో మిస్‌గైడ్ చేస్తున్నారండి. ప్రతిపక్షంలో మీరు వున్నప్పుడు మీరు ఏ విధంగా పోరాటం చేశారో, మా పార్టీ నాయకుడు గానీ, మేము గానీ అదే రీతిలో పోరాటం చేస్తున్నాము. దయచేసి ఈ విషయాన్ని మీరు అర్థం చేసుకొని కేసు లేకుండా చేయండి. కేసు పెట్టడం న్యాయం కాదు. అదే విధంగా సిబిసిఐడి ఎంక్వయిరీని వెంటనే మీరు విత్‌డ్రా చేసుకోమని చెప్పాను. నేను ఇవాళ కూడా

మనవి చేస్తున్నాను. ఏ మాత్రం మానవత్వం వున్నా ఈ ప్రభుత్వం బేషజాలకు పోకుండా, వెంటనే విత్‌డ్రా చేసు కోవలసిన అవసరం వుంది. ఈ ప్రభుత్వం దళిత జాతికి .....

( అంతరాయం )

డా. యస్. శైలజానాథ్ (సింగనమల): అధ్యక్షా, హౌస్‌ను కంట్రోల్‌లో పెట్టండి. కొంచెం ప్రశాంతంగా వుండి మాట్లాడుకోవచ్చు. నర్సింహులు గారు మొట్టమొదట మాట్లాడుతూనే, what is this sir?

(Interruptions)

MR. DEPUTY SPEAKER : It is the time of the House but not of one Member.మీరు దయ చేసి కూర్చోండి.

DR. S. SAIJALANATH : Sir, I am requesting you all. నిజంగా రామారావు గారికి వాళ్లు ఏమైనా చేయాలనుకుంటే కాసేపు నెమ్మదిగా కూర్చోమని చెప్పండి.

MR. DEPUTY SPEAKER : How many times you have requested me for time. Mike is there. Please conclude. This is not proper. What is this?

శ్రీ యం. నర్సింహులు : అధ్యక్షా, ఇప్పుడు అధికారంలో వుంటే ఒక తీరు, అధికారంలో లేకుంటే ఒక తీరుగా ప్రవర్తించడం ప్రభుత్వంలో వున్న ఏ నాయకుడికీ సరికాదు అనేది నా అభిప్రాయం. ఒక్క మాటలో నేను మనవి చేస్తున్నాను. నిజామాబాద్‌లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రముఖ నాయకులు మరియు పీసీసీ అధ్యక్షులు శ్రీ డి.శ్రీనివాస్‌గారికి చెందిన శాంకరీ విద్యాలయంలో కూడా అమ్మాయిలు నోరు తెరచి మాకు సర్టిఫికేట్ ఇవ్వండి, మాపై సెక్సువల్ హెరాస్‌మెంట్ జరుగుతుందని చెప్పారు. సిబిసిఐడి ఎంక్వయిరీ వేశారు. కానీ అక్కడ పొగ ఏమీ రాలేదు. ఈ పొగ తెలుగు దేశం పార్టీ దళిత ఎంఎల్‌ఏలకే వస్తుందా? నిప్పు లేదా అక్కడ? నిప్పు, పొగ అంతా మీదే. దయచేసి మానుకోమని నేను కోరుతున్నాను. నేను ఒక్కటే మనవి చేస్తున్నాను. ఎటువంటి పరి స్థితులలో కూడా దళిత వర్గాల మీద, అట్టడుగు వర్గాల మీద ఏమైనా, ఏదైనా చెయ్యవచ్చు అనేది ఆ పాత కాలంలో నడిస్తే నడవచ్చు, కానీ ఈ కాలంలో వ్యక్తిత్వం కలిగిన శాసన సభ్యులు వున్నారు, మీరు ఎంత ప్రలోభపె ట్టినా మీ ప్రలోభాలకు లొంగనటువంటి శాసన సభ్యులు అన్ని పార్టీలలో వుండవచ్చు, తెలుగుదేశం పార్టీలో ప్రముఖంగా వున్నారని నేను మనవి చేస్తున్నాను. కాబట్టి లొంగదీసుకొనే ఆకర్ష్ పథకంను మా మీద ప్రయోగం చేసి మీరు అభాసుపాలు కావద్దు. ఇంకొక మాట కూడా మనవి చేస్తున్నాను. ఇప్పటికైనా ముఖ్యమంత్రి గారు ప్రేమ కలిగినటువంటి నాయకులు. వారు జెరూసలేంకు కూడా వెళ్లి వచ్చారు. నేను కూడా దేవుడిని నమ్ము తాను అధ్యక్షా, చాలా సంతోషం. ప్రేమను బట్టి ఆలోచన చేయాలి. ఎవరి మీద కసి తీర్చుకుంటాము? ఎవరితో పోట్లాట పెట్టుకుంటాము? ఏ వర్గాల కోసం మనం పని చేస్తామనేది ఆలోచన చేయాలి. ఏ వర్గాల కోసమైతే పని చేస్తున్నామని రోజూ వల్లించేటటువంటి ఈ వేదాలు, దయ్యపు వేదాలన్నీ మా మీద ప్రయోగిస్తే ఎట్లా? ఈ విధంగా ప్రయోగించి అట్టడుగు వర్గాల నుండి వచ్చినటువంటి పేద ప్రజలను, పేద శాసన సభ్యులను, పేద నాయకులను అణచివేసే విధానం ఈ ముఖ్యమంత్రి మార్చుకోవాలి. కేసు వెంటనే విత్‌డ్రా చేసుకొని దళిత జాతికి క్షమాపణ చెప్పవలసిన అవసరం వుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

డా. యస్. శైలజానాథ్ : అధ్యక్షా, సభ్యులను కొంచెం సావధానంగా వినమని కోరుతున్నాను. నర్సింహులు గారు పైకి లేచినప్పుడు అతను మాట్లాడుతూ కూడా తన పోరాట జీవితం గురించి మాట్లాడిన

ప్పుడు చాలా చక్కగా మాట్లాడి, నేరం చేస్తే శిక్షించండి అని చెబుతారనుకున్నాను. ఈ అంశాన్ని ఒక రెండు, మూడు భాగాలుగా చేసి మాట్లాడితే బాగుంటుంది. రెండవదేమంటే రామారావు గారు ఇప్పుడు ఈ రోజు రంగంలోకి తెచ్చిన కుల రాజకీయాలు. మూడవది చంద్రబాబు నాయుడి యొక్క పాత్ర. ఈ మూడు అంశాలుగా మాట్లాడితేనే దీనిలో అంతో,ఇంతో న్యాయంగా వుంటుందని అనుకున్నాను.

( అంతరాయం )

నేను ఏమన్నాను అధ్యక్షా? నేను మాట్లాడబోయే గంటా, గంటన్నర సమయంలో ఎవరినీ రెచ్చగొట్టకూడదని అనుకున్నాను.

MR. DEPUTY SPEAKER : You have not been given so much time. Please conclude.

డా. యస్. శైలజానాథ్ : సమయం ఇవ్వాలి అధ్యక్షా, సమయం ఇవ్వకపోతే ఎట్లా అవుతుంది? ఒక గంటా, గంటన్నర సమయం...

( అంతరాయం )

అధ్యక్షా, కుల రాజకీయాల గురించి కూడా చాలా గట్టిగా పది, ఇరవై, ముప్ఫయి, నలభై సార్లు దళితుల పేర్లను ముందు పెట్టి మాట్లాడిన సంగతి గమనించాలని కోరుతున్నాను. మీద్వారా ఈ రాష్ట్ర ప్రజానీకానికి, రాష్ట్రంలో వున్న వివిధ రాజకీయ పార్టీల కార్యకర్తలకు నేను చెప్పవలసింది ఏమంటే ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో కుల రాజకీయాల ప్రారంభ ప్రస్తావన ప్రముఖంగా రాజకీయ రంగం మీద గానీ, సాధారణ మానవుడి జీవితం మీద గానీ తెలుగు దేశం పార్టీ ఆవిర్భావం తరువాత మాత్రమే వచ్చిందని నేను చెప్పాలని అనుకుంటున్నాను.

( అంతరాయం )

అధ్యక్షా, కూర్చోని వినాలి, వినకపోతే లాభం లేదు. వినకపోతే చెయ్యగలిగింది ఏమీ లేదు. కేవలం తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మీకు గుర్తు వుండకపోవచ్చు, ఇక్కడ చాలామంది పెద్దవాళ్లకు గుర్తు వుంటుంది. వివిధ కళాశాలలో గానీ, హాస్టళ్లలో గానీ మీది ఏ కులం అని అడగడానికి సంకోచించేవారం. నాకు ఇంకా గుర్తుంది. మన కులమా, కాదా అని కనుక్కోవడం చాలా కష్టం. కుల ఉత్సాహవంతులు రికార్డులు చూసి తెలుసుకొనేవారు. కానీ వీరి రాజకీయ ప్రవేశం తరువాత మీరు మా వాళ్లా, కాదా, మనం మనం ఒక్కటేనని ఈ రాజకీయాలలో చొప్పించిన ఘనత ఈ తెలుగుదేశం పార్టీది అధ్యక్షా, నిజం. నర్సింహులు గారు గుర్తు పెట్టుకోవాలి. నర్సింహులు గారు దళితుల గురించి చాలా మాట్లాడారు, వాస్తవమే. మధిర, కుప్పం సంఘటనలకు ప్రత్యక్ష సాక్షి. నీరుకొండకు ప్రత్యక్ష సాక్షి. ఆయన ధర్మ పోరాటం చేశారు అధ్యక్షా, ధర్మ పోరాటం. బహుశా ఆ ధర్మ పోరాటంలో నెగ్గిన వాళ్లు ఎవరో ఆయనకే బాగా గుర్తుండి వుంటుంది. గుర్తుపెట్టుకోమని కోరుతున్నాను. ఈ రోజున...

( అంతరాయం )

అధ్యక్షా, చాలా లోపలకు వెళ్లవచ్చు, ఇంకొక రోజు మాట్లాడదాము. ఇంకొక రోజు ఈ అసెంబ్లీలో దళిత రాజకీయాల గురించి మాట్లాడదాము. ఆ సమయం తీసుకుంటాము. రామారావు గారు నిన్న మాట్లాడారు. నర్సింహులు గారు ఉపన్యాసం మొదలుపెట్టే ముందర రామారావు గారు ఆ స్టేట్‌మెంట్ తెచ్చుకొని చదివితే కాస్త బాగుండేదని నేను అనుకుంటున్నాను. ఎందుకంటే రామారావు గారు నిన్న అసెంబ్లీలో నిలబడి ఒక ప్రకటన

చేశారు. ఆ ప్రకటనలో వున్న అసంబద్ధమైన అనేక విషయాలు గమనించలేదేమోనని నా అభిప్రాయం. దీనిలో మొత్తంగా గమనించినప్పుడు రామారావు గారిని నేను పెద్దగా పట్టించుకోలేదు. రామారావు గారి పైన ఆరోపణ వచ్చింది, ఆయన నిందితుడు. 4 గంటల సమయంలో అతని కళాశాల ముందు దాదాపు వెయ్యి, రెండు వేల మంది ప్రజలు గుమిగూడారు. అక్కడ హత్య జరిగింది, మానభంగం జరిగిందని ఒక రూమర్ స్ప్రెడ్ అయింది.

మ.12.30

ఆ రూమర్ స్ప్రెడ్ అయిన తరువాత జరిగిన సంఘటనల పరంపరను గమనిస్తే చివరకు ఎవరైనాసరే రామారావుగారిని నిందితులుగా భావించకుండా ఉండటం సాధ్యం కాదని నేను చెప్పాలనుకుంటున్నాను.

(తెలుగుదేశం సభ్యులనుండి అంతరాయం)

ఎందుకయ్యా? బాలకృష్ణ కేసు నాకు గుర్తుకు వస్తుంది. పోలీసుల విషయం నాకు గుర్తుకు వస్తుంది, నన్ను అవన్నీ మాట్లాడనీయకండి. రామారావుని మరింత ముక్కలు కొట్టాలని మీరు అనుకుంటున్నారు. రామారావు ఈరోజున చంద్రబాబునాయుడుగారు సాగిస్తున్న ★★ రాజకీయ యాగంలో మండిపోతున్న వ్యక్తి .

(అంతరాయం)

(ఈ సందర్భంగా తెలుగుదేశంపార్టీకి చెందిన శాసనసభ్యులు స్పీకర్ పోడియంవద్దకు వచ్చారు)

డా. ఎస్. శైలజానాథ్: అధ్యక్షా, వారు రన్నింగ్ కామెంట్రీ ఆపేస్తే బాగుంటుంది. అధ్యక్షా, ఒక దళితుడు................ అధ్యక్షా, ఏమిటిది?

(అంతరాయం)

MR. DEPUTY SPEAKER: Allegations, counter allegations are being made by both sides. This is the way in which the House is functioning. It is happening from both sides.

(అంతరాయం)

("క్షమాపణ చెప్పాలి" అని ఈ సందర్భంగా పోడియంవద్ద ఉన్న తెలుగుదేశంపార్టీ గౌరవ శాసనసభ్యులు నినదించారు.)

డా. ఎస్. శైలజానాథ్: చంద్రబాబునాయుడు పార్టీ చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఈ రాష్ట్రంలో కుతంత్రాలతోను, కుళ్లుతోను అధికారం సంపాదించటమే .................

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటి స్పీకర్: మీ తరపునుండి అట్లానే ఉంది, అటువైపునుండి కూడా అటువంటి సమాధానమే ఉంటుంది. హౌస్‌ను గౌరవంగా నడుపుకుందాం. మంచి అంశాలపైన చర్చించారనే భావన అందరికీ కలగాలి.

(అంతరాయం)

డా. ఎస్. శైలజానాథ్: అధ్యక్షా, వారికి ఎందుకు అంత ఉలుకు?

(అంతరాయం)

MR. DEPUTY SPEAKER: Please go back. ఈ సబ్జెక్ట్‌పైన మనం ఇంతసేపు మాట్లాడుకుంటూ ఉంటే మనం ఎక్కడకుపోతున్నాము, ఏమిటండీ?

("దళితులపట్ల కాంగ్రెస్ వైఖరి నశించాలి" అని ఈ సందర్భంగా పోడియంవద్ద ఉన్న తెలుగుదేశంపార్టీ గౌరవ శాసనసభ్యులు నినదించారు.)

MR. DEPUTY SPEAKER: This is not correct. Please go back.

(అంతరాయం)

హౌస్ జరగాలా, లేదా? Please go back. మీకు రూల్ తెలియదు. మీ సభ్యులు మాట్లాడారు కాబట్టి వారి సభ్యులు కూడా మాట్లాడతారు, అందరూ మాట్లాడతారు. ఇంతసేపు మీరు మాట్లాడింది క్లారిఫికేషనా? What is this? దయచేసి కూర్చోండి. Do you want the House to run or not?

("బేషరతుగా క్షమాపణ చెప్పాలి" అని ఈ సందర్భంగా పోడియంవద్ద ఉన్న తెలుగుదేశంపార్టీ గౌరవ శాసనసభ్యులు నినదించారు.)

(అంతరాయం)

MR. DEPUTY SPEAKER: If you don't resume your seats, there is only one option left with. I am asking you to resume your respective seats? Are you going to resume your seats or not? కూర్చుంటారా, లేదా? దయచేసి కూర్చోండి. నేను మాత్రం సభను ఈవిధంగా నడపను. ఈ సబ్జెక్ట్‌గురించి సభలో ఇంతసేపు చర్చించుకోవటం కరెక్ట్ కాదు. Please sit down. The House is adjourned for 10 minutes.

**(The House then adjourned at 12-34 PM for a break for 10 minutes)**

(తెలుగుదేశం సభ్యులు వెల్‌లోకి వచ్చి క్షమాపణలు చెప్పించాలని కోరసాగారు)

**(THE HOUSE RE-ASSEMBLED AT 12-45PM WITH HON'BLE DEPUTY SPEAKER IN THE CHAIR)**

(తెలుగుదేశం సభ్యులు వెల్‌లోకి వచ్చి క్షమాపణలు చెప్పించాలని కోరసాగారు)

MR.DEPUTY SPEAKER: Please go back. మీరు కూర్చోండి దయాకరరావుగారూ. Please take your seats.

(క్షమాణపలు చెప్పించాలని తెలుగుదేశం సభ్యులు శ్రీ కె.నారాయణరెడ్డి కోరారు)

శ్రీ పల్లె రఘునాథరెడ్డి : ఆ మాటలు విత్‌డ్రా చేపించండి.

MR.DEPUTY SPEAKER: ఎన్నో రోజుల నుంచి గౌరవసభ్యులు ప్రత్యేకంగా తిరుమల తిరుపతి దేవస్థానం మీద, ఇతర అంశాలపై మాట్లాడడానికి చాలా మంది ఎదురు చూస్తున్నారు. కొంచెం రెస్ట్రైన్డ్‌గా ఉంటే మనం from both sides, we can finish the subject and take up discussion on TTD. దేవస్థానం గురించి మంత్రిగారిని ఈరోజు స్టేట్‌మెంట్ ఇవ్వమన్నాం. డీటైల్డ్‌గా డిస్కస్ చేద్దామని అందరం అనుకున్నాం . దయచేసి సహకరించండి. Such an important subject we have. Kindly allow discussion on that. This is also an important subject.

(అంతరాయం)

please sit down.

శ్రీ రేవూరి ప్రకాష్‌రెడ్డి (నర్సంపేట): అధ్యక్షా, ★★ రాజకీయాలు అంటే ఏమిటో మీరే చెప్పండి సార్.

MR.DEPUTY SPEAKER : Order has to be restored in the House first. Please sit down.

శ్రీ కె.నారాయణరెడ్డి : క్షమాపణలు చెప్పించండి సార్.

(అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : దయచేసి కూర్చోండి.

(అంతరాయం)

ఇంక మనకు మిగిలింది కేవలం రెండు రోజులు మాత్రమే. So many important issues. ఎంతో ముఖ్యమైన అంశాలను మనం చర్చించాలనుకొన్న మనం సభను ఇలా............... మల్లేష్‌గారూ, మీరు మాట్లాడండి.

శ్రీ జి.మల్లేష్: అధ్యక్షా, మా పాయింట్ ఆఫ్ ఆర్డర్. మన ముందు సమయం చాలా తక్కువ ఉంది. ఈ సమస్య చర్చించవలసిందే, ప్రభుత్వనుంచి సమాధానం రావలసిందే. కానీ, పరస్పర విరుద్ధమైన పోటీ ఉపన్యాసాలతో మన అజెండాలోని చాలా ముఖ్యమైన అంశాలకు చాలా అన్యాయం జరుగుతున్నది. రెండు వైపులనుంచి రెచ్చగొట్టకూడదు. శైలజానాథ్‌గారు ★★ రాజకీయాలు అనే మాట విత్‌డ్రా చేసి వెంటనే సభను కొనసాగించాలి.

శ్రీ జి.కిషన్ రెడ్డి : అధ్యక్షా, నిన్ననే మనం చాలా రోజుల తర్వాత బీఏసీ జరుపుకున్నాం. బీఏసీలో అనేకమైన అంశాలను తీసుకున్నాం. అందులో ఇది కూడా ఒకటి. ఈ అంశానికి ముప్పై నిమిషాలు కేటాయించి పూర్తి చేద్దామని మనం బీఏసీలో నిర్ణయించుకున్నాం. ఆ నిర్ణయం తీసుకున్న సమయంలో

తెలుగుదేశం పార్టీ సభ్యులు కూడా ఉన్నారు. కాబట్టి సాధ్యమైనంతవరకు ఈ అంశం మీద చర్చ జరగాలి, ఈరోజు చర్చను పూర్తి చేయాలి. నిన్న మనం చర్చించినపుడు చాలా ప్రధానమైన అంశాలు..........

(అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : కిషన్ రెడ్డిగారూ, ఒక్క నిమిషం . I am taking the opinion of all the Floor Leaders. మీరు కూర్చోండి.

మ.12.50

శ్రీ జి.కిషన్‌రెడ్డి : సార్ చాలా రోజుల తరువాత నిన్న బిఏసి మీటింగ్ జరిగింది. అందులో అన్ని పార్టీలకు సంబంధించిన సభ్యులు చర్చలో పాల్గొన్నారు. ఈ చర్చలో గౌరవ శాసన సభ్యులు రామారావు గారికి సంబంధించిన విషయం అరగంటలో పూర్తి చేయాలని నిన్న బిఏసీలో నిర్ణయించుకున్నాం. అందరూ ఒప్పుకొన్నారు. అయితే ఇవాళ బాబ్లీ ప్రాజెక్టు మీద చర్చించుకోవలసి ఉంది. ప్రధానంగా ఆంధ్ర ప్రజలు ఎదురు చూస్తున్న తిరుమల, తిరుపతి దేవస్థానం పైన చర్చించవలసి ఉంది. గల్ఫ్ బాధితుల మీద చర్చ జరగాల్సి ఉంది. ఈ మూడు అంశాలు మీద చర్చ ఉంది కాబట్టి దయచేసి ఇరు పార్టీలను కోరుతున్నాను వ్యక్తిగత ఆరోపణలకు పోకుండా, సమస్యకు మాత్రమే ప్రాధాన్యత ఇచ్చి ఈ సమస్యను తొందరగా పూర్తి చేసి మిగతా ప్రాధాన్యమైన, చాలా ప్రధానమైన అంశాలను చర్చకు తీసుకోవలసిందిగా నేను మా పార్టీ తరపున కోరుతున్నాను.

శ్రీ కె.చిరంజీవి (తిరుపతి): అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ టి.వి.రామారావు గారి విషయం చాలా ప్రధానమైనది. దాని గురించి చర్చ జరగాలని మనం నిర్ణయించుకున్నాం. అయితే సమయం కూడా చాలా ఇంపార్టెంట్. దానితోపాటు చాలా సమస్యలు ఉన్నాయి. ఈ సమస్య పక్కదారి పట్టించేలాగా ఆ మాటలు పట్టుకొని దాని వల్ల మళ్లీ అసలు విషయాన్ని వదలి చిన్న విషయాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నామేమో! అలా కాకుండా దానితో పాటు ఆయనకు ఈ సమస్య తీరేలాగా ఏ రకంగా వాళ్లు ఎక్స్‌పెక్ట్ చేస్తున్నారు? ఏ రకంగా వాదోపవాదాలున్నాయి, ఎలా కన్‌క్లూడ్ చేయాలనుకుంటున్నారు అనే దాని మీద ఇదమిద్ధంగా సమస్యకు పరిష్కారం రావాలని మేమందరం మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం. అది చాలా ఇంపార్టెంట్. అదే రకంగా ఈరోజు అందరూ ఎదురు చూస్తున్నారు. తిరుమల, తిరుపతి దేవస్థానంలో ఈరోజున ఎన్నో అన్యాయాలు జరుగుతున్నాయి. ఎన్నో రోజుల బట్టి మేము అవకాశం కోసం ఎదురు చూస్తున్నాం. అక్కడ స్థానిక ఎంఎల్‌ఏగా దాని గురించి ప్రస్తావించవలసిన బాధ్యత నా మీద ఉన్నది. ఆ సమయం ఇలా వృధా అయిపోతున్నది. ఎప్పుడు వస్తుందో తెలియని అయోమయ పరిస్థితి. దయచేసి దానికి సమయం ఇవ్వవలసిందిగా కోరుకుంటున్నాం.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : తప్పకుండా.

శ్రీ కె.చిరంజీవి : అలాగే ఈ సమస్యకు కూడా మీరు ప్రాధాన్యత ఇచ్చి దీన్ని పరిష్కరించే విధంగా ఏదో విధంగా కన్‌క్లూడ్ అయ్యే విధంగా చూడాలని కోరుకుంటున్నాం.

SRI G. ARAVINDA REDDY: Sir, during the last few days if we notice in this House, it is so pathetic. తెలుగుదేశం వారు కేవలం ముఖ్యమంత్రి గారిని నిందిస్తున్నారు. ముఖ్యమంత్రి గురించే చెబుతున్నారు. అదే విధంగా కాంగ్రెస్ వారు కేవలం చంద్రబాబు నాయుడు గారినే హింసిస్తున్నారు.

ఈ పద్ధతి తప్పు. We should be specific on the subject. Let us not degrade ourselves. Let us not degrade our Leaders. We are expected to speak about public issues. None of the public issues have been addressed. Let us put a full stop.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : సార్, గౌరవ సభ్యులు రామారావు గారి మీద.. ఆయన ఏ పార్టీ అన్నా కానివ్వండి ఒక శాసన సభ్యుడు.

(ట్రెజరీ బెంచెస్ నుంచి అంతరాయం)

సభను ఆర్డర్‌లో పెట్టండి సార్. ఇటొక బ్యాచ్, అటొక బ్యాచ్. ఒక శాసన సభ్యునిపైన కేసు పెట్టారు. దాని పైన చర్చ జరుగుతున్నది. నా అభిప్రాయం ఏమిటంటే రామారావు గారు జరిగిన విషయమంతా ఆయన వర్షన్‌లో చెప్పుకున్నారు. హోమ్ మినిస్టర్ గారు ఎందుకు కేసు పెట్టారు, ఏమిటనే వర్షను చెప్పారు. అంటే వారు కేసు పెట్టారు. కేసులో వీరున్నారు. అందుకనే వారు, వీరు కాకుండా మధ్యలో ఉన్న పార్టీలను మాట్లాడిస్తే అటు, ఇటు దాంట్లో ఉన్న లోతుపాతులు ఏమిటి అనేది చెప్పడానికి అవకాశం ఉంటుంది గానీ అటు సైడ్, ఇటు సైడ్ అనేసరికి నాయకుల మీద ఆరోపణలు చేస్తున్నారు తప్ప ఇంకొకటి కాదు. అందుకనే అటూ, ఇటూ ఆపి మమ్మల్ని మాట్లాడనీయండి.

MR.DEPUTY SPEAKER : Certain practices we are following. This is supposed to be on clarification. You are going into Discussion. మీ పార్టీకి కూడా అవకాశమిస్తాను, ఇవ్వకుండా ఎట్లా ఉంటాను. I will give you opportunity.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : మా అభిప్రాయాలు మేము చెబుతాము. సార్, మాట్లాడమంటే మాట్లాడుతాను.

MR.DEPUTY SPEAKER : I am taking the opinion of all the Floor Leaders. You can't go into the details of the case. రంగారెడ్డి గారూ మీ అభిప్రాయం తొందరగా చెప్పండి.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : రామారావు గారి కేసు విషయంలో హోమ్ మినిస్టర్ గారు ఇచ్చిన స్టేట్‌మెంట్ గానీ వారు చెప్పిన వర్షన్ గానీ చూస్తే, సార్ అక్కడ మామూలుగా.....

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : దాని గురించి మాట్లాడాలనుకుంటే నేను మీకు సమయం సపరేట్‌గా కేటాయిస్తాను.

SRI AKBARUDDIN OWAISI: Sir, the issue has been accepted by the Chair and the Discussion was allowed and going on accordingly. On one particular word which I don't want to repeat, an objection was raised by the Opposition Party saying that it is an Un-parliamentary Word. Now the question that arises is whether that word is Parliamentary or Un-parliamentary. Hon'ble Deputy Speaker needs to give a Ruling on that. If it is Un-parliamentary, that should be expunged and we should proceed with the Debate and let us finish the Debate at the earliest.

I would like to remind all the Members about taking up of other issues. One issue is on Demand. I was asked to speak two days before. I spoke hardly for Half-a-

Minute and sat down. I request you to allow me to speak on Demands wherein Minority Welfare Demand is also included.

Now, you give a Ruling on that word whether it is 'Parliamentary' or 'Un-parliamentary'.

డా.ఎన్.జయప్రకాశ్ నారాయణ్ : అధ్యక్షా, రెండు అంశాలు ఒకటి మనం బయట రాజకీయంలో ఎన్నో విమర్శలు చేసుకుంటాం. అది అవసరం కూడా. వాక్ స్వాతంత్ర్యం ఉంది. కానీ సభలో గౌరవ సభ్యులను "కూర్చో" నాయకులను "కూర్చో"..... మాట్లాడుతున్నప్పుడు కొన్ని పదాలు ఉపయోగించటం ఖచ్చితంగా శోభాయమానం కాదు. ఎవరు వాడినా కూడా. నా దృష్టిలో సభలో ఉన్న సభ్యుణ్ణి గురించి " ★★ రాజకీయం" అని వాడటం సరియైనది కాదు. పార్టీలకు అతీతంగా అన్నీ పార్టీల వాళ్లు వాడుతున్నారు.

(అధికార పక్షం నుంచి అంతరాయం)

దయచేసి వినండి.

MR.DEPUTY SPEAKER : Let the Member express his opinion.

డా.ఎన్.జయప్రకాశ్ నారాయణ్ : అలాగని మిగతా వాడే పదాలన్నీ బాగున్నాయా లేకపోతే మిగతా చర్యలు బాగున్నాయా దాన్ని గురించి ప్రస్తావన వస్తే నేను మాట్లాడతాను. సందర్భం అది కాదు కాబట్టి సభలో జరుగుతున్న చాలా పనులు మనందరికీ ఈ సభకు గౌరవప్రదమైనవి కావు. ఇంత కంటే పరుష పదజాలం వాడటం నాకిష్టం లేదు. పెద్దలు చిరంజీవి గారు, సోదరులు అక్బరుద్దీన్ ఓవైసీ గారు, పెద్దలు అరవింద్‌రెడ్డి గారూ, పెద్దలు కిషన్‌రెడ్డి గారూ అందరూ స్పష్టంగా చెప్పారు. అయ్యా సభలో బోల్డన్నీ అంశాలున్నాయి. ఎక్కడో ఒక చోట దానికి మనం ఫుల్‌స్టాప్ పెట్టాలి. రెండు పక్షాలు కూడా కొంచెం సంయమనంతో, కొంచెం హుందాగా వారి బాధను వారు వ్యక్తం చేయాలి. వీరు (ప్రభుత్వం) చట్టబద్ధంగా మేము చేస్తాం, అనుమానముంటే మీకు ఫలానా పద్ధతులున్నాయి దాన్ని గురించి తెలుసుకోవడానికి అని మార్గం చెప్పి..... పెద్దలు చెప్పిన అంశాలు బోల్డు ఉన్నాయి. టిటిడి అంశం కావచ్చు, బడ్జెట్ డిమాండ్స్ కావచ్చు త్వరగా వాటికి వెళ్లవలసిన అవసరం ఉంది. దయచేసి ఆ విధంగా చేయాలని కోరుతున్నాను.

మ.1.00

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు : అధ్యక్షా, రామారావు గారి ఇష్యూ చర్చిస్తున్నాం. రామారావు గారికి జరిగిన అన్యాయం గురించి నర్సింహులు గారు క్షుణ్ణంగా చెప్పారు. సరే కాంగ్రెస్ పార్టీ తరపున శైలజానాథ్ గారు మాట్లాడుతున్నారు. వారు మాట్లాడుతూ, మాట్లాడుతూ లీడర్ ఆఫ్ ది అపోజిషన్‌ని ★★ రాజకీయాలు చేస్తున్నారు చంద్రబాబు నాయుడు అని పేరు పెట్టి అనడం భావ్యమా? అది పార్లమెంటరీయేనా, అన్‌పార్లమెంటరీయా? ఈ విధంగా ఇష్యూని డైవర్ట్ చేసి మాట్లాడటం, సభా సమయాన్ని వృధా చేయడం, ఈ విధంగా అంశమే చర్చకు రానీయకుండా చేసి, రామారావుకి అన్యాయం చేస్తున్నారు కాబట్టి, మేమేం జవాబు చెప్పుకోలేం కాబట్టి, ఈ విధంగా మాట్లాడి వాళ్లను రెచ్చగొట్టి ప్రతిపక్షాన్ని మీరు ఈ సభను జరగనీయకుండా చేయాలన్నది ప్రభుత్వ ఉద్దేశమా? రెండవది, చిరంజీవి గారు చెప్పినట్టు దేవస్థానం ఇష్యూ కూడా చాలా ఇంపార్టెంటు. అది కూడా చర్చకు రానివ్వకుండా చేస్తున్నారు. ఈ ఒక్క ఇష్యూని ఈ ఆ ★★ అని చెప్పిన పదాన్ని ఆయన విత్‌డ్రా చేసుకుని, క్షమాపణ చెప్పమని చెప్పండి.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : సార్, ఒక్కటి. అది ప్రెరోగేటివ్ అది ఎక్స్‌పంజ్ చేస్తారా ఏమిటనేటువంటిది కాని.

MR. DEPUTY SPEAKER : I will give my Ruling. ఎక్స్‌పంజ్ చేస్తాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అవును. తమరు రూలింగ్ ఇవ్వాలి. పెద్దలు నర్సింహులు గారు మాట్లాడుతూ, రామారావు గారి చెయ్యి ముఖ్యమంత్రి గారు పట్టుకున్నారు అనేది ఎన్నిసార్లు రిపీట్ చేస్తారు సార్?

(ప్రధాన ప్రతిపక్ష సభ్యులచే అభ్యంతరాలు )

ఓ.. వాడొచ్చు కదా! ఓ.కె. అది వాళ్ల విజ్ఞతకే వదిలేస్తున్నాను. నేను అతనేదో విత్‌డ్రా చేసుకుని, ఇంకోటి ఏం చేయలేదు. వాళ్లు మాట్లాడేదాంట్లో మాట్లాడుతున్నారు. దళితుల ఉసురు పోసుకుంటున్నారు ముఖ్యమంత్రి గారు అని అన్నారు. అది కూడా మంచి పదమే. రైట్. ఈ విధంగా వాళ్లు ఏదోఒకటి శైలజానాథ్ ఫ్లోని అడ్డుకోవాలనే ప్రయత్నమే తప్పిస్తే. శైలజానాథ్ కూడా – He is a Doctor. చాలా పాపులర్ డాక్టరు. నెలకు ఒక లక్షా, లక్షన్నర రూపాయలు సంపాదించేటువంటి ఒక మంచి డాక్టరు, అతనికి తెలుసు. మనమేం పాఠాలు నేర్పాల్సిన అవసరం లేదు. నా రిక్వెస్టు దయచేసి, అతన్ని మాట్లాడనివ్వండి అని కోరుతున్నాను.

MR. DEPUTY SPEAKER : Yes, I am very clear. We will go through the Record. If anything is found Un-parliamentary, it will certainly be expunged.

Let us go to the subject.

డా. ఎస్. శైలజానాథ్ : థాంక్యూ అధ్యక్షా. నేను వాస్తవానికి సబ్జెక్టు పైనే మాట్లాడదామనుకున్నాను. నాకు డీవియేట్ చెయ్యాలని గాని, లేకుంటే ఎవరి గురించి మాట్లాడాలనే కోరిక నాకు లేదు.

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ గౌ. సభ్యులు శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు గారిచే సభకు అంతరాయం)

MR. DEPUTY SPEAKER : Muddu Krishnama Naidu Garu - We will go through the record. Anything Un-parliamentary will be expunged. I have already advised the Officers. Please sit down.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు : సార్, ఆంధ్రప్రదేశ్ ప్రజలంతా చూస్తున్నారు సార్, లైవ్‌లో కూడా చూస్తున్నారు. (మైక్ లేకుండా)

MR. DEPUTY SPEAKER : Please sit down, Muddu Krishnama Naidu Garu.

డా. ఎస్. శైలజానాథ్ : అధ్యక్షా, తెలుగు భాష మీద ఎవరిచేతా చెప్పించుకునే పరిస్థితి లేదు. I have sufficient command over the Telugu subject. నాకు తెలుగు చాలా చక్కగా వచ్చు.

MR. DEPUTY SPEAKER : Sailajanadh Garu - Let's not get excited.. Please. దయచేసి సబ్జెక్టుని ఫినిష్ చేయండి.

డా. ఎస్. శైలజానాథ్ : ఓ నామః శివాయంః కాదు అధ్యక్షా మాది. కాబట్టి అంత అవసరం లేదు. అధ్యక్షా, సబ్జెక్టు పరంగా అయితే, నేను చాలా క్లియర్‌గా మాట్లాడాను. మూడు భాగాలుగా మాట్లాడతాను అని చెప్పాను. రామారావు ఎపిసోడ్‌ను నేను తగ్గిద్దామనుకున్నాను. ఎందుకంటే, ఎక్కడో నీళ్ల ట్యాంకు క్రింద దాక్కున్న వ్యక్తిని, ట్యాంకుబండ్ దాకా లాక్కొచ్చిన వ్యక్తిని గురించి మాట్లాడదామని..

DR. N. JANARDHAN REDDY : What is this Sir? మీరు చూశారా?

డా. ఎస్. శైలజానాథ్ : నేనేమన్నాను అధ్యక్షా..

MR. DEPUTY SPEAKER : What is this? Why are you getting agitated. This is uncalled for.

(ఈ సందర్భంలో గౌ. సభ్యులు శ్రీ టి.వి. రామారావు గారు తమ స్థానం వద్ద నుండి ప్రధాన ప్రతిపక్ష నాయకుని స్థానం వద్దకు వచ్చి నిలబడి సభకు అంతరాయం కలిగించసాగారు)

డా. ఎస్. శైలజానాథ్ : నిడదవోలులో..

(ఈ దశలో తెలుగుదేశం పార్టీ గౌ. సభ్యులు శ్రీ టి. వి. రామారావు ప్రధాన ప్రతి పక్ష నాయకుని స్థానం వద్ద నిలబడి "ఏమిటి సార్, ఆయనెవరు డిక్టేట్ చేయడానికి, ముఖ్యమంత్రి గారు మా కులాల మధ్య చిచ్చుపెడుతున్నారు " అంటూ సభకు అంతరాయం కలిగించసాగారు)

డా. ఎస్. శైలజానాథ్ : అధ్యక్షా, ఇది నా మాట కాదు దయచేసి వినాలి. తెలుగుదేశం పార్టీ అధికార పత్రిక ఈనాడులో మెయిన్‌పేజీలో వచ్చిన వార్త మాత్రమే. నేను ఏదీ చూడటం లేదు, వేరే పేపర్లు కాదు. ఈనాడులోనే ఒక క్వశ్చన్ మార్కు పెట్టి, విద్యార్థినిపై అత్యాచారం, హత్య అని క్రింద కళాశాల వాటర్ ట్యాంకు క్రింద దాక్కున్న తెదేపా ఎమ్మెల్యే అని రాసి వుంటేనే నేను మాట్లాడాను, లేకుంటే నేను మాట్లాడను. చూడండి అధ్యక్షా. ఇది మీకు పంపిస్తున్నాను. వాళ్లకు పంపించండి వాళ్లు మర్చిపోయుంటే...

అధ్యక్షా, అంతేకాదు, ఈ పేపర్‌లో వ్రాసిన వార్తలు సాక్షి కాదు, జ్యోతి కాదు, వార్త కాదు. ఇవన్నీ పక్కకు పెట్టి, కేవలం ఈనాడు అధ్యక్షా. వాళ్ల ముద్దుబిడ్డ ఈనాడు అధ్యక్షా, దాంట్లోవి మాట్లాడుతున్నాను వినాలి. దీంట్లో ఏముందంటే, నాలుగు గంటల సమయంలో అక్కడ ప్రజలు గుమికూడారని, ఆ స్ప్రహో కాలేజీలో, ఆ బిఎస్సీ నర్సింగ్ కాలేజీలో హత్య, అత్యాచారం జరిగిందని, ఆ శవాన్ని మాయం చేసే ప్రయత్నం జరిగిందని, ఆ కార్యక్రమం పట్ల వాళ్లు చెప్పిన విధంగానే, లేక నిందితులు చెప్పిన విధంగానే ఒక రూమర్ మాత్రం ఆ వూరిలో స్ప్రెడ్ అయిన మాట వాస్తవమని అన్ని పేపర్లు రాశాయి. అటు తరువాత, అక్కడికి ఒక ఎస్.ఐ. గారు వచ్చారు. బహుశా ఎస్పీ గారికి మీరు ఫోన్ చేసుంటే ఎస్.ఐ. గారు వచ్చారేమో నాకు తెలియదు గాని, ఒక ఎస్.ఐ. గారు అక్కడికి వచ్చారు. వచ్చిన తరువాత లోపలికి పోకుండా గేట్లు వేసి, సాయంత్రం నాలుగు గంటలప్పుడు వారి దృష్టిలో చిన్న కుక్కలుగా చెప్పబడే పెద్ద కుక్కలు అక్కడ తిరుగుతున్నాయి. వారి వాహనం

ఆ చుట్టుప్రక్కలే పార్క్ చేయబడింది. వాళ్ల గన్‌మెన్లు బయటకువచ్చి, వాళ్ల గన్‌మెన్లు, వారి వ్యక్తిగత సహాయకులు, కళాశాల ప్రిన్సిపల్, మేట్రన్‌లు – ఇక్కడ వారు లేరు, ఇక్కడేమీ జరగలేదని చెప్పారు.

(ఏం జరిగింది సార్, ఇన్సిడెంట్ జరగలేదని చెప్పారు – అంటూ తె.దే.పా. గౌ. సభ్యులు శ్రీ డి. నరేంద్ర కుమార్ అన్నారు )

బహుశా! నీకు రోజూ ఫోన్ చేస్తారేమో, ఆయనేం చేస్తారనేది నాకు తెలియదు. వారు నీకు ఫోన్ చేసి అన్ని పనులు చేస్తారేమో, మాకు తెలియదు. కొద్దిగా సంయమనం పాటించాలండీ. చెప్పించుకోకూడదు పిల్లలచేత. పెద్ద వారు వయస్సులో. అధ్యక్షా, అటు తరువాత, వచ్చిన మాబు వెతికింది. వెతికితే, సదరు ఎమ్మెల్యే గారు, ఆ రూమర్‌లో ప్రధానమైన నిందితుడు, ఆ కళాశాల పైన వున్న ఒక వాటర్ ట్యాంకు క్రింద, ఒక మనిషి నిలబడేంత వాటర్ ట్యాంకు క్రింద అతను దాక్కోలేదు అధ్యక్షా, చీకట్లో నిలబడ్డాను అని చెప్పాడు. ఆయనతోబాటుగా పిల్లలున్నారని కూడా ఆయన చెప్పాడు. అక్కడ అతనిపైన మ్యాన్‌హ్యాండ్లింగ్ జరుగుతూ వుంటే, పోలీసు వాళ్లు ఆయన్ను తీసుకువెళ్లి స్టేషన్‌లో కూర్చోబెడితే..

DR. N. JANARDHAN REDDY : Point of order Sir,

DR. S. SAILAJANATH : What is this Sir? సబ్జెక్టుపైన మాట్లాడితే, ఇట్లాగే వుంటుంది. ఇంతవరకు ఆపి, అందులో నిజానిజాలను పరిశీలిద్దాము.

(ఈ దశలో గౌ. సభ్యులు శ్రీ టి.వి. రామారావు – సార్, ముందు వారికి కొంచెం జ్ఞానోదయం కలిగించండి, వాటర్ ట్యాంకు ఆరడుగుల ఎత్తు క్రింద వుంది, అవగాహన లేని మాటలు మాట్లాడవద్దని చెప్పండి – అంటూ తమ స్థానం వద్ద నుండి ముందుకు వచ్చి చెప్పసాగారు)

DR. N. JANARDHAN REDDY : Point of order Sir,

(గౌ. సభ్యులు శ్రీ టి.వి. రామారావు గారిచే అంతరాయం కొనసాగింపు)

MR. DEPUTY SPEAKER : Under what Rule? ఒక్క నిమిషం శైలజానాథ్ గారూ..

డా. ఎస్. శైలజానాథ్ : అధ్యక్షా, ఏంటీ ఈ ప్రవర్తన? ఇది జుగుప్సాకరమైన ప్రవర్తన అధ్యక్షా. అట్లాగే చాలా..

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : ఒక్క నిమిషం శైలజానాథ్ గారూ..

డా. నాగం జనార్ధనరెడ్డి : సార్, 342 క్రింద distorting the facts గురించి చెబుతున్నాను. మంత్రి గారు ఇచ్చిన నోట్‌లోనే క్లియర్‌గా వుంది సార్ ఇక్కడ. మీడియా ప్రతినిధులు, కొంతమంది ప్రజలు అంతస్తు చివరి భాగమున వున్న వాటర్ ట్యాంకు వద్ద వున్న ఎమ్మెల్యేను సుమారు రా. 11.30 గంటలకు చూచినారని. వాటర్ ట్యాంకు పక్కన అనంటే, నక్కి కూచున్నాడు, వాటర్ ట్యాంకు క్రింద కూచున్నాడని చెప్పి ఈ కాంగ్రెస్ నాయకులు ఈ దుష్ప్రచారం చేయడం ఇది దుర్మార్గం సార్.

MR. DEPUTY SPEAKER : O.K.,I hope you have expended your energy. Yes, Sailajanadh Garu..

డా. ఎస్. శైలజానాథ్ : అందుకే నేనొక మాట చెప్పాను అధ్యక్షా. నిన్న రామారావు గారు ఆ స్టేట్‌మెంట్ చదువుకొని అసెంబ్లీకి వచ్చుంటే బాగుండేది. ఆ మాత్రం ఓపికలేకుండా వచ్చి, నోటికి వచ్చిందల్లా మాట్లాడితే కష్టం. సత్య నిరూపణ జరగాలి. అధ్యక్షా, ఈ రోజున జరిగేది ఒక్కటే. వారు ఒక మనిషి నిలబడేంత ట్యాంకు క్రింద దొరికారు – I am sorry. ఆ మాట అనకూడదేమో! అధ్యక్షా. అక్కడ కనపడ్డారు. వారిపైన వచ్చిన వాళ్లు మ్యాన్‌హ్యాండ్లింగ్ చేస్తుంటే, అతన్ని తీసుకురాలేదు స్టేషన్‌కు. ఈ మధ్యలో ఇంకొక సంఘటన వుంది. అది అరచేతి గుర్తు. ఒక అరచేతి గుర్తు..

(At that juncture, the Hon'ble Member Sri T.V. Rama Rao occupied the seat beside Sri S. Venu Gopala Chary leaving his Seat)

MR. DEPUTY SPEAKER : Mr. Rama Rao I am advising you, please go back to your Seat. కొంచెం ప్రశాంతంగా వుండండి.

డా. ఎస్. శైలజానాథ్ : అది రక్తమునకు సంబంధించిన గుర్తని ప్రజలు నమ్మి అతన్ని హింసించారు. అధ్యక్షా..

(సార్, మంత్రి బొత్సా సత్యనారాయణ గారికి ఆ రూలు వర్తించదా అంటూ తె.దే.పా. గౌరవ సభ్యులు గౌ. ఉపసభాపతి గారిని ప్రశ్నించసాగారు)

MR. DEPUTY SPEAKER : Do not question the Chair. Janardhan Reddy Garu.. Please sit down. Please be restraint.
మ.1.10

(ఈ సందర్భంలో గౌరవ సభ్యులు శ్రీ గాలి ముదుకృష్ణమ నాయుడు, శ్రీ డి.నరేంద్ర కుమార్, డా.నాగం జనార్ధన్ రెడ్డి గార్లు తమ స్థానాలలో నిలబడి "ఇది బొత్సా సత్యనారాయణగారికి వర్తించదా అని ప్రశ్నిస్తూ" సభకు అంతరాయం కలిగించసాగారు)

డా.ఎస్.శైలజానాద్ : అధ్యక్షా ఇక్కడ ఒక రెండు మూడు అంశాలు మాత్రమే నేను మాట్లాడతాను. ఒకటి అధ్యక్షా, వీరు బయటి నుంచి అంతమంది కళ్లుగప్పి, లేక వాళ్లకు కనబడకుండా బహుశా వీళ్లకి ఏదైనా ఇట్లా పూసుకొని పోయో.. ఒక లేపనముందేమో నాకు తెలియదు గానీ.. అంతమంది కళ్లు గప్పి, ఈయన ఆ హాస్టల్లోకెళ్లి, ఆ ట్యాంకుపైకి ఎవరు పంపారు, పిల్లి డేవిడ్ కుమార్ సదరు నిందితుడు పేపర్లో స్పష్టంగా ఇచ్చిన స్టేట్‌మెంట్ నా దగ్గరుంది, పిల్లి డేవిడ్ కుమార్ భార్య ఎమ్మార్వో ఆమెను ట్రాన్స్‌ఫర్ చేయనందుకు నా మీద కక్షగట్టి ఈపని చేశారని చెప్పిన స్టేట్‌మెంట్ నా దగ్గరుంది అధ్యక్షా, మీకు పంపిస్తాను. అతనికి సరిపోని, అతనిని ఇబ్బంది పెట్టే ఒక వ్యక్తి అతనిని ఎలుకలాగా భావించి పైకి పంపిస్తే, తను నిలబడ్డానంటే ఇక్కడున్న విషయం ఏమిటో ఆలోచించాలి, ఒకటి, ఇంతమందిని దాటుకొని, కనబడకుండా వేట కుక్కల్ని, ఆయన గన్‌మెన్లను దాటుకొని. రెండు, Red oxide, అరచేతి గుర్తు కాదు హస్తం గుర్తు అన్నాము.

(ఈ సందర్భంలో గౌరవ ప్రధాన ప్రతిపక్ష సభ్యుల నుండి సభకు అంతరాయం)

రెండవ పాయింట్, red oxide గుర్తు అధ్యక్షా, ఎంత ఊపిరి పీల్చుకున్నాడు అధ్యక్షా అతనూ.. అతను ఎంతగా ఊపిరి పీలుకున్నాడంటే.. అది red oxide గుర్తని తెలంగాణే.. ఈ రోజున మాట మార్చారు. ఆ రోజు ఆంధ్రప్రభ విలేకరికి ఇతను చెబుతూ ఏమన్నాడంటే.. ఆందోళనకారులలో ఒక్కరు రెచ్చిపోయి అద్దం పగలకొట్టి, గోడమీద చెయ్యిపెడితే, ఆ చేతి రక్తపు గుర్తు అదని చెప్పి రాసిన ఆంధ్రప్రభ పేపర్ కటింగ్ నా దగ్గరుంది అధ్యక్షా, నేను పంపిస్తాను. మీరు చూడండి, వాళ్లకు చూపించండి. అంటే ఏ గాలికి ఆ గాలి మాటలు మాట్లాడటం బాగా అలవాటైపోయింది. అధ్యక్షా, ఇక మూడవ అంశం, వీరు ప్రాణభయంతో ఉన్న పిల్లల్ని కాపాడటానికి టెర్రస్‌పైకెక్కి తను నిలబడి చూస్తున్నాడూ.. సదరు బాధ్యత కగిలిన ఒక ఎమ్మెల్యే గారు.. ఇవన్నీ ఆలోచిస్తే, పసిపిల్ల వానికైనా సదరు ఎమ్మెల్యేగారి సామ్రాజ్యంలో, సదరు ఎమ్మెల్యేగారి పరిపాలన ప్రాంతంలో ఏదో ఒక అన్యాయం జరిగిందని ఖచ్చితంగా ప్రజలు నమ్ముతారు, ప్రభుత్వాలు నమ్ముతాయనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి. ఏం.. రామారావుగారు అక్కడ నిలబడి ఏం మాట్లాడారు, కూతురు లాంటి వ్యక్తులు, కూతురు లాంటి వ్యక్తులు అని అన్నారు. అదే కూతురు లాంటి వ్యక్తులు నువ్వు అన్యాయం చేయబోయావని, రాతమూలకంగా స్టేట్‌మెంటిస్తే, తల ఎక్కడ పెట్టుకోవాలో చెప్పండి, అతనిని కొమ్ముకాస్తున్న వాళ్లు, అతని కోసం మాట్లాడుతున్న వాళ్ల తల కాళ్లవరకు దించుకోవాలి. ఇదేంది అధ్యక్షా.. నేనేమి తప్పు మాట్లాడటం లేదు. ఆయన చెప్పారు, అధ్యక్షా. ఇంత అన్యాయమా? ఇదంతా ఒక ఎత్తు అధ్యక్షా, న్యాయఅన్యాయాలు కాలక్రమేణాతేల్తాయి. చట్టం ఉంది, కోర్టు ఉంది. ఇక్కడ ఏంటి మీ బాధ చెప్పండని అడుగుతున్నా, అంటే ఒక ఆరోపణొస్తే, దాని పైన స్పందించరాదు. తెలుగుదేశం పార్టీ వాళ్ల పైన నిందలో ఆరోపణలో, లేక వాళ్లు నేరాలు చేస్తే, వాటిపైన ప్రభుత్వం చర్య తీసుకోరాదు. ఏమి అధ్యక్షా.. ఈ రాష్ట్రంలో ఈ దేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులకు గాని, ప్రజాప్రతినిధులకు గాని ప్రత్యేకమైన చట్ట వ్యవస్థ ఉంటే చెప్పమని చెప్పండి.. ఆ చట్ట ప్రకారమే వాళ్లతో మాట్లాడతామని తెలియజేస్తున్నాను. ఒక ఆరోపణ వచ్చిందిక్కడ, ప్రజలు నమ్మినారు, వేలది మంది గుమికూడారు.. బహుశా.. మీరు మర్చిపోయారేమో.. బహుశా అవసరార్థం ప్రక్కకు పెట్టారేమో.. ఆరోజు ఆందోళనలో పాల్గొన వివిధ రాజకీయపార్టీలు, కాంగ్రెస్ పార్టీతోబాటుగా సీపీఎం పాల్గొన్నది, పీఆర్‌పీ కూడా పాల్గొన్నట్లు మాకు గుర్తు. అయితే బాలకృష్ణ ఎస్పీగారితో మాట్లాడుకోండి.. చెయ్యి ఇట్లా అనేటప్పుడు గాని.. అధ్యక్షా.. ఇంత జరిగినప్పుడు ఆ మాత్రం ఒక యాక్షన్ తీసుకోవడానికి ప్రభుత్వం ముందుకు పోతే.. తమ దగ్గర తమ కుచ్ఛితమైన ఆలోచనలు బయటపడతాయనే ఉద్దేశంతో గలాభా చేశారు. కాని, ఒక్కటి నర్సింహులుగారు చాలా గట్టిగా మాట్లాడారు, నిజంగా నర్సింహులుగారు చాలా నిజాయితీపరులు, ఏ పక్షాన ఉంటే ఆ పక్షాన గట్టిగా మాట్లాడే వ్యక్తి, దాంట్లో నాకేం అనుమానం లేదు. సీఐడీ ఎంక్వయిరీకి ఎందుకిచ్చారని అడుగుతారా? ఏంది అధ్యక్షా..

(ఈ సందర్భంలో గౌరవ సభ్యులు డా. నాగం జనార్ధన్ రెడ్డిగారు మరియు శ్రీ ఎం.నర్సింహులు గార్లు వారి స్థానాలలో నిలిచి సభకు అంతరాయం కలిగించసాగారు)

డా. నాగం జనార్ధన్ రెడ్డి : ఎవరడిగారు?

డా.ఎస్.శైలజానాద్ : మీరు అడక్కపోతే కూర్చోండి. మీరు దయచేసి ఇన్వాల్వ్ కాకండి. యాజ్ ఏ ప్రొఫెషనల్ కొలీగ్‌గా మీరంటే ఎంతో అపారమైన గౌరవం ఉంది. దయచేసి పోగొట్టుకోకండి. ఒక అత్యున్నతమైన నేర పరిశోధనా విభాగానికి ఒక కేసు బదిలీ చేస్తే, నిజంగా నేనైతే ఆనంద పడేవాడిని. కేసులను, విచారణలను ఎట్లా తప్పించుకోవాలన్న దానికి ఒక ప్రత్యేకమైన విభాగాన్ని నెలకొల్పుకున్న తెలుగుదేశం

పార్టీవాళ్లకు బహుశా అది కంటగింపుగా ఉంటుంది. ఏం.. ఈరోజు ఒక్క రామారావు పైనే ఇట్లా సీబీఐ, సీఐడీ ఎంక్వయిరీ వేశారా?

(ఈ సందర్భంలో గౌరవ సభ్యులు డా. నాగం జనార్థన్ రెడ్డిగారు మరియు శ్రీ ఎర్రబెల్లి దయాకర్‌రావు గారు వారి స్థానాలలో నిలిచి సభ్యులు శ్రీ ఎం.నర్సింహులు గారికి అవకాశమివ్వాల్సిందిగా అభ్యర్థించసాగారు)

శ్రీ ఎం.నర్సింహులు : అధ్యక్షా, సైలజానాద్‌గారిని కూడా బాగా మాట్లాడనియ్యండీ.. ఒక దళితుడిగా ఇద్దరం కలిసి కూడా ఇది తప్పుంటే, మనం ఏ పనిష్మెంటైనా ఇద్దాం, కావాలంటే నువ్వూ (డా.ఎస్.సైలజానాద్) నేను కలిసి అక్కడికి వెళ్లొద్దాం. నేను ఒక్కటే మాట చెబుతున్నాను. నేను సొంతగా చెప్పే మాట కాదు. నర్సాపురం ఉపమండలం అధికారి అంటే డీఎస్పీగారు, వారు జరిపిన దర్యాప్తులో మానభంగంగాని, హత్యగాని జరిగినట్లు ఆధారాలు కనబడలేదూ.. అని మంత్రిగారిచ్చిన స్టేట్‌మెంట్లో ఉంది. దీనిని ఆధారం చేసుకొని మాట్లాడు తమ్ముడు (డా.ఎస్.సైలజానాద్ గారిని ఉద్దేశించి) నన్ను తిడితే తిట్టుగానీ.. నువ్వు ఆ స్టేట్‌మెంట్‌ని ఆధారం చేసుకొని మాట్లాడు. నేను మాట్లాడేది కేవలం మంత్రిగారిచ్చినటువంటి స్టేట్‌మెంటు, డీఎస్పీగారిచ్చిన స్టేట్‌మెంటు, ఆర్‌డీవో గారిచ్చిన స్టేట్‌మెంటు, కలెక్టర్ గారిచ్చిన స్టేట్‌మెంట్లలో రామారావుగారు ఆతను ఏమి తప్పు చేయలేదు, హత్య లేదు, మానభగం లేదు అని చెప్పాడా లేదా? రక్తపు మరకలు లేవని చెప్పాడా లేదా? ... (ఈ సందర్భంలో మైక్ కట్ చేయబడింది)

శ్రీమతి పి. సబిత : అధ్యక్షా, అదే స్టేట్‌మెంట్లో క్రిందకి వెళ్లి చూడండి, డీఎస్పీగారు వాళ్లు ఇచ్చిన ఎంకయ్యిరీలో ఏమీ లేదని తేలిన తరువాత, 20వ రోజు ఒక ఫ్యాక్స్ మెస్సేజ్ వచ్చిందని చెప్పి అందులో ఇచ్చాము. అదంతా చదివితే, మళ్లీ ఎందుకు ఎంక్వయిరీ చేశామూ.. ఏం జరిగిందీ.. ప్రభుత్వం ఎందుకు మళ్లీ ఇన్వాల్వ్ కావాల్సి వచ్చింది? ఎందుకు సీఐడీకిచ్చాము ఆ నోట్‌లో పూర్తి వివరాలు ఇచ్చాం. వారు మాట్లాడటం అయిపోయిది, మేం సమాధానం చెప్పిన తరువాత మళ్లీ మీకేదైనా సందేహాలుంటే చెప్పండి. నిన్న మేం అడిగిన దానికి, ఒక్కదానికి రియాక్ట్ కాలేదు మీరు, నిన్న మేం చెప్పిన దానికి ఒక్క దానికి మీరు రియాక్ట్ కాలేదు.

(ఈ సందర్భంలో ప్రధాన ప్రతిపక్ష సభ్యుల నుండి సభకు అంతరాయం)
సమాధానం చెబుతాం అధ్యక్షా, వారు మాట్లాడారు, మేము కూడా మాట్లాడే అవకాశం ఇవ్వాలి.

(ఈ సందర్భంలో గౌరవ ప్రధాన ప్రతిపక్ష సభ్యుల తమ సీట్లలో నిలబడి "అట్లా మాట్లాడవద్దు, మమ్మల్ని మాట్లాడనివ్వలేదు " అని సభకు అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : శైలజానాధ్ గారూ..

డా.ఎస్.శైలజానాద్ : అధ్యక్షా, నేను ఏవిధంగా మాట్లాడాలో.. ఏం చదువుకొని మాట్లాడాలో వాళ్లు చెబితే ఎట్లా?

(ఈ సందర్భంలో గౌరవ సభ్యులు డా.నాగం జనార్థన్ రెడ్డిగారు మరియు శ్రీ ఎర్రబెల్లి దయాకర్‌రావు వారి స్థానాలలో నిలిచి సభ్యులు శ్రీ ఎం.నర్సింహులు గారికి అవకాశమివ్వాల్సిందిగా అభ్యర్థించసాగారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : ఏమండీ ఆయన (శ్రీ ఎం.నర్సింహులు గారిని) గంట మాట్లాడాలంటే నేను సమయం ఇవ్వను. మీరు, మీరు మాట్లాడుకుంటే ఎట్లా.. మీరు గంట సేపు ఆయన్ని మాట్లాడమని, ఆయన మిమ్మల్ని గంటసేపు మాట్లాడమంటే కుదరదు కదా! సభా సమయం చూడాలి.

డా. యస్. శైలజానాథ్ : అధ్యక్షా, This is very un-democratic అధ్యక్షా, నేను ఏం మాట్లాడాలన్నా గాని వారు మాట్లాడనివ్వడం లేదు. ఇక వాళ్లు ఒక పేపర్ పంపిస్తే చదువుతాను.

మ.1.20

అధ్యక్షా, సదరు నిందితుడైన రామారావు గారు కాంగ్రెస్ పార్టీలో చేరలేదు కాబట్టి వారిపైన, వారి కళాశాలపైన ఇంత కార్యక్రమం జరిగిందని ఆరోపిస్తున్నారు. నేను ముందుగా చెప్పినట్లు తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు గాని, నాయకులు గాని నేరాలు చేస్తే కేసులు పెట్టకూడదనే క్లాజ్ ఏమైనా రాజ్యాంగంలో ఉంటే దానిని తీసుకొచ్చి మాకు చూపిస్తే, మా వాళ్లు కేసులు పెట్టరు. రాజ్యాంగం చెప్పింది కాబట్టి కేసులు పెట్టకుండా ఉండడానికి మాకేం ఇబ్బంది ఉండదు.

కేసులకు సంబంధించి నేను రెండు మూడు ఉదాహరణలు కూడా తీసుకొచ్చాను. గండి బాబ్జీ గారి పైన విశాఖపట్టణంలో కేసు పెట్టారు. అట్లాగే యం.ఐ.యం సభ్యులపైన ఒకటి రెండు కేసులు నమోదయ్యాయి. దయాకర్ రావు గారి పైన కూడా ఒక కేసు ఉన్నట్లు నాకు గుర్తున్నది. ఆ విషయం పేపర్లో కూడా వచ్చిందని ఆ పత్రికను దయాకర్ రావు గారికి పంపిస్తున్నాను. అది గవర్నమెంటు రికార్డు కనుక వారికి పంపిస్తున్నాను.

రాష్ట్రంలో రాజశేఖర్‌రెడ్డి గారి నాయకత్వంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో శాంతి భద్రతల పట్ల, ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగే కార్యక్రమాల పట్ల, ఎటువంటి సంఘటనలు జరిగినా వాటిపైన చట్టపరంగా ప్రభుత్వ బాధ్యతగా చర్యలు చేపడతామని చెప్పడానికి మాత్రమే నేను చెప్పాను. ఇంతకు ముందు ప్రతిపక్షం నుంచి ఎవరడిగారు, ఎవరడిగారు అని ఒక పెద్దాయన అడగడం జరిగింది. అంతేకాదు వారినే నేను రామారావుగారిపైన కేసు ఎందుకు పెట్టారని అడిగాను. ఇవన్నీ కూడా రామారావు గారిని ఇరికించే ప్రయత్నమే కనుక ఆయనపైన నాకు జాలి వేస్తుంది తప్ప నాకేం కోపం లేదు.

రామారావు గారు కేవలం ఒక దళిత ఎమ్మెల్యే అయినందుకు, ఒక కేసులో ఇరుక్కున్నందుకు, ఆ కేసులో ఇరుక్కుని సత్య దూరానికి దగ్గరగా వచ్చినందుకు ఏ చిన్న శిక్షతోనో లేక ఇంకొక దానితోనే బయటపడే అవకాశమున్నది, లేదంటే నిరూపణ అయితే సంబంధిత సెక్షన్ ప్రకారం ఏమైనా జరిగాయేమో గాని ఈరోజున పని గట్టుకుని అడిగిన వారి చరిత్రే కుటిలమయంగా ఉన్నప్పటికీ, ఈ రోజు జరుగుతున్న రాజకీయ సమరంలో ఒక దళితున్ని ముందుకు తెచ్చి ట్యాంకు దగ్గరకు పంపించి బలిపశువుగా మార్చాలని చూసిన కుట్ర తప్ప ఇంకొకటి కాదన్న విషయం గుర్తు పెట్టుకోవాల్సిందిగా దళితులను కోరుతున్నాను.

రామారావు గారు ఒక రిని రేప్ చేసి చంపారని వచ్చిన ఆరోపణ నిజం కాదని మంత్రి గారి స్టేట్‌మెంట్‌లో వచ్చింది. కాని మీ యొక్క ప్రవర్తన పైన అనేక అనుమానాలు కల్గుతున్నాయి. ఉదాహరణకు

నిన్న మీరు ఇదే సభలో నాకూతురులాంటి వారితో, అంటూ ఆయన మాట్లాడినట్లు, ఆ విధంగా అందులో ఏదో తప్పుగా మాట్లాడినట్లు మాట్లాడారు. వాళ్ల అధినాయకుడు డబ్బులకు అమ్మాయిలను మేనేజ్ చేశారని ఒక చక్కటి మాట చెప్పారు. ఎందుకంటే డబ్బులతో ఏ విషయాన్నైనా ఏ విధంగా మేనేజ్ చేయొచ్చో బాగా తెలిసినవారు వారు.

బాలకృష్ణ అనే ఆయన ప్రధాన పతిపక్ష నాయకుడి గారి వియ్యంకుడు ఆరోజున..................

(టి.డి.పి సభ్యుల నుంచి అంతరాయం)

అధ్యక్షా, ఇది కరెక్టు పద్ధతి కాదు. ఎందుకంటే కోర్టులో కేసు వాదించేటప్పుడు కూడా దానికి సపోర్టుగా అనేక కేసుల గురించి మాట్లాడతాం. నేను నేర నిరూపణ చేస్తాను. నేను ఒకే రకమైన సాక్ష్యాన్ని చెప్పడానికి చెప్పాను. ఆ విధంగా దాన్ని కోట్ చేయడానికి నాకు హక్కు ఉంది. ఈరోజు వారు ఏ విధంగా మేనేజ్ చేస్తున్నారన్న విషయంలో నాకు తెలిసింది, బాలకృష్ణ గారి ఇంట్లో ఒక హత్య జరిగింది. This is a Government record. బాలకృష్ణ గారి ఇంట్లో ఒక వాచ్‌మెన్ హత్య జరిగింది. అంతేగాకుండా బాలకృష్ణ గారి ఇంట్లో ఒకసారి ఒక ఫైనాన్షియర్ పైన కూడా కాల్పులు జరిగాయి.

( టి.డి.పి సభ్యులు అంతరాయం కల్గిస్తూ పోడియం దగ్గరకు వెళ్లారు)

MR.DY.SPEAKER: Such an important and precious time of the House is being wasted. It is being wasted. 30 days of the Assembly Budget Session have gone without any serious discussion on peoples' issues. I am very saddened. It is my second term as a legislator. I didn't expect this august House to be used for such purposes. I am very very saddened. Senior Members from all sides have to cooperate with the Chair in running the House. I am very very saddened. ఇది చాలా దురదృష్టకరమైన విషయం. ఈ విధంగా సభను నడుపుకోవాలంటే, మన గురించి బయటి ప్రజలు ఏ విధంగా అనుకుంటున్నారనేది కూడా ఆలోచించాలి.

It is very very unfortunate. ఎవరికి వాళ్లు ఇలా స్పందిస్తుంటే సభను ఏ విధంగా నడపాలో మీరే చెప్పండి, సభ ఎలా నడుస్తుంది? మన గౌరవ మర్యాదలు, సభకు గౌరవం ఇంక ఎక్కడ ఉంటుంది. ఇదేం పద్ధతండీ. మీరు మీ సీట్లలోకి వెళ్లి కూర్చోండి.

(TDP MEMBERS WERE RAISING SLOGANS AGAINST THE RULING PARTY)

How can the Chair satisfy you? You tell me. How can I satisfy you? What is this?

(INTERRUPTIONS CONTINUED)

The House is adjourned to meet again at 8.30 a.m. on Monday.

(Then the House adjourned at 1.28 p.m. to meet again at 8.30 a.m. on Monday, the 31st August, 2009.)